జనరాజకీయం కోసం ...

₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 4 సంచిక - 6 పక్షపత్రిక మార్చి 16-31, 2013

## సురాజ్య ఉద్యమం

### ప్రత్యేక సంచిక



సుపరిపాలన కోసం...

అందరికీ ఎదిగే అవకాశాల కోసం...

With Best Compliments from

# SRI VENKATA KRISHNA EDUCATIONAL SOCIETY

Old Town, Tanuku – 534 211. (A.P)



Chitturi Subba Rao
Founder, Secretary & Correspondent

## S.D.COLLEGE OF INFORMATION TECHNOLOGY

(Co-Education)

Approved by AICTE, New Delhi, Affiliated to Andhra University, Visakhapatnam

Courses offered:

- MASTER OF COMPUTER APPLICATIONS (MCA)
- MASTER OF BUISINESS ADMINISTRATION (MBA)

Phone: 08819 – 229742, Fax: 08819 – 220035, Email: sditco@yahoo.co.in

## S.K.S.D. MAHILA KALASALA

(DEGREE & PG COURSES)

ACCREDITED BY NAAC WITH B++ GRADE

Ph. 08819 – 222154, Email: womens_sksd@yahoo.com

Courses offered: U.G.COURSES:

SCIENCES: B.Sc., *MPC *MPCS *MSCS *CBZ *CBCBT *CBCMB

COMMERCE & MANAGEMENT: B.Com, Commercial Subjects B.Com: Computers

ARTS: B.A.,: HEP

PG COURSES: M. Sc., (Organic Chemistry)
M.Sc., (Biotechnology )

## S.K.S.D. MAHILA KALASALA (JUNIOR)

Ph. 08819 - 224243

Courses offered : GENERAL:* M.P.C (TM & EM)* BPC (TM&EM) * CEC(TM) * HEC (TM)
VOCATIONAL:*MPHW(Nursing) * A&T * CGDM * MLT *CS *BFS *M&S.

## SAROJANI DEVI COLLEGE OF D.Ed (Co-Education)

Old Town, Tanuku -534 211 Phone: 08819-222154

BUS & HOSTEL FACILITY IS AVAILABLE


GLAND
In Osteoarthritis...
Rx ARTHOCARE
Glucosamine HCl 250 mg + Chondroitin SO4 200 mg
Rx ARTHOCARE DS
Glucosamine HCl 500 mg + Chondroitin SO4 400 mg
The complete chondroprotectives
Active Joints.... Active life....
Gland Pharma Limited 6-3-865/1/2, Flat No. 201 Greenland Apartments, Ameerpet, Hyderabad - 500 016. Ph: 040 - 66621010

Best Compliments

GOOD SHEPHERD SCHOOL

Vellatur Road, Vinukonda

Ph.98850 22227

www.goodshepherdschool.co.in

Admissions are open for the academic year 2011-12 from Nursery to X













గుడ్‌షపర్డ్ స్కూల్

వెల్లటూరు రోడ్, వినుకొండ

ఫోన్ : 98850 22227

# కృష్ణవేణి జూనియర్ కాలేజి

Opp.S.B.I., కొత్తపేట, వినుకొండ

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ : బి. లింగారావు

Ph.08646 -275714, 9247723938,9949536206

గ్రూపులు : M.P.C., BI.P.C., (E.M.&T.M.) M.E.C.,C.E.C

**2012 జూనియర్ ఇంటర్ ఫలితాలలో అన్ని గ్రూపులలో టౌన్‌ఫస్ట్ కృష్ణవేణి**

## M.P.C. లో

స్టేట్ 4వ ర్యాంక్



4 6 3 / 470

కె. ఝూన్సీ

స్టేట్ 5వ ర్యాంక్



4 6 2 / 470

కె.శ్రీనివాసరెడ్డి

## BI.P.C., C.E.C. డివిజన్ & టౌన్ ఫస్ట్

BI.P.C



4 2 7 / 440

యస్ కె. పర్వీన్

C.E.C



4 4 5 / 500

కె. అంజయ్య

| ఇంగ్లీష్ | తెలుగు | సంస్కృతం | మాథ్స్ 1ఎ | మాథ్స్ 1బి | ఫిజిక్స్ | కెమిస్ట్రీ | బోటనీ | జువాలజీ | ఎకనామిక్స్ | కామర్స్ | సివిక్స్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 96/100 | 95/100 | 99/100 | 75/100 | 75/100 | 60/100 | 60/100 | 59/100 | 59/100 | 93/100 | 97/100 | 92/100 |


Best Compliments
India's No. 1 Choice
Ratna Cem
PURELY HYDRATED LIME
India's No. 1 Choice
Sevenhills White
Sparkling white Lime wash
Ph. : 252395
OMKAR INDUSTRIES
SANKAR INDUSTRIES
A.VENKATA RATNAM
Cell 9440257396
Y. KASI VISWANADHAM
Cell 9440262617
Near Gangamma Temple, PIDUGURALLA - 522413.

జన రాజకీయం కోసం...

# లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక మార్చి16-31, 2013

సంపుటి - 4 సంచిక - 6

## లోపలి పేజీల్లో...

సురాజ్య ఉద్యమం ఒక శుభారంభం............... 11
సురాజ్యం నిర్మిద్దాం.................................... 13
సురాజ్య ఉద్యమం ఎవరికోసం.......ఎందుకోసం...................... 16
సురాజ్య ఉద్యమ నగార మోగింది.................. 21
హైదరాబాద్‌లో సురాజ్యం రౌండ్‌టేబుల్.......... 28
సురాజ్య ఉద్యమానికి రాష్ట్రస్థాయి స్టీరింగ్ కమిటీ..... 33
సురాజ్య ఉద్యమం.................................... 34
మన ఊళ్ళో సురాజ్యం............................... 37
సురాజ్య ఉద్యమం కొన్ని ముఖ్య లక్ష్యాలు.......... 40
లోక్‌సత్తా సురాజ్య ఉద్యమం........................ 41
సురాజ్యదీక్షకు మద్దత్తునివ్వండి...................... 51
జనచైతన్యానికి సురాజ్య దీక్ష......................... 53
సురాజ్యం డిమాండ్స్ ప్రకటన ...................... 55
సురాజ్య ఉద్యమం తక్షణ కార్యక్రమాలు........... 56
సురాజ్యదీక్షకు, డిమాండ్లకు అన్ని పార్టీల మద్దతు..... 58
జన చైతన్య దీప్తిగా జేపీ సురాజ్య దీక్ష.............. 61
ప్రజలు తల్చుకుంటేనే సురాజ్యం సాధ్యం : జేపీ..... 64
మంచి చదువుల కోసమే సురాజ్య ఉద్యమం..... 66
అంతం కాదిది ఆరంభం ............................ 69
యువత ఆగ్రహానికి అద్దంపట్టిన పోటీలు......... 75
సురాజ్య ఉద్యమం పాటలు ...................... 76
తణుకులో కొనసాగుతున్న సురాజ్య ఉద్యమం.... 79
ఉద్యమ నిర్మాణం - బలాలు, బలహీనతలు....... 83

## సంపాదకవర్గం

**డా॥ జయప్రకాష్ నారాయణ్**
ప్రధాన సంపాదకులు

**డి.వి.వి.యస్. వర్మ**
సంపాదకులు

**సంపాదక వర్గం**
జి. రాజారెడ్డి
బండారు రామ్మోహన్‌రావు
కొంగర గంగాధరరావు
కె.వి. కుటుంబరావు
సి.హెచ్.ఎస్. మాధవరావు

బుక్ & కవర్ డిజైన్ : సునీత అరిమిల్లి
ఫొటోలు : ఎన్. సంజీవ్ కుమార్

అవినీతి అంతం కోసం - అందరి అభివృద్ధి కోసం

# సురాజ్య ఉద్యమం

## సంపాదకీయం

స్వరాజ్యం కోసం ఎందరో మహాను భావులు త్యాగాలు చేశారు. ఎందరో జైళ్ల పాలయ్యారు. ఎందరో ప్రాణాలర్పించారు. స్వపరిపాలనకీ, స్వేచ్ఛకీ ద్వారాలు తెరుచుకున్నాయి. స్వరాజ్యంలో స్వాహా రాజకీయం మొదలైంది. మన సొమ్మునీ, దేశసంపదనీ కొల్లగొడుతున్నారు.

ప్రజల సొత్తును తమ ఇళ్లకీ, వారసులకీ తరలిస్తున్నారు. ఎన్నికల్లో డబ్బు సంచులు విప్పుతున్నారు. ఎన్నికయ్యాక డబ్బు సంచుల్ని కూడబెడుతున్నారు. ఈ స్వాహారాజ్యంలో పేదలు పేదలుగానే మిగిలిపోతున్నారు. సామాన్యులు, మధ్య తరగతులకూ ఎదుగూబొదుగూ లేదు. డబ్బుంటేనే పిల్లలకి మంచి చదువులు. డబ్బుంటేనే నాణ్యమైన వైద్యం. ఉపాధి కరువైన యువత. లంచాలతోనే ప్రభుత్వ సేవలు. అవినీతి చుట్టూ ప్రభుత్వ పథకాలు. పన్నుల బాదుడే గాని ప్రజల గోడు పట్టదు. సొమ్ము మనది. సోకు అవినీతిపరులది. ఓటు మనది. పెత్తనం నేతలదీ. ఇదీ స్వాహారాజ్యం తంతు. ఇదే ప్రస్తుత రాజకీయం. దీనిని వదిలించుకోవాలి. మన బతుకుల్ని మెరుగుపర్చుకోవాలి. అందుకే సురాజ్యం ఉద్యమం.

సురాజ్యం అంటే..... ఉన్నవాళ్ళ పిల్లలకీ లేనివాళ్ల పిల్లలకీ ఒకే తరహా చదువు. ప్రజలందరికీ ఒకే తరహా వైద్యసేవలు. యువతకి ఉపాధినిచ్చే నైపుణ్యాలు. రైతులకు లాభసాటి వ్యవసాయం. పేదలకు జీవన భద్రత. అందరికీ గృహవసతి, మరుగుదొడ్లు, శుద్ధి చేసిన మంచి నీళ్ళు, కోతలు లేని విద్యుత్తు.

ఇది జరగాలంటే.... అవినీతిపరుల భరతం పట్టే వ్యవస్థలు కావాలి - వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించాలి. అలాంటి వ్యవస్థలుగా దేశానికి లోక్‌పాల్, రాష్ట్రానికి లోకాయుక్త, జిల్లాకి ఒక అంబుడ్స్‌మన్‌లు ఏర్పాటు కావాలి. అన్ని ప్రభుత్వ ఆఫీసులలో సకాలంలో సేవలు పొందడానికి పౌరసేవల హక్కు చట్టం రావాలి. డబ్బుసంచుల చుట్టూ తిరిగే ఎన్నికల పద్ధతి పోవాలి.దామాషా పద్ధతి ఎన్నికల వ్యవస్థ రావాలి. పంచాయితీలకు, మున్సిపాలిటీలకు అధికారాలు, నిధులు సిబ్బందిని బదిలీచేసి వాటిని స్థానిక ప్రభుత్వాలుగా మార్చాలి. ఇదంతా జరగాలంటే పాత రాజకీయం మారాలి. కొత్త రాజకీయం రావాలి. డబ్బు, మద్యం చుట్టూ, అవినీతి సొమ్ము చుట్టూ నడిచే పాత రాజకీయం పోవాలి. పార్టీలు ప్రయివేటు ఆస్తులు, వారసుల హక్కు, భుక్తం కాకూడదు. పార్టీలు సమాజహితం కోరే సాధనాలు కావాలి. అందుకే...సురాజ్య ఉద్యమం

సురాజ్యం మన జన్మహక్కు అన్న నినాదం, అందరి నినాదం కావాలి. స్వాహారాజ్యం అంతం అయ్యేవరకు ఈ ఉద్యమాన్ని సాగించాలి. ఇది ప్రజల ఉద్యమం అందరి ఉద్యమం. ఉద్యమ సారధులుగా మీరే నడిపించండి. ■




ఇన్నేళ్ళుగా పెంచి పోషించిన ఈ చెట్టుని మనమే కాపాడుకోవాలి.

# కార్టూన్ కార్నర్

## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**

*8-2-674బి/2/9, ప్లాట్ నం : 93*
*హ్యాపీ వ్యాలి, రోడ్ నం. 13ఎ,*
*బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034*

***ఫోన్ నంబర్లు :***
***040- 23311817, 23311819, 23311820, 23312829***
***ఫ్యాక్స్ : 040-23310612***
accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

## చందా వివరాలు

జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం: **040-23311817**

విడి ప్రతి : రు. ***10*** ,
ఏడాది చందా : రు. ***200***
మూడేళ్ళ చందా : రు. ***500***

చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: *62007167836* ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

*Best Compliments*

భారతదేశంలో ఉత్తమ సేవాసంస్థగా పలు అవార్డులు పొందిన

# అసిస్ట్ స్వచ్ఛంధ సేవా సంస్థ

H.O. చిలకలూరిపేట

ఆంధ్రప్రదేశ్‌లో అసిస్ట్ సేవాసంస్థ ద్వారా నిరుపేదలకు

- ఉచితంగా పక్కా గృహాలు నిర్మించడం
- పాఠశాలలు ఏర్పాటు
- హాస్టల్ వసతులతో విద్యార్థులను తీర్చిదిద్దటం
- రైతులకు వ్యవసాయంలో సహాయం చేస్తూ, పంట పొలాలకు, కాలువలపై చెక్ డ్యాంల నిర్మాణం
- పాడి పరిశ్రమను అభివృద్ధి చేయటం
- సునామీ బాధితులకు పడవలు, వలలు పక్కాగృహాలు ఏర్పాటు చేయటం
- పేదలకు మరుగుదొడ్లు నిర్మించటం
- మేలుకొలుపు టీం ద్వారా ప్రజలకు విద్యా, ఆరోగ్యంపై అవగాహన కల్పించటం

జాష్టి రంగారావు

డైరెక్టర్

చిలకలూరిపేట

*Best Compliments*

Hosp. 08647-257906
Resi. 08647-252667

# ఆదిత్యకంటి హాస్పిటల్

R.V.S.C.V.S. హైస్కూల్ రోడ్, విజయా బ్యాంక్ దగ్గర,

చిలకలూరిపేట-522616





డా॥ జి. పరశురామ్
M.B.B.S., D.O
నేత్ర వైద్యనిపుణులు

కుట్లు లేకుండా
ఆపరేషన్ చేయబడును

# సురాజ్య ఉద్యమం ఒక శుభారంభం

**చెన్నమనేని రాజేశ్వరరావు**
మాజీ శాసనసభ్యులు
అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య సమరయోధుల సంస్థ

"అంతం కాదిది ఆరంభం మాత్రమే" అన్నారు గౌ. శాసనసభ్యులు జె.పి గారు. సురాజ్య ఉద్యమం గురించి మాట్లాడుతూ, మహదానందం పొందినాను. నా ఏడుపదుల రాజకీయ జీవితంలో కనీసం మూడు దశాబ్దాల కాలంగా ఇలాంటి వేదిక కొరకు వేచియున్నాను. సిద్ధాంతపర విభేదాలకతీతంగా సురాజ్య సాధన లక్ష్యంగా ఒక ఐక్యవేదిక నిర్మాణ ఆవశ్యకత గురించి తపిస్తూ వచ్చాను. అలాంటి సువిశాల వేదిక నుండి "సురాజ్య" అంశంపై వివిధ వర్గాలకు చెందిన విభిన్న సిద్ధాంతాలు గలిగిన పౌర సమాజ ప్రతినిధులు చేసిన ప్రసంగాలు అత్యంత ఆసక్తిదాయకం ఆశావహంగా నుండినవి. సమయ సందర్భాల ఔచిత్య నేపథ్యంలో ఒకానొక సాధారణ భావన అసాధారణ శక్తిగా విజృంభిస్తుందని రాజకీయ విజ్ఞుల నమ్మకం. సురాజ్య ఉద్యమం అలాంటిదే.

ఈనాడు మనదేశం ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకర సమస్య రాజకీయ అవినీతి. గ్రామస్థాయి నుండి కేంద్ర రాజధాని వరకు ప్రజాస్వామ్య వ్యవస్థ లాంఛనప్రాయమైపోయింది. చైతన్య ప్రజాబహుళ్యం సమకూర్చిన జవసత్వాలను తీవ్రంగా కోల్పోతున్నది. ప్రభుత్వ అధికార దుర్వినియోగ, లంచగొండి తనం కారణంగా పవిత్ర ప్రజాస్వామ్యం అప్రతిష్టపాలవుచున్నది. కోట్లాది శ్రమజీవులు కష్టించి సృష్టించిన సంపద కోట్లాది పేద ప్రజల చీకటి బ్రతుకుల్లో వెలుగులు నింపవలసినది కొందరు స్వార్థపర రాజకీయ నాయకుల అవినీతికి తెగించిన అధికారగణం హస్తగతమౌతున్నది. వారు విలాసవంత జీవితాలు గడుపుతూ ఈ అక్రమ సంపాదనను విదేశీ బ్యాంకులలో భద్రపరుస్తున్నారు కూడా. దాదాపు ప్రతిరోజు వెలుగుజూస్తున్న ఈ దుర్వార్తలు సభ్యసమాజానికి తలవంపులుగా మారుతున్నవి. ఈ నేరమయ రాజకీయ వ్యవస్థ సంఘ వ్యతిరేక శక్తులు పెచ్చరిల్లడానికి పౌర జీవితాన్ని కలుషితం చేయడానికి కారణభూతమవుచున్నది. ఫలితంగా సాధారణ నాగరికులు ముఖ్యంగా మహిళలు తమ ఆత్మ విశ్వాసాన్ని కోల్పోతున్నారు. శాసనసభలు, పోలీసులతో సహా పాలక యంత్రాంగం చివరకు న్యాయవ్యవస్థపై నుండవలసిన నమ్మకాన్ని కోల్పోతున్నారు.

"ధర్మ" సంస్థాపననే ప్రశ్నార్థకంగా పరిణమించిన పాడుకాలం దాపురించింది.

అయిదు వేల కోట్ల సంవత్సరాలకు మించిన ప్రాచీన చరిత్రగల్గిన భారతావని సుసంపన్న చరిత్రకి సనాతన ధర్మానికి మాయని మచ్చను అంటగడుతున్న దౌర్భాగ్య పరిస్థితుల కారణాలను విశ్లేషిస్తూ వాటి సత్వర నివారణ, నిర్మూలన చర్యల గురించి ఆలోచించడం, సామాజిక కార్యకర్తలందరిని ఆలోచింప చేయడం తద్వారా కోట్లాది ప్రజా బాహుళ్యాన్ని చైతన్య వంతులుగా చేయడం నీతి నిజాయతీలు గల ప్రతి దేశభక్తుని విద్యుక్తధర్మం. ప్రపంచ సామాజిక చరిత్రలన్నిటిలో ఇదే జరిగింది. రాక్షసత్వం, దుర్మార్గం పెచ్చరిల్లి పై చేయి చేసికున్న ప్రతి సందర్భంలో సునిశిత చైతన్యంగల ప్రజలు తమ సంఘటిత శక్తి వజ్ర సంకల్పంతో సంఘ ద్రోహుల ఆటలను కట్టించారు. వారి అభేద్య దుర్గాలను కూల్చివేశారు. న్యాయం, ధర్మం, శాంతి మానవత్వంలాంటి శాశ్విత విలువలను పునః స్థాపించారు. అణు శక్తికి మించిన జన చైతన్యం కొరవడి, పౌర సమాజం ఏమరపాటుతనానికి గురి అవుతూ తమ నిఘా ప్రక్రియలను సడలించుకున్న సందర్భాలలోనే ఈ ప్రతీపశక్తులు తమ కదలికలను పెంచుకుంటాయి. అదే మనల్ని ఆందోళనకి గురిచేస్తున్నది. అది ఇంకా ముదురు పాకాన పడితే సామాన్య జీవితమే దర్భరమవుతుంది. పాశవిక శక్తులు విజృంభించి రాజ్యాంగ బద్ధ ప్రజాస్వామ్య వ్యవస్థనే కబళించివేస్తాయి. "అంతం కాదిది ఆరంభం మాత్రమే" అనే ధైర్యాన్నిచ్చే వారు గమనించవలసిన విషయం "ఆలస్యం అమృతం విషం" అను సూక్తి.

రాజకీయ పార్టీలు వాటి నాయకులు ఒక చారిత్రిక సత్యాన్ని గమనించి గౌరవించి ఆచరించాలి. రవి క్రుంగని సామ్రాజ్యమేలిన చక్రవర్తులు, రాజులు, మహారాజులు పాశవిక పాలనలను కొనసాగించిన కిరాతకులందరిని మట్టి కరిపించింది చైతన్యవంతమైన మానవ సమాజమే. సమాజమంటే ఆయా పార్టీల సభ్యులు మాత్రమే కాదు ఈనాటి సమాజం వివిధ రాజకీయ పార్టీలతో విభజించబడ్డది ఒక వంతైతే, విభజించబడకుండా అసంఘటితంగానున్నవారు

పదివంతులు. ఉమ్మడి శత్రువైన రాజకీయ అవినీతిని అరికడుతూ అనేక త్యాగాల ఫలితంగా సాధించుకున్న రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలంటే సురాజ్య జన చైతన్య రథాన్ని ముందుకు నడపాలి. రాజకీయ వ్యవసాయాన్ని ఆధునిక పద్ధతుల్లో చేస్తూ ఎవరి పంటను వారు పండించుకుంటూ ప్రపంచ ప్రఖ్యాతిని పొందాలంటే అందరు కలిసి ఎత్తుపల్లాలు, రాయిరప్పలతో కూడిన నేలను చదును చేసుకోవాలి. సామాజిక స్పృహ, సురాజ్య చైతన్యాన్ని సాధ్యమైనంత విస్తృతంగా, లోతుగా ప్రజాబాహుళ్యంలో సమకూర్చాలి. అందుకవసరమైన వేలాది కార్యకర్తల్ని ఒకే వేదికపైకి తేవాలి. చైతన్యవంతులైన ప్రజలు తమ శక్తియుక్తుల బలంతో పౌర హక్కులను సురాజ్యాన్ని సుసాధ్యం చేసుకుంటారు, సాధిస్తారు. ఆ తర్వాత రాజ్యాంగబద్ధంగా తమకిష్టమున్న సిద్ధాంత ఫలాన్ని అనుభవిస్తారు. ఇలా కాదని ఎవరి సిద్ధాంతాన్ని వారే మొలకెత్తించి, రెమ్మలు కొమ్మలు వేయించి, మానై చెట్టై వటవృక్షంగా మారి ప్రపంచానికే నీడనొసగుతాననుకుంటే అది వట్టి భ్రమగా మిగులుతుంది. గోటితో పోగలిగే కలుపుమొక్క గొడ్డలితో కూల్చవలసిన మానుగా ఎదుగుతుంది. భావి భారత పౌరులు క్షమించరు. తస్మాత్ జాగ్రత్త.

సురాజ్యంలో ప్రజాప్రతినిధులుగా తర తమ స్థాయిల్లో ఎన్నుకోబడిన వారి నీతి నిజాయతీపై ఎన్నుకున్న ప్రజలకు విశ్వాసం ఉండాలి. ఎన్నుకోబడిన ప్రతినిధులు తమ నియోజకవర్గానికి జవాబుదారీగానుండాలి. ఈ లక్ష్యంతో పరస్పర విశ్వాసాన్ని సంపాదించుకోవాలి. అంతకంటే బాధ్యతతో పాలనా యంత్రాంగం తమ కార్యక్రమాలని పారదర్శకంగా నిర్వహిస్తూ తమ పై నుండే అధికార అనధికారులకు జవాబుదారుగా ఆత్మ విశ్వాసంతో మెలగాలి. అప్పుడే ప్రజల్లోగూడా అక్కడక్కడా ప్రదర్శితమయ్యే స్వార్ధం, దుందుడుకుతనం సమసిపోతుంది. ప్రజా సేవకుల నడకలు చూస్తూ తమ నడకని సంస్కరించుకుంటారు. ఇలా పౌరసమాజం పరస్పర సదవగాహనతో ప్రజాస్వామ్యాన్ని మూడు పూలు ఆరు కాయలతో పరిఢవిల్లేలా చేస్తుంది.

ఈనాటి పాలనా వ్యవస్థలో చాలా వరకు సామ్రాజ్యవాదులు, రాజులు, మహారాజులు వారి అధికార్లు ప్రజాబాహుళ్యాన్ని తమ అడుగులకు మడుగులొత్తె బందీలుగా, కలకాలం అణిగిమణిగి ఉండడానికవసరమైన చట్టాలు నియమనిబంధనలను రూపొందించి ఇంకా ఆచరిస్తున్నారు. స్వతంత్రదేశంలో ప్రజాస్వామ్యం, ప్రజా పరిపాలన నిర్వహణకి అవి ఏమాత్రం తోడ్పడడంలేదు సరికదా అడుగడుగున ప్రజాస్వామ్య వ్యవస్థకి అడ్డుగోడలు, ప్రతిబంధకాలుగా తయారైనవి. రాజకీయ పార్టీల మధ్య అనారోగ్య పోటీల కారణంగా స్వార్థపరుల స్వైర విహారం ఫలితంగా పరిస్థితి రోజు రోజుకి తీసికట్టుగా పరిణమిస్తున్నది. ప్రజాస్వామ్యవాదులు ఏ పార్టీలోనున్నా స్వతంత్ర పౌరులుగానున్నా సాధ్యమైనంత త్వరలో ఒకే గొడుగు క్రిందికి చేరడమే శరణ్యం. కాలచక్రాన్ని అడ్డుకునే చట్టాలు నిబంధనలు సాంప్రదాయాలన్నిటిని ఏకాభిప్రాయంతో నిర్మూలించాలి.

ప్రజాప్రతినిధులు, ప్రజలకు సేవలనందించే అధికారులు వివిధ రంగాలలో పెద్ద మనుషులుగా నుండే ప్రజలచే మంచివారుగా గుర్తింపు పొందిన వారంతా కలిసి నూతన వాతావరణాన్ని సృష్టించగల్గుతారు. లంచగొండితనం, నిర్ణయాలను వాయిదా వేసే అలవాటు, బలహీనులయిన గ్రామీణ పేద ప్రజలను దూరంగానుంచడం లాంటి దురలవాట్లు తొలగిపోతాయి. సామాన్య స్త్రీ, పురుషుల్లో తమ సమస్యల పరిష్కారాల గురించి ప్రశ్నించే శక్తి సమకూరుతుంది. నూతన రాజకీయ జీవకళ చోటుచేసుకుంటుంది. మంచి పెరుగుతుంది. సురాజ్యం సాధ్యమవుతుంది.

గడచిన చైతన్య వేదికలు నిర్వహణ సందర్భంగా వయోవృద్ధులు, విశ్రాంతి జీవితం గడుపుతున్న వివిధ శాఖల ప్రభుత్వోద్యోగులు సురాజ్య సాధన గురించి తమ సందేహాలను వ్యక్త పరుస్తూ ఈ తరం రాజకీయ నాయకుల అధికారదాహం, ఆస్తులు కూడా బెట్టుకునే అవలక్షణం పట్ల తీవ్ర నిరసనలను వ్యక్తపరచగా యువతరం ఇవే విషయాలపై తమ కోపాన్ని, అసహనాన్ని ప్రకటించినారు. సురాజ్య చైతన్యాన్ని వ్యాపింపచేసే పట్టుదలను వ్యక్త పరచినారు.

సురాజ్య ఉద్యమం నిరంతరం నిర్వహించవలసిన పౌర సమాజ బాధ్యత. చైతన్యవంతులైన పౌరులు తమ స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, మిత్ర మండళ్ళ ద్వారా ప్రభుత్వ ప్రోత్సాహం సహకారంతో తమ పరిపాలనను తామే నిర్వహించుకోవడం అత్యుత్తమం. సంస్కరించబడే పంచాయతీ రాజ్ వ్యవస్థలు శాసనసభలు, మండళ్ళు దిశానిర్దేశక, మార్గదర్శకపాత్రను పోషించడం ఈనాటి అవసరం. అన్ని శ్రేణులు అంతస్థులకు చెందిన అధికారాలు ప్రజల ద్వారా ప్రజల కొరకు పరిపాలననందించే ప్రజా ప్రభుత్వ నిర్వాహకులుగా తమ అధికార పాత్రను వినమ్రత, సేవాతత్పరలతో పోషించగల్గుతారు. ఇదే సురాజ్యం. ◆

# ‘సురాజ్యం’ నిర్మిద్దాం

- డా॥ జయప్రకాష్ నారాయణ్

**“స్వరాజ్యం నా జన్మహక్కు” అని లోకమాన్య తిలక్ శతాబ్దం క్రితం నినదించి ప్రజలని ఉత్తేజితుల్ని చేశారు. తెల్లదొరల పాలన భారతీయుల ఆత్మగౌరవానికి కళంకంగా ఆనాటి నేతలంతా భావించి రాజీలేని పోరాటం చేశారు. లక్షలాది స్వతంత్రయోధుల త్యాగఫలంగా స్వరాజ్యన్ని సాధించుకోగలిగాం. మన జాతి నిర్మాతల పుణ్యమా అని ఉదాత్తమైన మానవ విలువలకి ప్రతీకగా, స్వేచ్ఛకి, పౌరసార్వ భౌమత్వానికి సంకేతంగా మనం గర్వించే రాజ్యాంగాన్ని పొందాం. స్వతంత్ర్యం వచ్చాక 1952 నుంచి ఇప్పటిదాకా ఎన్నికలు జరుపుకుంటున్నాం; ప్రభుత్వాలని మార్చుకుంటున్నాం; స్వేచ్ఛని అనుభవిస్తున్నాం.**

ఈ కాలంలో కొంత మేరకి అభివృద్ధిని సాధించుకుంటున్నాం. కాని నాయకులు మారినా, ప్రభుత్వాలు కుప్పకూలినా పాలనపేరుతో దోపిడి పెరిగిపోతున్నది. మన జాతీయ పోరాటనేతలు స్వరాజ్యన్ని గూర్చి ఎన్నో కలలు కన్నారు. కాని కాలక్రమేణా మన స్వరాజ్యం కొంత మంది ‘స్వాహారాజ్యం’ గా మారిపోయింది. కేవలం తెల్లదొరలని సాగనంపి, తరచు ఎన్నికల ద్వారా ప్రభుత్వాన్ని మార్చగానే స్వరాజ్యం వచ్చిందనుకుంటే అది భ్రమే. ఈరోజు దేశమంతటా అధికారాన్ని, రాజకీయాన్ని, పాలనని చూస్తే మూడు రీతులు స్పష్టంగా కానవస్తున్నాయి.

**మొదటిది:** రాజకీయాన్ని వ్యాపారంగా మార్చి, పాలనలో అంతులేని దోపిడీకి పాల్పడుతున్నారు. పార్టీలు కొందరి వ్యక్తుల, కుటుంబాల స్వంత ఆస్తులుగా మారిపోయాయి. సభ్యులు కేవలం పల్లకీలు మోసే బోయీలుగా, జెండాలు పట్టే కూలీలుగా, అధికారంలో ఉన్న వాళ్ళకి లంగి ఉండే బానిసలుగా మారిపోయారు. పార్టీలలో పదవులు కేవలం అధినాయకుల అండ ఉన్న కొంతమందికి స్వంతం; నాయకత్వం కుటుంబ వారసత్వంగా సంక్రమించే హక్కు; అక్రమార్జన ద్వారా సేకరించిన డబ్బులో కొంత భాగం ఎన్నికలలో పెట్టుబడిగా పెట్టటం, బలవంతంగానో, ప్రలోభాలతోనో డబ్బులు సేకరించి ఖర్చుపెట్టటమే నిధుల వినియోగం. ఇక పార్టీ తరపున పోటీ చేసేవాళ్ళు కేవలం రాజకీయ వ్యాపారంలో భాగస్వాములు. ఓటు పొందాలంటే నోట్లతో కొనుక్కోవటం, సారాయి మత్తులో ముంచి లంగదీసుకోవటం ఈనాటి సంప్రదాయ రాజకీయానికి ఆనవాయితీ అయింది. ఒకసారి పదవుల్లోకి వచ్చేక పెట్టిన పెట్టుబడికి పది, వంద రెట్లు ఆర్జించటమే రాజకీయం లక్ష్యం. ఈ అక్రమార్జన కోసం కాంట్రాక్టులలో కమీషన్లు, లైసెన్సులలో ముడుపులు, బదిలీలకి లంచాలు, పోలీసు కేసుల్లో పైరవీలు, భూముల కబ్జాలు, ప్రాజెక్టులలో వాటాలు, ప్రతిపనికి ఆమ్యామ్యాలు. ఇవన్నీ మన రాజకీయంలో, పాలనలో అంతర్భాగమయ్యాయి. చట్టాన్ని, రాజ్యాంగాన్ని నిలబెట్టవలసిన రాజకీయం వాటిని తుంగలోకి తొక్కుతున్నది. గూండాలు స్వైరవిహారం చేస్తున్నారు; నేరస్తులు నాయకులుగా చెలామణీ అవుతున్నారు. ఇలా అక్రమార్జన, రాజకీయంలో నేరప్రవృత్తి, అవినీతి, దుష్పరిపాలన, అధికార దుర్వినియోగం, అమాయకులకి అడుగడుగునా అన్యాయం ఇవన్నీ విడదీయనంతగా కలిసిపోయాయి. డబ్బు పంపిణీ, మద్యం సరఫరా లేకుండా, అక్రమార్జన లేకుండా, అసలు రాజకీయం సాధ్యమే కాదనే పరిస్థితిని ఈనాటి సంప్రదాయ పార్టీలు కావాలని సృష్టించాయి. స్వరాజ్యాన్ని స్వాహారాజ్యంగా మార్చాయి. గొర్రెలని తినేవాడు పోతే బర్రెలు తినేవాడు వస్తాడనే చందాన రాజకీయాన్ని తయారు చేశాయి.

**రెండవది:** ఒకవేళ ప్రజలంతా తాము కోల్పోతున్నదేమిటో తెలుసుకుని, డబ్బుకి, మద్యానికి లోబడకుండా ఓటేస్తారేమో. ఈ భయంతో సంప్రదాయ రాజకీయం సమాజాన్ని కులం, మతం, భాష ప్రాంతం పేరుతో చీల్చటం, విభజించి పాలించడం నేర్చుకున్నది. జాతీయతని, పౌరసత్వాన్ని విస్మరించి ప్రజల మధ్య ద్వేషాన్ని, అసూయని రగల్చటం ఈ దివాళాకోరు రాజకీయానికి అవసరం. కులం పేరుతో రెచ్చగొట్టటం, మతం పేరుతో ద్వేషాన్ని నింపటం, ప్రాంతం పేరుతో ప్రజలని విడగొట్టటం ఎన్నో వైవిధ్యాలున్న ప్రాచీన సమాజంలో చాలా సులువు. ఇలాంటి కృత్రిమ అడ్డుగోడల్ని నిర్మించి సమాజాన్ని సంకుచితం చేస్తే, పాలకుల అన్యాయాన్ని ఎదిరించే శక్తి పౌరులకుండదు. ముక్కలయిన సమాజంలో ఎన్నికయిన వాడి అవినీతిని గాని,

అధికారి దుర్మార్గాన్ని గాని ప్రశ్నించటం కష్టం. ఏం చేసినా 'మనవాడే గదా' అనే తత్వం ఉన్నప్పుడు దోపిడీకి గురవుతున్న వాళ్ళు మౌనంగా అన్యాయాన్ని భరించాల్సిందే. మన 'స్వరాజ్యం' లో సంప్రదాయ రాజకీయం ప్రజలని ఇలా విభజించి పబ్బం గడుపుకోవటంలో ఆరితేరింది.




అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలని కాపాడటం, సంకుచితత్వాన్ని తొలగించి అందరినీ సమన్వయం చేయటం సరయిన స్వరాజ్యంలో రాజకీయం చేయవలసిన పని. కాని స్వాహారాజ్యంలో, సంకుచిత రాజకీయం పని ప్రజలలో అనుక్షణం విభేదాలని సృష్టించి పబ్బం గడుపుకోవటం.

**మూడవది:** రాజకీయాన్ని వ్యాపారంగా మార్చి ఓట్లని డబ్బుతో, ప్రలోభాలతో, సారాయితో కొన్న సమాజాన్ని చీల్చి ప్రజలని విభజించినా, ఎప్పుడో ఒకప్పుడు తమ జీవితాలు బాగుపడాలన్న కోర్కె సామాన్యులకి కలిగితే స్వాహారాజ్యం ప్రమాదంలో పడుతుంది. అలాంటి ప్రమాదం లేకుండా ఉండాలంటే ప్రజలని తాత్కలిక తాయిలాలతో తృప్తి పరచాలి. అందుకే తాత్కాలిక రాయితీలతో ఓటర్లని మభ్యపెట్టటం ఈనాటి రాజకీయంలో అనవాయితీ అయ్యింది. బీదరికాన్ని తొలగించి ప్రజలని వారి కాళ్లమీద వారు నిలబడేలా చెయ్యాలంటే మంత్రదండాలు, తాయెత్తులతో ఫలితాలు రావు. అందరికీ మంచి ప్రమాణాల విద్య, ప్రతి కుటుంబానికి మంచి ఆరోగ్యం, ప్రతి పౌరుడికి సంపదని సృష్టించే నైపుణ్యం, వ్యవసాయం, ఇతర సంప్రదాయ వృత్తులలో ఆదాయాన్ని పెంచే ఏర్పాట్లు – ఈ నాలుగే బీదరికాన్ని అంతం చేసి అందరికీ న్యాయం అందించే మార్గాలు. కాని ఇవి జరిగితే ఈ దోపిడీ రాజకీయాన్ని, అవినీతి పాలనని స్వాహారాజ్యాన్ని కొనసాగించడం అసాధ్యం. అందుకే నేటి పాలనలో అడపాదడపా తాత్కాలిక రాయితీల ప్రకటన జరుగుతుంది. ప్రతి రూపాయిలో ముప్పావలాని దోచుకోవటం, వనరులని వృథా చేయటం, మిగిలిన కొద్ది మొత్తంతో ప్రజలకి ప్రత్యేకంగా రాయితీలిస్తున్నట్టు నటించి ఓట్లు రాల్చుకోవడం స్వాహారాజ్యంలో తరచు కనిపించే ప్రక్రియలు. ఉచితంగా కలర్ టీవీలు, ఋణాల మాఫీలు, తాళిబొట్లు, హాజ్‌యాత్రలు, మానస సరోవర్ సబ్సిడీలు, ఇంకెన్నో రాయితీలు – ఇలా ప్రజాధనంతో పౌరులని యాచకులుగా మార్చటం రాజకీయ చతురతగా మారిపోయింది. పౌరుల శక్తి సామర్థ్యాలు వికసించటం కోసం తప్ప, ప్రజలు తమ కాళ్ళ మీద తాము నిలబడడం కోసం తప్ప మరే పనికైనా పన్నుల డబ్బుని ఖర్చు చేసి బీదరికాన్ని కొనసాగించటానికి నేటి పార్టీలు, ప్రభుత్వాలు విపరీతంగా పోటీ పడుతున్నాయి. ప్రజలెంత అమాయకులుగా, అసహాయులుగా ఉంటే పాలకులకి అంత ఆనందం. అప్పుడే స్వాహారాజ్యం యథేచ్ఛగా కొనసాగుతుంది.

మన స్వతంత్రయోధులు దశాబ్దాల పర్యంతం పోరాడి సాధించిన స్వరాజ్యం ఇలా స్వాహారాజ్యంగా మారిన నేపథ్యంలో లోక్‌సత్తా ఉద్యమం తొలి నుంచి ఈ స్వాహారాజ్యం అంతం కావాలని పోరాడుతోంది. రాజ్యాంగ ఫలాలు పొందటం మనందరి జన్మహక్కు. పరాయి వాళ్ళ పాలన పోయి కేవలం వాక్స్వాతంత్ర్యం, ఓటుహక్కు, ఆటగాళ్ళ మార్పు ఉంటే చాలదు. ఆట నియమాలు మారి అందరికీ రాజ్యాంగ ఫలాలందించటం కోసం లోక్‌సత్తా 'సురాజ్య' ఉద్యమాన్ని ప్రతిపాదిస్తోంది.

"సురాజ్యం అంటే ఏమిటీ? స్వాహారాజ్యాన్ని సురాజ్యంగా మార్చాలంటే ఏం జరగాలి? సురాజ్యానికి నిర్దిష్టమయిన లక్ష్యాలని ప్రతిపాదించినప్పుడే మరోసారి ప్రజలు మోసపోకుండా కాపాడుకోగలం; ఆశించిన ఫలితాలని పొందగలం. లోక్‌సత్తా ఐదు ప్రాథమిక లక్ష్యాలని ప్రతిపాదిస్తూ సురాజ్య ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నది.

**1. కొత్త రాజకీయ సంస్కృతి ఈనాటి వ్యాపార, పెత్తందారీ రాజకీయ సంస్కృతిని అంతం చేసి ప్రజాస్వామ్య రాజకీయాన్ని ప్రతిష్ఠించాలి.**

- ❑ కొందరి స్వంత ఆస్తులుగా, ఆధునిక జమీందారీలుగా, కుటుంబ వారసత్వంగా మారిన పార్టీలని ప్రజాస్వామీకరించి సభ్యులు సంస్థలుగా, సమాజం సంపదగా నిలబెట్టాలి. వనరుల సమీకరణ, వినియోగం పారదర్శకంగా ధర్మబద్ధంగా, చట్టం పరిధిలో ఉండాలి.
- ❑ గూండాలని, నేరస్తులని, అక్రమార్జనపరులని, నాయకుల సంతానాన్ని ప్రజల నెత్తిన రుద్దే దారుణ సంస్కృతికి స్వస్తి చెప్పి సమాజంలో అత్యుత్తములని, నిజాయితీపరులని, సమర్థులు, అన్ని వర్గాల ప్రయోజనాలని కాపాడే వారిని ప్రజాజీవనంలోకి తేవాలి.
- ❑ ఎన్నికలలో ఓట్ల కొనుగోలు, సారా పంపిణీ, బలప్రయోగం, దొంగఓట్లు అంతం కావాలి.
- ❑ సమాజాన్ని చీల్చే దుష్టసంస్కృతిస్థానే ఒకే జాతి, ఒకే పౌరసత్వం రాజకీయానికి ఆలంబన కావాలి.

**2 అవినీతి అంతం :** విశృంఖలంగా అడుగడుగునా రాజ్యమేలుతున్న అవినీతిని అంతం చేసి, స్వాహారాజ్యం స్థానంలో సురాజ్యాన్ని స్థాపించాలి.

- అవినీతిపరుల ఆస్తులని ప్రజల పరం చేసేందుకు చట్టాన్ని తెచ్చి, అక్రమార్జనతో పాటు ఇతర ఆస్తుల కుటుంబానికి అందకుండా చెయ్యాలి.
- అవినీతిపరుల ఆట కట్టించటానికి స్వతంత్ర ప్రతిపత్తితో, సర్వాధికారాలు, సిబ్బందితో, పక్షపాతాలకతీతంగా ఉండే సంస్థని జాతీయ, రాష్ట్ర, జిల్లా, నగరస్థాయిలలో ఏర్పాటు చేయాలి.
- ప్రతి జిల్లాకి ప్రత్యేక కోర్టులని ఏర్పాటు చేసి అవినీతిపరులకి సత్వరం జైలు శిక్ష పడేలా చూడాలి.
- ప్రజలని అవినీతిపై పోరాటంలో భాగస్వాములని చెయ్యటం కోసం, కొనుగోళ్ళలో, కాంట్రాక్టులలో, పథకాల అమలులో ప్రజల నిఘా, అజమాయిషీ ఉండడం కోసం తగిన చట్టాలని చేసి, వాటి సత్వర అమలుకి సంస్థాగత ఏర్పాట్లు చెయ్యాలి.

3. అందరికీ ఎదిగే అవకాశాలు : ఆధునికయుగంలో పుట్టుకతో వివక్ష లేకుండా ప్రతి బిడ్డకి విద్య, ఆరోగ్యాన్ని అందించటమే రాజకీయానికి, రాజ్యవ్యవస్థకి నైతిక పునాది. అందరికి ఎదిగే అవకాశాలివ్వని వ్యవస్థ ప్రజలని కేవలం ఓటు బ్యాంకులుగా, చేయిచాచి అర్థించే యాచకులుగా మారుస్తుంది. సురాజ్యంలో అందరి శక్తిని వికసింపజేయటం, నివారించదగ్గ బాధలని నిర్మూలించటం, ఆర్థికవ్యవస్థలో పాలుపంచుకునే నైపుణ్యాన్నివ్వటం మౌలిక లక్ష్యాలు కావాలి.

- ప్రతి బిడ్డకి పన్నెండేళ్ళ పాటు మంచి ప్రమాణాల విద్య అందించటం కోసం సర్వశక్తుల్ని కేంద్రీకరించి ప్రతి పౌరుడి శక్తి సామర్థ్యాలని వెలికితీయాలి.
- ప్రతి కుటుంబానికి పూర్తి ఆరోగ్య భద్రతని కల్పించి ఏ వ్యాధికైనా స్వంత ఖర్చు లేకుండా నచ్చిన ఆసుపత్రిలో చికిత్స అందే ఏర్పాటు చెయ్యాలి.
- ప్రతి పౌరుడికి నైపుణ్యాన్ని పెంచి సంపద సృష్టిలో పాలుపంచుకునే అవకాశాన్ని కల్పించాలి.

**4. అందరికీ ఒకే న్యాయం :** మనది పేరుకు స్వరాజ్యమయినా వాస్తవానికి చట్టం ఉన్నవాడికి చుట్టమయింది. ఉన్నవాడికో న్యాయం, లేని వాడికో న్యాయం సర్వత్రా అమలవుతోంది. బడితే ఉన్నవాడిదే బ్రతికావటంతో నేరస్తులకి గిరాకీ పెరిగింది. అందరికీ సమాన న్యాయం అందించటం, ప్రతిపౌరుడూ తలెత్తుకుని హుందాగా తిరిగే పరిస్థితిని కల్పించటం సురాజ్యానికి ప్రాతిపదిక కావాలి.

- పోలీసు యంత్రాంగానికి స్వయం ప్రతిపత్తినిచ్చి, నేర పరిశోధనని నిష్పాక్షికంగా, సమర్థంగా జవాబుదారి తనంతో చేపట్టే విధంగా ఏర్పాట్లు చేసి సామాన్యులకి రక్షణ కల్పించాలి; చట్టాన్ని ఉల్లంఘించే వాళ్ళు ఎంత బలవంతులయినా వారిని శిక్షించ గలగాలి. పౌరుడు నిర్భయంగా పోలీసు అండని కోరే స్థితిని, కోటీశ్వరుడయినా, అధికారంలో ఉన్నవాడయినా చట్టాన్ని ఉల్లంఘించటానికి భయపడే వాతావరణాన్ని సృష్టించాలి.
- న్యాయవ్యవస్థని ప్రజలకి అందుబాటులోకి తెచ్చి, సకాలంలో సమర్థన్యాయం అందరికీ సులభంగా అందే మార్పులు తేవాలి.

5. ఇంటి ముంగిట ప్రభుత్వం, కంటి ముందు పాలన : పేరుకి స్వపరిపాలన అయినా పాలన ప్రజలకి దూరంగా ఉంటే ఫలితాలు రావు. అధికారాన్ని పూర్తిగా వికేంద్రీకరించటం, పౌరుణ్ణి పాలనకి కేంద్రబిందువుని చేయటం, ప్రజలకి వీలయినంత చేరువగా బాధ్యతలని నిర్వహించే ఏర్పాట్లు చెయ్యటం, పౌరుడు నిరంతరం నిలదీసే అవకాశాన్ని కల్పించటం, జవాబుదారీతనం కోసం ఏర్పాట్లు చెయ్యటం, సురాజ్య నిర్మాణంలో కీలకమయినవి. స్థానిక ప్రభుత్వాల సాధికారత, పౌరుల సార్వభౌమత్వం సురాజ్యానికి పునాదులు.

- జిల్లా ప్రభుత్వాల ఏర్పాటు
- నగరాలు, పట్టణాలు, గ్రామాల స్వయంపాలన
- వనరులు, బాధ్యతలు స్థానికంగా ప్రజల చేతుల్లో వుంచటం
- కీలకమైన సేవలని పౌరబృందాలే నిర్వహించుకోవటం
- పోలీసు, న్యాయవ్యవస్థలలో వికేంద్రీకరణ
- పాలనా సమాచార హక్కు పూర్తి అమలు
- సకాలంలో సేవల కోసం విధిగా అమలయ్యే పౌరసేవాపత్రాలు
- స్థానికంగా అవినీతిని అంతం చేసేందుకు సంస్థాగత ఏర్పాట్లు

మన రాజ్యాంగ నిర్మాతలు, స్వతంత్రయోధులు ఆశించిన లక్ష్యాలు సాధించటమే సురాజ్యపోరాట లక్ష్యం. ప్రతి పౌరుడు సార్వభౌముడయ్యే నిజమయిన ప్రజారాజ్యాన్ని సాధించటమే మన కర్తవ్యం. ఈ సురాజ్య ఉద్యమం జాతి మొత్తానికి వర్తించేది. ఇది రెండవ స్వతంత్రపోరాటం. ◆

# సురాజ్య ఉద్యమం

## ఎవరి కోసం ? ఎందుకోసం?

- డి.వి.వి.యస్. వర్మ

**1. సురాజ్య ఉద్యమం ఎవరి కోసం ?**

సురాజ్యం మనకోసం, మీ కోసం, నాకోసం. ఇది మనందరి ఉద్యమం. సుపరిపాలన కోసం సాగించే ఉద్యమం ఇది. సుపరిపాలన అంటే మంచిపాలన. ప్రజల మంచికోరే పాలన. మన బతుకుల్ని మార్చేపాలన. అందరికీ ఎదిగే అవకాశాలను అందించే పాలన. ఎదిగే అవకాశం, బతికే అవకాశం ఒకటి కాదు. ఈ రెండూ వేర్వేరు అంశాలు. ప్రస్తుతం నడుస్తున్న రాజకీయం బతికే అవకాశాన్ని కల్పించడం మాత్రమే లక్ష్యంగా పెట్టుకుంది. లక్కపిడతల్లాంటి ఇళ్లు, నెలకి నాలుగు కిలోల బియ్యం, ఒక లీటరు కిరసనాయిలు వగైరా సంవత్సరానికి 100 రోజుల పని పథకంతో ఇదే స్వర్గంగా బతకమంటున్నది.

స్వర్గం అంటే సురాపానం కూడా వుండాలి గదా! అందుకే మద్యాన్ని ఏరులుగా పారిస్తున్నారు. పేదల జీవితాల చుట్టూ మద్యం ఉచ్చు బిగిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీకంటే, సంక్షేమం కంటే ఎక్కువ మొత్తాన్ని తిరిగి గుంజు కుంటున్నారు. ఈ రాజకీయం ప్రజల్ని శాశ్వతం గా బీదరికం లో వుంచింది. వాళ్లని యాచకులుగా మార్చింది. ప్రతి దానికి ప్రభుత్వం మీద ఆధారపడేలా చేసింది. ఇలా ఓటు బ్యాంకు రాజకీయం సాగిపోతున్నది. సంప్రదాయ రాజ కీయ పార్టీలన్నీ ఈ తరహా రాజ కీయాన్ని ఎంచు కుని, పోటీ పడు తున్నాయి. ఇది బతుకు రాజకీయం. మనకి ఎదిగే అవకాశాలిచ్చే రాజకీయం కావాలి. స్వతంత్ర జీవనాన్ని, ఆత్మ గౌరవాన్ని ఇచ్చే రాజకీయం కావాలి. మన బిడ్డల బతుకు కూడా మనలాగే కాకుండా వారికి మంచి భవిష్యత్తునిచ్చే రాజకీయం కావాలి. అందుకే ఈ సురాజ్య ఉద్యమం.

పుట్టిన ప్రతి బిడ్డకీ కులంతో, డబ్బుతో నిమిత్తం లేకుండా ఎదిగే అవకాశాలు వుండాలి. డబ్బులేని కారణంగా ఏ బిడ్డ చదువూ మధ్యలో ఆగిపోకూడదు. ఉన్నవాళ్లకో చదువు, లేనివాళ్ళకో చదువు అన్న అంతరం పోవాలి. అందరికీ మంచి ప్రమాణాల చదువు అందించే ఏర్పాటు జరగాలి. ఇదీ ఎదిగే అవకాశాలనిచ్చే రాజకీయం.

నకాలంలో సరైన వైద్యం అందక ఏ వ్యక్తీ మరణించకూడదు. మంచి వైద్యసేవల కోసం కుటుంబాలు అప్పులపాలు కాకూడదు. ఉన్నవాళ్లకి మంచి వైద్యం లేనివాళ్లకి నాసివైద్యం అన్న అంతరం పోవాలి. అందరికీ ఉచితంగా మంచి ప్రమాణాల వైద్యం అందాలి. అప్పుడే అది సుపరిపాలన అనిపించుకుంటుంది.




యువతకు మంచి భవిష్యత్తును ఇవ్వాలి. చదువుకు తగ్గ నైపుణ్యాలు, ఉపాధికి ఏర్పాట్లు చెయ్యాలి. వాళ్లని సంపాదనాపరుల్ని చెయ్యాలి. నిరుద్యోగభృతి కోసం చేతులు చాపేవారిగా దిగజార్చకూడదు.

ప్రస్తుత రాజకీయం వారిని నిరాశలో ముంచు తున్నది. అసంతృప్తిని, అసహనాన్ని పెంచు తున్నది. యువత తమ భవిష్యత్తు గురించి కలలు కనేలా

విశ్వాసాన్ని నింపాలి. ఆ కలలను సాకారం చేసుకునే అవకాశాలు కల్పించే పాలన అందించాలి. కొత్త తరానికి కొత్త రాజకీయం అంటే ఇదే.

మన రైతులు, కౌలుదారులు పంటలు పండిస్తున్నారు. వారిని నష్టాలలో ముంచి, అప్పులపాలు చేసి ఆత్మహత్యల వైపు నెడుతున్నది పాత రాజకీయం. సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, పావలా వడ్డీలు, బీమా పథకాలు, మద్దతు ధరల పేరుతో ఎంతగా ప్రభుత్వాలు మభ్యపెట్టాలని చూస్తున్నా, ఆచరణలో రైతులకు నష్టాల మంట తప్ప లాభాల పంట రావడం లేదు. ఇలాంటి రాజకీయం సాగినంతకాలం రైతులు ఎంత గింజుకున్నా వ్యవసాయం లాభసాటి కాదు. వ్యవసాయాన్ని ఒక లాభసాటి పరిశ్రమగా పరిగణించాలి. వారికి ఎక్కడైనా అమ్ముకునే స్వేచ్ఛనివ్వాలి. ఎగుమతి, దిగుమతి వ్యాపారాన్ని రైతులకు అనుకూలంగా మార్చాలి. కో ఆపరేటివ్‌లను, మార్కెట్‌యార్డులను రైతులపరం చెయ్యాలి. మధ్యదళారుల వ్యవస్థను కుదించాలి. అవి రైతులకు స్వంత మార్కెట్లను కల్పించే సాధనాలు కావాలి. ప్రభుత్వ సబ్సిడీలు రైతులకు నేరుగా దక్కాలి. వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడులను తేవాలి. పంటల నిల్వలకు, రవాణాకు విలువను పెంచే అనుబంధ పరిశ్రమలకు ద్వారాలు తెరవాలి. ఇది జరగాలంటే పాత రాజకీయం పోవాలి. కొత్త రాజకీయం రావాలి. అందుకే సురాజ్య ఉద్యమం.

ఆధునిక యుగంలో అభివృద్ధికి అత్యంత కీలకమైంది విద్యుత్తు. ఇది అందరికీ తెలిసిందే. అయినా రాష్ట్రంలో అంధకారంలో ఇళ్లు, మూతపడుతున్న పరిశ్రమలు, ఎండిపోతున్న పొలాలు, నిత్యకృత్యాలయ్యాయి. ఈ విద్యుత్ సంక్షోభానికి ప్రభుత్వాలు, వాటి పాత రాజకీయం తప్ప వేరు కారణం లేదు. అవసరాలకు తగిన విద్యుత్తు కోసం ముందుచూపులేకపోవడం, ఉత్పత్తి చేసిన విద్యుత్‌కు జమాఖర్చులు లేకపోవడం, విద్యుత్‌రంగంలో అవినీతిని, దుబారాను, దొంగతనాన్ని అరికట్టలేని అసమర్థత, ఇదే పాత రాజకీయం తంతు అయింది. వినియోగదారుల ధరల భారాన్ని పెంచడం తప్ప ఈ సంక్షోభం నుండి బైటపడే సంస్కరణల మీద ధ్యాస పెట్టే సత్తా ఈ రాజకీయానికి లేదు. విద్యుత్తు లేకుండా అభివృద్ధి వుండదు. ఉపాధి వుండదు. సుఖశాంతులనిచ్చే జీవితం వుండదు. ప్రజల భవిష్యత్తును అక్షరాల అంధకారంలో ముంచేది దుష్పరిపాలన అవుతుంది. పరిష్కరించేదే సుపరిపాలన అవుతుంది. ఇలా వివిధ తరగతుల ప్రజలకి ప్రత్యేకించి బడుగు, బలహీన వర్గాలకి, మహిళలకి, పట్టణాలలో నివసించే మధ్య తరగతికి, కార్మికులు, ఉద్యోగులు, చేతివృత్తులకీ, రకరకాల సమస్యలున్నాయి. వాటిని పెంచి పెద్ద చేసే రాజకీయమే గాని, పరిష్కరించే రాజకీయం లేదు.

ఇక్కడ బతకడానికి – ఎదగడానికి మధ్య వున్న తేడాని మనం స్పష్టంగా అర్థం చేసుకోవాలి. ఇన్ని రకాల వ్యవసాయ పంటలు లేకపోయినా కందమూలాలతో మనం బతకవచ్చు. ఆధునిక వైద్య సదుపాయాలు లేకపోయినా పసరువైద్యాలతో కాలం వెళ్లబుచ్చవచ్చు. చదువు లేకపోయినా బతకొచ్చు. విద్యుత్ లేకపోయినా, దీపం లేకపోయినా బతకొచ్చు. పరిశ్రమలు, రకరకాల వస్తువులు లేకపోయినా బతకొచ్చు. పుస్తకాలు, సాహిత్యం, సంగీతం, కళలు లేకపోయినా బతకొచ్చు. ఇలాంటిదే బతుకైతే ఆధునిక మానవులకి, ఆదిమానవులకి తేడా వుండదు. జంతుజాలంలో ఒకరుగా బతకొచ్చు. ఇది బతుకు కాదు. అలా జీవించకూడదు. మనం పైకి, ఇంకా పైకి ఎదగాలి – ఎదిగే అవకాశాలను పెంచుకోవాలి. మరింత సుఖంగా, మరింత ఆనందంగా జీవించాలి. అలా ఎదిగే అవకాశాల కోసం, పరిపూర్ణమైన జీవనాన్ని పొందడానికే సురాజ్య ఉద్యమం.



**2. ప్రజలు గ్రామాలలో, పట్టణాలలో నివసిస్తున్నారు. ఇవి నివాసయోగ్యంగా వుండాలి.**

పాఠశాల చదువు, ప్రాథమిక ఆరోగ్యం, సంక్షేమపథకాల అమలుతోపాటు అందరికీ గృహవసతి, శుద్ధి చేసిన మంచినీరు, మరుగుదొడ్లు, మురుగుపోయే ఏర్పాట్లు, రోడ్లు, లైట్లు, రవాణా సదుపాయాలు, కోతలు లేని విద్యుత్తు వగైరాలు లేకపోతే జీవనం దుర్భరం అవుతుంది. కాని మనకి అవసరాలు ఒకచోట, పాలన మరొక చోట వున్నది.

మనం నివసించే చోట వున్న సమస్యలకి అక్కడే తక్షణ పరిష్కారాలు వుండాలి. ఇది జరగాలంటే పాలన ఢిల్లీ నుండి, హైదరాబాదు నుండి గ్రామాలకు పట్టణాలకు బదిలీ కావాలి. పంచాయితీలు, మున్సిపాలిటీలు స్థానిక ప్రభుత్వాలు కావాలి. ప్రజల సొమ్ము వారి అసవరాల కోసం, వారి కళ్లముందు ఖర్చు జరిగే ఏర్పాటు జరగాలి. ఈ స్థానిక ప్రభుత్వాలకు అధికారాలు, నిధులు, సిబ్బందిని బదలాయించాలి. గ్రామస్వరాజ్యం లేకుండా పూర్ణస్వరాజ్యం కాదని గాంధీజీ అన్నారు. ప్రస్తుత కేంద్రీకృతపాలనని మనం వదిలించుకోవాలి. స్థానిక స్వపరిపాలన సాధించాలి. అందుకే సురాజ్య ఉద్యమం.

**3. హక్కుగా ప్రభుత్వ సేవలు**

ప్రభుత్వం కార్యాలయాలు ప్రజల పన్నుల సొమ్ముతో నడుస్తున్నాయి. అందుచేత పాలనా సంస్థలు ప్రజలకు జవాబుదారీగా వుండాలి. ప్రజలకు హక్కుగా సేవలు అందాలి. అవినీతి లేకుండా, సకాలంలో అందాలి. ఇలాంటి సేవల కోసం ఆఫీసుల చుట్టూ తిరగడం, బ్రోకర్లను ఆశ్రయించడం, రాజకీయ సిఫారసులు చేయించడం, లంచాలు ఇవ్వడం వగైరాలతో నిమిత్తం లేకుండా చెయ్యాలి.

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో వారు అందించే సేవలకు సిటిజన్స్ ఛార్టర్లు ప్రకటించాలి. నిర్దిష్టమైన గడువు వుండాలి. గడువు మీరితే జరిమానాలు, పరిహారాలు ఇచ్చే ఏర్పాటు వుండాలి. వీటి అమలుకు బాధ్యత వహించే నిర్దిష్టమైన ఏర్పాటు వుండాలి. తుది అప్పీలు చేసుకోడానికి స్వతంత్ర ప్రతిపత్తి గల అంబుడ్స్‌మన్ వ్యవస్థ వుండాలి.

ప్రస్తుతం రాష్ట్రంలో సిటిజన్స్ ఛార్టర్లు, బోర్డులు తప్ప అమలు చేసే ఏర్పాటు లేదు. వీటిని హక్కుగా పొందడానికి చట్టబద్ధత లేదు. దేశంలో 14 రాష్ట్రాలలో సేవలు పొందే హక్కుని చట్టబద్ధం చేశారు. మనరాష్ట్ర ప్రభుత్వం చట్టం చెయ్యడానికి బదులు "ఈసేవ" "మీ సేవ" పేరుతో తప్పించుకోవాలని చూస్తున్నది. పౌరసేవలు హక్కుగా పొందే చట్టం వచ్చితీరాలి. ఈ చట్టాన్ని సాధించడం సుపరిపాలనలో ఒక ముందడుగు అవుతుంది.

**4. పాలనలో అవినీతిని తొలగించడం**

ప్రజాప్రతినిధులలో, పాలనాధికారుల్లో అవినీతి పెచ్చరిల్లుతున్నది. ప్రస్తుతం మన రాష్ట్రం అవినీతిలో అగ్రస్థానంలో వుంది. ఈ అవినీతి అభివృద్ధికి ఆటంకంగా మారింది. ప్రాజెక్టులు, రోడ్లు, నిర్మాణాలు, ప్రభుత్వ పథకాలు అన్నింటా అవినీతి తాండవిస్తున్నది. మరోపక్క అధికారాన్ని అడ్డంపెట్టుకుని భూకబ్జాలు, గనులు, సహజవనరుల దోపిడీ సాగిపోతున్నది. ఇలా ప్రజల సొమ్మును కొల్లగొట్టి, సహజసంపదను లూటీ చేసి నెలల్లో, సంవత్సరాల్లో వందల వేలకోట్లు దోచుకుంటున్నారు. అందరి అభివృద్ధికీ, ఎదిగే అవకాశాలకు ఈ తరహా అవినీతి అవరోధం అయింది.

ఇలాంటి అవినీతిపరుల భరతం పట్టే వ్యవస్థను మనం సాధించుకోవాలి. ప్రస్తుతం మనకి లోకాయుక్త ఉపలోకాయుక్తలు వ్యవస్థ వున్నప్పటికీ అది అవినీతిని నిరోధించే అంకుశంగా లేదు.



అవినీతి ఆరోపణలు, అభియోగాలపై తనంతట తానుగా ప్రాథమిక విచారణ జరిపే అధికారం, స్వతంత్రప్రతిపత్తి గల నేర పరిశోధన విభాగం, కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు, స్వతంత్ర ప్రతిపత్తి గల ప్రాసిక్యూషన్ ఏర్పాటు అక్రమ ఆస్తులు జప్తు చేసే అధికారం... ఇలా కోరలు గల కొత్త లోకాయక్త చట్టాన్ని రాష్ట్రంలో సాధించాలి. అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాలి. ఎంతటివారినైనా శిక్షించే ఏర్పాటు జరగాలి. ఇది రాష్ట్రంలో సుపరిపాలనకు మరోమెట్టు అవుతుంది.

**5. స్వాహారాజ్యం అంతం కోసం...**

రాష్ట్రంలో సుపరిపాలన లేకపోవడానికి అసలు కారణాలు సంప్రదాయ పార్టీల రాజకీయంలో, ఆ పార్టీల పనితీరులో, మన ఎన్నికల వ్యవస్థలో వున్నాయి.

ఒక్క ఓటు మెజారిటీతో గెలుపు సాధించే ఎన్నికల వ్యవస్థను (ఎఫ్.పి.టి.పి) మనం ఎంచుకున్నాం. స్థానికంగా గెలుపు సాధించడానికి ఎన్నికల్లో కోట్లు గుమ్మ రించడం, మద్యం పారించడం, ఓటుబ్యాంకు రాజకీయాలు అనుసరించడం అన్నీ ఈ ఎన్నికల వ్యవస్థ నుండి ఉత్పన్నమైనవే. ఎన్నికల్లో కోట్లు ఖర్చుపెట్టిన తర్వాత తిరిగి కోట్లు సంపాదించడమే రాజకీయ లక్ష్యం అయింది. అవినీతి పునాది మీదే ఎన్నికల వ్యవస్థ, రాజకీయ పక్షాలు, ప్రజా ప్రతినిధులు వ్యవహరించాల్సిన విషవలయాన్ని సృష్టించారు. ఈ విషవలయం సృష్టికి వారు ఎంత బాధ్యులో వారే అంత బాధితులు కూడా. ఈ విషవలయం నుండి బయటపడే మార్గాలు అన్వేషించకుండా అందులోనే సంప్రదాయ పార్టీలు పోటీపడుతున్నాయి.

దామాషా పద్ధతి ఎన్నికల వ్యవస్థ తప్ప దీనికి పరిష్కారం మరొకటి లేదు. చిల్లర సంస్కరణలకు బదులు కొత్త ఎన్నికల వ్యవస్థను తెచ్చుకోవాలి. ఈ పద్ధతి నిజాయితీ రాజకీయాన్ని పెంచుతుంది. డబ్బు ప్రభావాన్ని తగ్గిస్తుంది. ప్రతి ఓటుకీ విలువనీ, ప్రాతినిధ్యాన్ని కల్పిస్తుంది.

ఇక రాజకీయ పార్టీలు పూర్తిగా వ్యక్తుల చుట్టూ, కుటుంబాల చుట్టూ, వారసత్వాల చుట్టూ తిరిగే వ్యవస్థలుగా మారాయి. పార్టీలు వీరికి కేవలం అధికార సాధనాలు తప్ప ప్రజల ఆకాంక్షల్ని పెంచి, సమాజహితం కోసం పోరాడే సాధనాలు కాకుండా పోయాయి. విధానాల చుట్టూ సాగాల్సిన సంఘర్షణ వ్యక్తుల చుట్టూ తిరుగుతున్నది. ఈ పార్టీలు ఇలా మారడానికి పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లోపించడం దోహదం చేసింది. పార్టీలో సభ్యుల సాధికారతను లేకుండా చేశారు. అభ్యర్థుల ఎంపికలో పాత్రధారుల్ని లేకుండా చేశారు. పార్టీలు స్వప్రయోజన సాధనాలుగా ఉన్నంతకాలం ఇలాంటి రాజకీయమే నడుస్తుంది. రాజకీయ పార్టీలలో అంతర్గత ప్రజాస్వామ్యాన్ని, సభ్యుల సాధికారతను, జమాఖర్చులలో పారదర్శకతలను పెంపొందించడానికి " పార్టీల చట్టం" తప్పనిసరి. ప్రజలు ఏ సంఘం పెట్టుకోవాలన్నా వాటికి చట్టాలున్నాయి. యువజన సంఘం పెట్టుకోడానికి సొసైటీల చట్టం, కో ఆపరేటివ్‌లు పెట్టుకోడానికి సహకార చట్టం, కార్మిక సంఘాలు పెట్టుకోడానికి ట్రేడ్ యూనియన్ చట్టం ఇలా అన్ని రంగాలకీ చట్టాలున్నాయి. కాని చట్ట సభలకు ప్రతినిధుల్ని పంపించే పార్టీలకు మాత్రం చట్టం లేకపోవడం కంటే వింత మరొకటి వుండదు. అలాంటి చట్టం సంప్రదాయ పార్టీల పనితీరును మారుస్తుంది. ప్రయివేటు ఎస్టేట్లుగా వున్న పార్టీలను సమాజహితం కోసం పోరాడే సాధనాలుగా మారుస్తుంది.

ఇవన్నీ సాధిస్తే సుపరిపాలన వస్తుంది. సురాజ్యం వైపు అడుగులు పడతాయి. ఇది ప్రజల కోసం ప్రజలు నిర్వహించుకునే ఉద్యమం కావాలి. మన తలరాతల్ని మనమే తిరగరాసుకోవాలి. ఈ రాజకీయాన్ని మార్చాలి. సమాజహితం కోసం పోరాడే కొత్త రాజకీయాన్ని, సాధించుకోవాలి. అప్పుడే సుపరిపాలన – అప్పుడే సురాజ్యం. ◆



*Best Compliments*

Ph. 9848124284
9948476489

# అన్నపూర్ణ ఫైర్ వర్క్స్

## హోల్‌సేల్ ఫైర్ వర్క్స్ డీలర్స్

**మావద్ద అన్ని వేళలా దీపావళి మందులు అమ్మబడును**

అయ్యప్పస్వామి గుడి ఎదురు, NH-5 ఒంగోలు బ్రిడ్జి దగ్గర,
చిలకలూరిపేట, గుంటూరు జిల్లా. (ఆం.ప్ర)







### సుపరిపాలనకోసం... అందరికీ ఎదిగే అవకాశాల కోసం....

# 'సురాజ్య' ఉద్యమ నగార మోగింది

పాలకుల కాళ్లుమొక్కే స్థితి నుంచి బైటపడి ప్రజలు తమ కాళ్ల మీద తాము నిలబడి తలెత్తుకుని బతికే సుపరిపాలనకు, మంచి రాజకీయానికి కావలసిన వ్యవస్థల్ని నిర్మించేందుకు ప్రజాస్వామ్య సంస్కరణల పీఠం, లోక్‌సత్తా ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా ఆగస్టు **9, 2012**న 'సురాజ్య' ఉద్యమ నగారా మోగింది. "ప్రభుత్వ సేవలను పౌరులకు ఒక హక్కుగా అందించటం, రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ బలమైన అవినీతి నిరోధక వ్యవస్థల్ని ఏర్పాటు చేయటం, స్థానిక ప్రభుత్వాల సాధికారతతో జనంచేతికి అధికారాన్నివ్వటం, సమర్థులైన నిజాయతీపరులు రాజకీయాలలోకి వచ్చేలా మౌలికమైన ఎన్నికల, రాజకీయ సంస్కరణలు తేవటం కోసం పటిష్ఠ సంస్థాగత ఏర్పాట్లు చేయటం" అనే నాలుగు నిర్దిష్ట అంశాల ఎజెండాతో ఓ చారిత్రక అవసరంగా క్విట్‌ఇండియా డే న మొదలైన సురాజ్య ఉద్యమం తొలిదశ అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం డిసెంబర్ **9**వరకూ జరుగుతుంది. ఉద్యమ ప్రారంభం రోజు ఆగస్టు **9** ఉదయం **10**గంటలకు లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ నేతృత్వంలో హైదరాబాద్ ఫ్యాప్సీహాల్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో న్యాయ, రాజ్యాంగ కోవిదులు, అవినీతి నిరోధక సంస్థలు, ఉద్యమసంస్థలు, మీడియాలోని విశేష అనుభవజ్ఞులు, పౌరప్రముఖులతోపాటు సీపీఎం, సీపీఐ, బీజేపీ, తెలుగుదేశం, తెలంగాణ రాష్ట్రసమితి (టీఆర్ఎస్), వైకాపా తదితర పార్టీల నేతలు కూడా ప్రారంభ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొని తమ మద్దతు ప్రకటించారు. అదేరోజు సాయంత్రం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కిక్కిరిసిన జనసందోహం మధ్య జరిగిన సురాజ్య బహిరంగసభలో ప్రముఖ సినీదర్శకుడు ఎస్.ఎస్ రాజమౌళి, ఎమ్మెల్సీ డా॥ కె. నాగేశ్వర్, పాత్రికేయ ప్రముఖులు కె. రామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఆగస్టు - సెప్టెంబర్ నెలలో సన్నాహక సమావేశాలు, కార్యక్రమాలతో ప్రతిసంస్థనూ, పౌరసమాజాన్ని భాగస్వాముల్ని చేసి, ఆ తర్వాత

**అక్టోబర్ 2 నుంచి అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం డిసెంబర్ 9లోపు కోటిమంది ప్రజలను చేరాలని లక్ష్యంగా తొలిదశ సురాజ్యఉద్యమం సాగుతోంది. ఆంధ్రప్రదేశ్‌తో మొదలుపెట్టి కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఢిల్లీలో కూడా సురాజ్య ఉద్యమాన్ని విస్తరించనున్నారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా సురాజ్య ఉద్యమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లి, ప్రతి గుండెనూ తట్టి, ప్రతి భారతీయుడినీ, ముఖ్యంగా యువతని ఇందులో భాగస్వాముల్ని చేసి, ప్రజల డిమాండ్‌గా మార్చి, పుట్టుకతో వివక్ష లేకుండా అందరికీ ఎదిగే అవకాశాలున్న భారతదేశాన్ని నిర్మించటమే ఈ ఉద్యమ కార్యాచరణ.**

**ఆగస్టు 9,2012న బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఎంతో ఉత్తేజభరితంగా జరిగిన సురాజ్య బహిరంగసభ విశేషాలు ముందుగా....**

**సురాజ్యానికి సమయం వచ్చింది : జేపీ**

ఒక ఉద్యమనిర్మాతకి ఆ ఉద్యమంపై అందరూ మాట్లాడాక ప్రత్యేకించి చెప్పేందుకు ఏమీ మిగలకపోతే, ఆ భావజాలం అద్భుతంగా సమాజంలోకి వెళ్లినట్టని, అలాంటి అరుదైన సందర్భంలో కలిగే అనిర్వచనీయమైన ఆనందం తనకిప్పుడు కలుగుతోందని అంటూ లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ తన సురాజ్య ప్రసంగాన్ని ప్రారంభించారు. పేరు తనకు రాకపోయినా దేశం కోసం లోక్‌సత్తా అనేక చిరస్మరణీయ ఫలితాలను సాధించిందన్నారు. అవినీతిపరులు దిగ్భ్రాంతికర స్థాయి విజయాలు సాధిస్తూ వ్యవస్థలో నిరాశను నింపుతున్న ఈ తరుణంలో ఆ నిరాశానిస్పృహల్ని పారదోలటానికి తాము సాధించిన కొన్ని విజయాలనైనా గుర్తుచేసుకోవటం, ప్రజలకు తెలియచెప్పటం లోక్‌సత్తా కార్యకర్తలకు అవసరమన్నారు.

1998లో పెట్రోల్ తూనికలలో అవకతవకల్ని సరిచేసేందుకు లోక్‌సత్తా అవగాహనతో, చిత్తశుద్ధితో చేసిన ఒక చిన్నప్రయత్నం వల్ల దేశవ్యాప్తంగా 85శాతం తూనికల అవకతవకలు సరయ్యాయన్నారు. దీనివల్ల ఈ పదిహేనేళ్లలో ప్రజలకు సుమారు రూ.2లక్షల కోట్ల మేర ప్రయోజనం చేకూరిందన్నారు. అలాగే ఓటర్ల జాబితా ప్రక్షాళన, నిజాయతీ రాజకీయాలకు ఇచ్చే విరాళాలకు పన్ను మినహాయింపు, పార్టీ ఫిరాయింపుల కట్టడి చట్టం, సమాచార హక్కు చట్టం, స్థానిక న్యాయాలయాల చట్టం, జాతీయ ఆరోగ్య మిషన్, సహకార సంస్థల బలోపేత చట్టం, మంత్రివర్గసభ్యుల సంఖ్యను పరిమితం చేసేందుకు 91వ రాజ్యాంగసవరణ వంటివి లోక్‌సత్తా కృషితోనే జరిగాయన్నారు. అధికారాలను వికేంద్రీకరించి స్థానిక ప్రభుత్వాలకు అధికారాలు, నిధులు ఇవ్వాలని 1కోటీ 8లక్షల మందితో లోక్‌సత్తా చేసిన సంతకాల సేకరణ దేశచరిత్రలోనే అపూర్వమన్నారు. విద్య, ఆరోగ్యం, స్థానిక ప్రభుత్వాలకు సాధికారత వంటి మౌలిక అంశాలు కేవలం లోక్‌సత్తా వల్లే రాజకీయ ఎజెండాగా మారాయన్నారు. ప్రభుత్వ సేవలను పౌరులకు ఒక హక్కుగా అందించేందుకు, న్యాయవ్యవస్థను సురక్షితం చేసేందుకు లోక్‌సత్తా చేస్తున్న నిరంతర కృషి త్వరలో చట్టాలరూపంలో రాబోతోందన్నారు. స్థానిక సంస్థలకు తమ ఇష్టమొచ్చినట్టుకాకుండా రాష్ట్రాలు విధిగా అధికారాల్ని, నిధుల్ని కేటాయించేలా రాజ్యాంగసవరణ చేయటం కోసం చేస్తున్న ప్రయత్నం ఒక కొలిక్కివస్తోందన్నారు.

ఇలా పైకి ప్రస్ఫుటంగా కనిపించేలా లోక్‌సత్తా సాధించిన కొన్ని విజయాలను వివరించిన అనంతరం, తాజాగా చేపడుతున్న సురాజ్య ఉద్యమ ఎజెండాను జేపీ స్థూలంగా వివరించారు.

ఈవేళ మనదేశం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో వస్తున్న అవరోధాలపై నిరాశ అక్కర్లేదని, సంకల్పం ఉంటే అవినీతిని నిర్మూలించవచ్చని, అధికారాన్ని వికేంద్రీకరించి జనం చేతికి ఇవ్వవచ్చని, పౌరసేవల్ని ఒక హక్కుగా అందించవచ్చని, ఎన్నికల, రాజకీయ సంస్కరణల్ని తీసుకురావచ్చని... ఈ నాలుగింటినీ ఖచ్చితంగా సాధించుకునే సమయం ఆసన్నమైందని అన్నారు. వీటిని సాధించాక ఇక ఉద్యమాల పర్వాన్ని ఆపి నిఘాపర్వం మొదలుపెడతామన్నారు. అసలు వ్యవస్థలే సక్రమంగా లేకుండా నిఘా పెట్టటం వల్ల ఫలితముండదన్నారు.

మహాకవి గురజాడ అప్పారావు 1890లలో తాను రాసిన కన్యాశుల్కంలో బండినడిపే వ్యక్తి చేత చెప్పించిన మాటల్ని జేపీ ఈ సందర్భంగా ఉటంకిస్తూ... దేశానికి స్వాతంత్ర్యం వచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇక్కడున్న మన హెడ్‌కానిస్టేబుల్‌కి ట్రాన్స్‌ఫర్ అవుతుందా? అని బండినడిపే వ్యక్తి అంటాడని, ఆ వ్యక్తి ప్రశ్నకి సమాధానమే స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయ్యాక

లోక్‌సత్తా చేపడుతున్న సురాజ్య ఉద్యమమని పేర్కొన్నారు. సురాజ్యం లేకపోతే స్వరాజ్యం స్వాహారాజ్యం అయితీరుతుందన్నారు. అవినీతి+సంక్షేమం= అధికారం అనే గొప్ప ఈక్వేషన్‌ని ఇటీవల మనరాష్ట్రంలో తయారుచేసి పెద్దవిజయం సాధించటం చూస్తున్నామన్నారు. మనరాష్ట్రంలో మొదలైన ఈ ఫార్ములాని ఇప్పుడు దేశవ్యాప్తంగా అనుకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కీలకతరుణంలో కాళ్లుమొక్కే స్థాయి నుంచి తమ కాళ్ల మీద నిలబడి బతికే స్థాయికొచ్చేలా ప్రజల ఆకాంక్షల్ని ఎలా పెంచాలి? వారిని ఆత్మన్యూనత నుంచి ఎలా బైటపడేయాలి? అనేదే కీలకమన్నారు. ప్రజల ఆకాంక్షల్ని పెంచేందుకే, వారి ఆకాంక్షల్ని నెరవేర్చేలా వ్యవస్థల్ని నిర్మించేందుకే సురాజ్య ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. కులం, మతం, భాష, ప్రాంతం తదితర ఎటువంటి వివక్షలూ లేకుండా తలెత్తుకుని బతకటం నా జన్మహక్కు అని ప్రతి పౌరుడూ ధీమాగా భావించాలన్నారు.

రాజకీయాలలో వున్నవారంతా చెడ్డవాళ్లని, బైటవున్నవాళ్లంతా గొప్పవాళ్లని ముద్రవేయటం సరికాదన్నారు. ఈ ధోరణి వల్ల మన స్వోత్కర్ష పెరగటం తప్ప దేశానికి ప్రయోజనం ఉండదని జేపీ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడే సుపరిపాలనకు కావలసిన వ్యవస్థీకృత ఏర్పాట్లకు తగిన ప్రయత్నం చేయకుండా, ఉన్నవ్యవస్థ నుంచే మార్పు దానంతటది వస్తుందనే భావనతో నిర్మాణం చేశారన్నారు. ఓటు అంటే ఏమిటో తెలియకపోవటం వల్ల ఎమ్మెల్యే, ఎంపీలకు ఓట్లు వేశాం కాబట్టి వీధి దీపం వెలగకపోవటం, తాగునీరు రాకపోవటం దగ్గర్నుంచి ప్రతి పనికీ వారే బాధ్యులనే ధోరణి పెరిగిందన్నారు. స్థానికంగా జరగాల్సిన పనులు ఇక్కడే ఎందుకు జరగటంలేదు, పైస్థాయి వరకూ ఎందుకు వెళ్లాల్సి వస్తోందనే ఆలోచన లేకుండాపోయిందన్నారు. తమ కుటుంబాన్ని, సొంతపనుల్ని పట్టించుకునే అవకాశం కూడా లేకుండా పడుతున్న ఈ ఒత్తిడి వల్ల నిజాయతీపరులు రాజకీయాల నుంచి పారిపోయారని, మిగిలినవారు అవినీతికి పాల్పడటం మొదలుపెట్టారని అన్నారు. నిజాయతీగా ఉండే అవకాశం రాజకీయాలలో లేకుండా చేసి రాజకీయాలలో వున్నవారిని నిందిస్తూ ఒడ్డునుంచి గడ్డలు వేయటం వల్ల ఫలితం లేదన్నారు.

1950లలోనే ఓటు కొనేందుకు, ఓటర్లను పోలింగ్‌బూత్‌కి రప్పించేందుకు డబ్బులు, ప్రలోభాలు ఇచ్చారని జేపీ గుర్తుచేశారు. ఆంధ్రరాష్ట్రంలో అవినీతి రాజకీయాలు మొదలయ్యాయని 1948, జనవరి 11,12 తేదీలలో ప్రార్థనా సమావేశాల సమయంలో స్వయంగా గాంధీ తనకు కొండా వెంకటప్పయ్య పంతులు వంటి వ్యక్తుల నుంచి వచ్చిన లేఖలను చూపించి చెప్పారని అన్నారు. అవినీతిని సర్వసాధారణమన్నట్టు చేసి, దాని మీద ప్రజలు తిరగబడకుండా తమకు ఓటుబ్యాంకులుగా కొనసాగించేందుకు వీలుగా వారిని బిచ్చగాళ్లుగా చేసే ఎజెండాను సాంప్రదాయ పార్టీలు అమలు చేస్తూవస్తున్నాయన్నారు. మారాజు తింటే తిన్నాడు మాకు నెలకింతని పింఛను, వడ్డీ, రుణాలు మాఫీ చేస్తున్నాడు అని ప్రజలు ఒంగి సలాములు చేసే పరిస్థితి



హైదరాబాద్‌లో సురాజ్యం బహిరంగసభ

కల్పించారన్నారు.అదీ చాలకపోతే కులం, మతం, ప్రాంతం, భాష,వర్గం పేరుతో ప్రజల్ని చీలుస్తున్నారన్నారు. డబ్బు, తాయిలాలు, విభజన ఈ మూడూ దేశరాజకీయాలను శాసిస్తూ ప్రజల్ని బిచ్చగాళ్లలా, స్వరాజ్యంలోనే ద్వితీయశ్రేణి పౌరులుగా, పరాయివారుగా తయారుచేశాయన్నారు. ఈ పరిస్థితి మారి ప్రజలు తలెత్తుకు బతకటం అవసరమని, అది పూర్తిగా సాధ్యమని, అందుకోసం ముందుగా వాస్తవాల్ని, పరిష్కారాల్ని అర్థం చేసుకోవాలని అన్నారు. అంత సుదీర్ఘకాలం నుంచి వున్న అవినీతిని నిరోధించి అందరికీ ఎదిగే అవకాశాలను కల్పించేందుకు కనీసం ఇప్పటికైనా నిర్దిష్టమైన ఏర్పాట్లు అవసరమన్నారు.

తమ ఊరిలో, పట్టణంలో, వార్డులో ఉన్న వనరుల్ని మన అభివృద్ధికోసం, మన బిడ్డల భవిష్యత్తు కోసం ఖర్చుచేసేందుకు ప్రజలు పాలనలో భాగస్వాములవ్వాలని జేపీ పిలుపునిచ్చారు. ఇప్పటివరకూ పాలకులు ఏది చివర రావాలో ఆ పథకాల్ని మొదట అమలుచేస్తున్నారని, ఏది మొదటచేయాలో అది చివర చేస్తున్నారని అన్నారు. దీనివల్ల నేతలకి, వారి కుటుంబాలకు తరతరాలకు సరిపడా సంపద లభిస్తుండగా, ప్రజలు శాశ్వత బీదలుగా కొనసాగుతున్నారన్నారు. దీన్ని పూర్తిగా మార్చి అధికారాన్ని జనం చేతికి తీసుకెళ్లటానికి, అవినీతిని అంతం చేయటానికి, ప్రజలకు రోజువారీ సేవలు వెంటనే ఎక్కడికక్కడ అందించటానికి, రాజకీయాలలోకి సమర్థులు, నిజాయతీపరులు వచ్చి నెగ్గేందుకు వీలుగా ఎన్నికల సంస్కరణలు తేవటానికి సురాజ్య ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. దామాషా ఎన్నికల పద్ధతి అన్నిదేశాలలో అవసరం లేకపోయినా, భారతీయ పరిస్థితులకు మాత్రం మేలుచేస్తుందన్నారు.

సురాజ్య ఉద్యమం ప్రతిపాదించిన ఈ నాలుగు మార్పులకీ సరైన సమయం ఇప్పుడు వచ్చిందని, ఒక పదునైన భావానికి సమయం వచ్చినప్పుడు మోహరించిన సైనికశ్రేణులు కూడా ఆపలేవని జేపీ ఉద్ఘాటించారు. సురాజ్య ఉద్యమం ఒక రాజ్యాంగలక్ష్యమని, పార్టీలకతీతంగా అందరూ కలిసిరావాలన్నారు. ప్రతి గడపనూ, ప్రతి తలుపునూ తడదాం. ప్రతి గుండెఘోషనూ విందాం. అందరిలో ఆలోచనను పెంచి వారి జీవితాలలో మార్పు కోసం చేస్తున్న సురాజ్య పోరాటంలో భాగస్వాముల్ని చేద్దాం అని పిలుపునిచ్చారు. సురాజ్య ఉద్యమం ఒక చారిత్రక అవసరమని, ఇది ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే పరిమితంకాదని, ఇక్కడ్నుంచి కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఢిల్లీలో కూడా అక్కడి పరిస్థితులకనుగుణంగా చేపడతామని, ముఖ్యంగా యువతని ఇందులో భాగస్వాముల్ని చేస్తామని జయప్రకాష్ నారాయణ్ ప్రకటించారు.



**సురాజ్యపై మీ మెదళ్లకు పోటీ**
**సినీదర్శకుడు ఎస్.ఎస్ రాజమౌళి**

నా భారతదేశం నెంబర్‌వన్‌గా ఉండాలి, అలా మనదేశం నెంబర్‌వన్ కావటానికి ఏం చేయాలో తెలిసిన వ్యక్తి డా॥ జేపీ... ఇవి రెండే తనకు తెలిసిన విషయాలని ప్రముఖ సినీదర్శకుడు ఎస్.ఎస్ రాజమౌళి అన్నారు. పూర్వం దొంగతనం, అవినీతి చేస్తే సిగ్గుపడేవారని, ఇప్పుడు బరితెగించి తిరుగుతున్నారని అన్నారు. "చిన్న అవినీతికి పాల్పడ్డవారిని మాత్రమే దొంగలుగా, పెద్దఅవినీతికి పాల్పడినవారిని హీరోలుగా భావించే ధోరణి సమాజంలో పెరుగుతుంటే భయమేస్తోంది. కానీ నేను ఆశావాదిని. అవినీతిపై తిరగబడేవారు కూడా చాలామందే ఉండబట్టే అన్నా హజారే ఉద్యమం విజయవంతమైంది. అలాగే సురాజ్య ఉద్యమం కూడా విజయవంతమవుతుందని ఆశిస్తున్నా. సినిమా కథలు, స్క్రిప్టులు, పాటలు వంటివి చూడమని చాలామంది నా వద్దకు వస్తుంటారు. కానీ నాకు సమయం లభించదు. సురాజ్య ఉద్యమ నేపథ్యంలో అటువంటి ఔత్సాహికులకు మంచి అవకాశం లభిస్తోంది. షార్ట్‌ఫిల్మ్‌లు, యాడ్ ఫిల్మ్‌లు, స్కిట్‌లు, నాటికలు, పాటలు, వ్యాసరచన, నినాదాలు, ఎస్.ఎం.ఎస్ మెస్సేజ్‌లు, కార్టూన్లు, జోక్‌లు ఇలా 11 అంశాలలో పోటీలు జరుగుతాయి. మీ సృజనాత్మకతనంతా జోడించి తయారుచేయండి. అయితే అవి సురాజ్య సబ్జెక్ట్ మీదే అయ్యుండాలి. వాటిని నేనే స్వయంగా చూస్తాను. తగిన బహుమతులు, ప్రోత్సాహకాలు కూడా అందిస్తాం. క్రియేటివ్ శక్తి కలిగినవారు ఊరకంగా సురాజ్య ఉద్యమంలో భాగస్వాములు కండి. మీ రచనల్ని పంపేందుకు, ఇతర వివరాలకు 'సురాజ్యం.డాట్‌ఇన్' వెబ్‌సైట్‌ను చూడండి" అని విజ్ఞప్తి చేశారు.

**సురాజ్యంపై ప్రతి ఇంట్లో చర్చ : కె.రామచంద్రమూర్తి**

ప్రముఖ జర్నలిస్ట్ హెచ్ఎంటీవీ, ది హన్స్ ఇండియా చీఫ్ఎడిటర్ కె. రామచంద్రమూర్తి మాట్లాడుతూ... అవినీతి, అసమర్థ పాలన పట్ల ప్రజలలో తీవ్ర ఆగ్రహావేశాలు నెలకొన్నాయని, వాటిని ఉద్యమరూపంలోకి మలచటమే ఈవేళ మనముందున్న సవాలని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా నాయకత్వం వహించగల విలక్షణత, విలువలు, ప్రామాణికత గల నేత డా॥ జేపీ ఒక్కరేనన్నారు. అవినీతి అనేది ఎన్నికలలో ఒక అంశమే కాదు అని చర్చలలో మేధావులు, మీడియా విశ్లేషకులు భావించటాన్ని తాను అంగీకరించనన్నారు. దేశాన్ని కొల్లగొడుతుంటే అది కాకుండా మరేది ఇష్యూ అవుతుంది అని ప్రశ్నించారు. అన్నా హజారాలాంటి వ్యక్తి కూడా రాజకీయాలను బాగు చేయటానికి రాజకీయాలే మార్గమని భావిస్తున్నారని, అయితే డబ్బు, మద్యం, ప్రలోభాలు, కులం,మతం, ప్రాంతం, వర్గం వంటి ప్రభావాల మధ్య అన్నా హజారే బృందం ఎలా గెలుస్తుంది అని ఆలోచించే స్థాయిలోనే మన సమాజం ఉందని అన్నారు.

ఈ వ్యవస్థను మార్చే పరిష్కారాల మీద ప్రతి ఇంట్లో చర్చ జరగాలని, ప్రతి కుటుంబం నుంచి సురాజ్య ఉద్యమం మొదలవ్వాలని కోరారు.



**ప్రత్యామ్నాయం కోసం ప్రజలు అన్వేషణ**

**ఎమ్మెల్సీ డా॥ నాగేశ్వర్**

రాజకీయ, పాలనారంగాలలో సంస్కరణల కోసం చేస్తున్న సురాజ్య ఉద్యమం తక్షణావసరమన్నారు. ఎమ్మెల్సీ కుమార్తెగా చెప్పుకోవటానికి తన బిడ్డ కూడా నామోషీగా ఫీలవుతోందని, రాజకీయాల్ని ఇంత చిన్నచూపు చూస్తున్న కాలమిది అని ఎమ్మెల్సీ డా॥ కె. నాగేశ్వర్ అన్నారు. అయితే ప్రజలంతా అలాగే ఉన్నారని, అవినీతిని పట్టించుకోవటంలేదని అనుకోవాల్సిన పన్లేదని, మార్పు కోసం, ప్రత్యామ్నాయం కోసం అన్వేషణ చేస్తున్నారని అన్నారు. ఆ అన్వేషణను ఆతృతగా మార్చటానికి సరైన నాయకత్వం మార్గదర్శకత్వం అవసరమన్నారు. రైల్వే టికెట్ల రిజర్వేషన్‌లో, టెలిఫోన్‌ల మంజూరులో ఒకప్పుడున్న అవినీతి ఈవేళ మటుమాయమైనట్టే అన్నిచోట్లా అవినీతిని అంతం చేయవచ్చనే విశ్వాసం ప్రజలలో కలిగిస్తే అవినీతికి వారు పాతరేస్తారన్నారు.

ముఖ్యంగా యువతలో ఈ విశ్వాసం, ప్రేరణ కావాలన్నారు. మనదేశంలో ఒక సామాన్యుడు, బక్కపల్చని వ్యక్తి పోలీసుల వద్దకు వెళ్లేందుకు భయపడతాడని, నక్సలైట్ల వద్దకు వెళ్లేందుకు మొగ్గుచూపుతాడని... అదే బాగా డబ్బున్న వ్యక్తి నక్సలైట్ల వద్దకు వెళ్లేందుకు భయపడతాడని, పోలీసుల వద్దకు వెంటనే వెళ్లగలుగుతాడని, మనం ఎలాంటి వ్యవస్థను నిర్మిస్తున్నామో ఒక్కసారి లోతుగా సమీక్షించుకోవాలని అన్నారు.



**ఎన్నికలే లేని స్థానిక ప్రభుత్వాలు**

**సోలిపేట రామచంద్రారెడ్డి**

స్థానిక ప్రభుత్వాల సాధికారత కోసం పోరాడుతున్న ఉద్యమకారుడు సోలిపేట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... సరైన సమయంలో, సరైన ఎజెండాతో లోక్‌సత్తా సురాజ్య ఉద్యమాన్ని మొదలుపెట్టిందన్నారు. గ్రామాలకు 29 అధికారాలను, పట్టణాలకు 18 అధికారాలను వెంటనే బదిలీచేయించి స్థానిక ప్రభుత్వాలకు అధికారాల్ని, నిధుల్ని ఇచ్చేలా ఈ ఉద్యమం ద్వారా ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్రానికి ఐదేళ్ల పాటు గవర్నర్ పాలన విధిస్తే ఎమ్మెల్యేలు ఊరుకుంటారా? మరి రాష్ట్రంలాగే సొంతపాలన కలిగిన గ్రామాలు, పట్టణాలలో ఎన్నికలను ఏళ్ల తరబడి ఎందుకు జరపటం లేదు అని ప్రశ్నించారు. సమస్యలకు మూలాల్ని, పరిష్కారాల్ని గ్రహించి ప్రజలు ఈ ఉద్యమం ద్వారా కదలాలన్నారు.

**సురాజ్య ఉద్యమం ఇప్పుడెంతో అవసరం**

**తెలకపల్లి రవి**

గనులు, స్పెక్ట్రమ్ తదితర ప్రకృతివనరులు కొందరు



వ్యక్తులకు గుత్తాధిపత్యంగా కట్టబెటట్టం, చంచల్‌గూడ జైలు అధికార కేంద్రంగా మారటం వంటి పరిణామాల నేపథ్యంలో, స్వతంత్రం కుతంత్రంగా మారి, స్వరాజ్యం 'సురా'రాజ్యంగా, 'అసుర'రాజ్యంగా మారిన ప్రస్తుత తరుణంలో సురాజ్య ఉద్యమం ఎంతో అవసరమని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, వామపక్షవాది తెలకపల్లి రవి అన్నారు.



**విశాల ప్రాతిపదికన సురాజ్య ఉద్యమం**

**డి.వి.వి.యస్. వర్మ**

**ప్రజలందరి డిమాండ్‌గా మారాలి**

లోక్‌సత్తా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి.వి.వి.ఎస్ వర్మ క్విట్ఇండియా డే ఆగస్టు 9న ఆంధ్రప్రదేశ్‌లో మొదలైన సురాజ్య ఉద్యమం తొలిదశగా అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం డిసెంబర్ 9 వరకూ జరుగుతుందని, ఈ నాలుగు నెలలపాటు రాష్ట్రవ్యాప్తంగా సురాజ్య ఉద్యమ నినాదం, లక్ష్యాలు మారుమోగాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్రకార్యనిర్వాహక అధ్యక్షుడు డి.వి.వి.ఎస్ వర్మ విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత కూడా ప్రభుత్వం మనం చేసిన డిమాండ్లన్నిటినీ నెరవేరుస్తుందని ఆశించవద్దని, చేస్తే కొన్ని చేస్తుంది కాబట్టి మళ్లీ ఉద్యమాన్ని కొనసాగించాల్సిందేనని తెలిపారు.

ఇదో దీర్ఘకాలిక ఉద్యమం. పార్టీలకతీతంగా సాగే ఉద్యమం. పార్టీలకు ఎన్నికలలో విధానాలపరమైన కొట్లాట ఉండవచ్చు. కానీ భారతదేశానికి కావలసిన వ్యవస్థలను ఇప్పటికైనా ఏర్పాటు చేయటంపై ఎవరికీ అభ్యంతరాలు, భిన్నాభిప్రాయాలు ఉండే అవకాశం లేదు. అందువల్ల విశాల ప్రాతిపదికన, అందరినీ కలుపుకుంటూ సాగేది సురాజ్య ఉద్యమం. సంకుచిత రాజకీయాలకు ఇందులో తావులేదు.

సురాజ్య ఒక సానుకూల ఉద్యమం. అవినీతి అంతం ఒక్కటే చాలదు. మనం అవినీతిరహిత పాలనతోపాటు అందరికీ ఎదిగే అవకాశాలున్న వ్యవస్థ నిర్మాణం చేసుకోవాలి. దేశంలో పరిపాలన ఉందిగానీ సుపరిపాలన లేదు. రాష్ట్రంలో అసలు పరిపాలనే లేదు. ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో మన లక్ష్యం ఇంకా పెద్దది. లక్షల కోట్లు సామాన్యుడి సంక్షేమం పేరుతో పట్టణాలలో, గ్రామాలలో ఖర్చు చేస్తున్నా, పేదరికం పోవటంలా. రైతులకపేరుతో రకరకాల సబ్సిడీలు ఇస్తున్నా రైతులకు ప్రయోజనం చేకూరటంలా. రుణాల ఊబిలో కూరుకు పోతున్నారు. యువతకు చదువు లేదు, కాస్తోకూస్తో చదువు ఉన్నవారికి మంచి ఉపాధి పొందేందుకు నైపుణ్యాలు లేవు. మనకు డబ్బులు, వనరులు, అవకాశాలకు కొదవలేదు. మనదేశంలో ఉన్నన్ని అవకాశాలు ప్రపంచంలో దాదాపు ఏ దేశంలోనూ లేవు. పాలనా దారిద్ర్యం వల్లే మనల్ని పేదరికం, అరకొర జీవితాలు వెంటాడుతున్నాయి. పాలన చేతగాని దారిద్ర్యం మన దేశాన్ని భ్రష్టుపట్టిస్తోంది. మంచి పాలనను తెచ్చుకోవాలంటే అందుకోసం రాజకీయాల్ని కూడా బాగుచేసుకోవాలి. మంచి రాజకీయాన్ని బతికించుకోవాలి. వాస్తవానికి రాజకీయం చేయాల్సిన పని ప్రతి వ్యక్తీ తన కాళ్ల మీద తాను తలెత్తుకుని నిలబడి బతికే అవకాశాల్ని నిర్మించటం. కానీ ఆ పని చేయకుండా ప్రస్తుత పాలనావ్యవస్థ కేవలం రాయితీలు ఇవ్వటాన్నే రాజకీయంగా చూపిస్తోంది. ఈ రాయితీలు ఇవ్వటం కోసమే అన్ని సాంప్రదాయ పార్టీలూ పోటీపడుతున్నాయి. రాయితీల బతుకులీడుస్తున్న ప్రజలు రాజాలా బతికేందుకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయటం.

సురాజ్యానికి మార్గాలు, అందుకు ఎలాంటి వ్యవస్థల్ని ఎలా ఏర్పాటు చేయాలి అనేది ఈ ఉద్యమం ప్రజలలోకి తీసు కెళ్తుంది. సురాజ్యం మన జన్మహక్కుగా ప్రజలు పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది" అని డి.వి.విఎస్ వర్మ వివరించారు.

**సురాజ్య ఉద్యమానికి మద్దతివ్వాలి**

**సత్యవాణి, భారతీయం సంస్థ**

భారతదేశం ఎదుర్కొంటున్న నివారించదగ్గ సమస్యలను, సంక్షోభాలను చూసి ఒక సగటు భారతీయురాలిగా, గృహిణిగా కన్నీరు కారుస్తున్న తాను... ఆధునిక వివేకానందుడు, ఆధునిక గీతాచార్యుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ ఇచ్చిన పిలుపుకి







స్పందించి సురాజ్య ఉద్యమంలోకి వచ్చానని భారతీయం సంస్థ ప్రతినిధి సత్యవాణి తెలిపారు. లోకశ్రేయస్సు కోసం జరుగుతున్న ఈ కృషిలో అన్ని పార్టీలూ, అన్నివర్గాల ప్రజలూ పాల్గొని తమవంతు తోడ్పాటును అందించాలని కోరారు.

**విద్యార్థులు, యువతలో మార్పు కోసం తపన**
**పద్మ భూపతిరాజు**

విదేశాలలో లోక్‌సత్తా భావజాల ప్రచార రాజకీయసంస్థ 'పీపుల్ ఫర్ లోక్‌సత్తా' (పీఎఫ్ఎల్)కు భారతదేశంలో సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న పద్మ భూపతిరాజు మాట్లాడుతూ... ఇప్పుడున్న వ్యవస్థ వల్లే మనమెంతో నష్టపోతున్నాం, ఈ వ్యవస్థను మార్చాలి అనే తపన అనేక కళాశాలల్లోని విద్యార్థులలో, యువతలో తాను స్వయంగా చూశానని, అమెరికా సహా అనేకదేశాలలోని భారతీయులలో కూడా ఇదే భావన బలంగా ఉందని, అందుకే పీఎఫ్ఎల్‌ను ప్రారంభించామని తెలిపారు. సురాజ్య ఉద్యమానికి ప్రవాసభారతీయులు కూడా పెద్దఎత్తున మద్దతు పలుకుతున్నారని, యువతను ఇందులో క్రియాశీలకంగా భాగస్వాములను చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

**జనానికి వారి సత్తా చాటి చెప్పాలి**
**లోక్‌సత్తా సమన్వయకర్త టి.ఎల్ నరసింహారావు**

సురాజ్య సభకు అధ్యక్షత వహించిన లోక్‌సత్తా ఉద్యమసంస్థ రాష్ట్ర సమన్వయకర్త టి.ఎల్ నరసింహారావు మాట్లాడుతూ... "1997 నుంచి లోక్‌సత్తా చేస్తున్న ఉద్యమాలకు కొనసాగింపుగా జరుగుతున్న సురాజ్య ఉద్యమం ఈవేళ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రారంభమైంది. ప్రజల నుంచి పెద్దఎత్తున స్పందన కనిపిస్తోంది. పూటకోమాట, మనిషికో మాట, ప్రాంతానికో మాట చెప్పే వ్యక్తి కాదు డా॥ జయప్రకాష్ నారాయణ్. నిజాయతీగా, నిబద్ధతతో ఆలోచించే, మాట్లాడే, పనిచేసే వ్యక్తి ఆయన. జేపీ ప్రారంభించిన అన్ని ఉద్యమాలలాగే ఈ సురాజ్య ఉద్యమం కూడా గొప్పవిజయం సాధిస్తుందనటంలో సందేహం లేదు. ప్రజాస్వామ్యంలో ప్రభువులైన ప్రజలు తమ సత్తా తెలుసుకుని తలెత్తుకుని బతికేందుకు ఈ ఉద్యమం ద్వారా ఒక శాశ్వత మార్గం ఏర్పడుతుంది" అన్నారు. ■

## కృతజ్ఞతలు

**సురాజ్యం ప్రత్యేక సంచికకు వ్యాసాలను, పాటలను, ప్రత్యేక రచనలను పంపిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ ప్రత్యేక సంచిక వెలువడడానికి తమ ప్రకటనలను ఇచ్చి సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. సమాజహితం కోసం కొత్త తరానికి కొత్త రాజకీయాన్ని అందించటం కోసం లోక్‌సత్తా టైమ్స్ చేస్తున్న ప్రయత్నానికి మీ అందరి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆశిస్తున్నాం.**

**- ఎడిటర్ , లోక్‌సత్తా టైమ్స్**

### రాజకీయ పార్టీలు, ఉద్యమసంస్థలు, న్యాయకోవిదులు, మీడియా, పురప్రముఖులతో

# హైదరాబాద్‌లో సురాజ్యం రౌండ్‌టేబుల్




***సురాజ్య బహిరంగసభకు ముందు ఆగస్టు 9 ఉదయం ఫ్యాప్సీహాల్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నేతలతోపాటు, రాజ్యాంగ, న్యాయరంగాలలో, అవినీతి నిరోధక సంస్థలలో, ఉద్యమసంస్థలలో, మీడియాలో విశేషానుభవం కలిగి ప్రభావం చూపిన ప్రముఖులు హాజరయ్యారు. సురాజ్య ఉద్యమ ఎజెండాకు తమ మద్దతు తెలుపుతూ తమ అనుభవం నుంచి కొన్ని సలహాసూచనల్ని అందించారు. క్షేత్రస్థాయిలో కూడా తమ వంతు సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఆ అభిప్రాయాలన్నిటినీ క్రోడీకరించి ఉద్యమ ఎజెండాలో భాగంగా వినియోగించుకుంటామని, ఉద్యమానికి ఎప్పటికప్పుడు సలహాలివ్వటానికి ఒక కమిటీని ఏర్పాటు చేసే ప్రయత్నం కూడా జరుగుతోందని రౌండ్‌టేబుల్ సమావేశానికి సమన్వయకర్తగా వ్యవహరించిన డా॥ జయప్రకాష్ నారాయణ్ ప్రకటించారు.***

**సురాజ్య ఎజెండాగా 4 నిర్దిష్ట అంశాలు**

**డా॥ జయప్రకాష్ నారాయణ్**

సురాజ్యఉద్యమం పక్షపాత రాజకీయాలకు అతీతంగా చేపట్టిన ఉద్యమమని, ఇందులో రాజకీయ విధానపరమైన అంశాలు ఉండవని, మన ప్రజాస్వామ్య వికాసానికి కావలసిన వ్యవస్థల నిర్మాణం మాత్రమే ఉంటుందని జేపీ ప్రకటించారు. అందువల్లే అన్ని పార్టీలనూ, సమాజంలోని కీలకరంగాలలో విశేషానుభవం కలిగినవారిని ఇందులోకి ఆహ్వానించామన్నారు. భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలు అందరికీ తెలుసుకాబట్టి, సమస్యల వర్ణన కాకుండా వాటి పరిష్కారానికి దారితీసే వ్యవస్థల ఏర్పాటుకే చర్చను పరిమితం చేయాలని కోరారు. 2011, ఏప్రిల్ 24న న్యూఢిల్లీలో లోక్‌పాల్ బిల్లుపై లోక్‌సత్తా ఆధ్వర్యంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశం వల్ల లోక్‌పాల్‌పై దేశవ్యాప్తంగా స్థూల ఏకాభిప్రాయం సాధ్యమైందని గుర్తుచేశారు. అనంతరం సురాజ్య ఉద్యమ నేపథ్యాన్ని జేపీ వివరిస్తూ... మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్ని లోపాలున్నా, కొరతలున్నా దాన్ని పరిరక్షించుకోగలుగుతున్నామని, అయితే ఇప్పటికీ ఆ లోపాలను సరిచేసుకోకపోతే స్వరాజ్యం కాస్తా స్వాహారాజ్యంగా మిగిలిపోతుందుని అన్నారు. అధికారాన్ని విపరీతంగా కేంద్రీకరించి రాజధానులకే పరిమితం చేశారని, గ్రామాలలో, పట్టణాలలో, వార్డులలో అధికారం లేకుండా చేశారని, ఎంత ప్రయత్నించినా ప్రజలకు తమ సమస్యలు తీరే మార్గం దొరకని పరిస్థితి కల్పించారని అన్నారు. దీనివల్ల ఓటు అడిగినవారిని నిరంతరం సతాయిస్తూ వారి మీద ప్రజలు విపరీతభారం పెడుతున్నారని, ఎమ్మెల్యే, ఎంపీగా ఎన్నికవటమంటే వ్యక్తిగత జీవితాల్ని వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దీనికితోడు ఓటు కోసం డబ్బు వెదజల్లాల్సి వస్తోందన్నారు.

ఈ పరిస్థితులలో రాజకీయాలలో నిజాయతీ అసాధ్యంగా మారి, 90శాతంమందికి అవినీతి సాధారణ కార్యక్రమంగా మారిపోయిందన్నారు. ఈ పరిస్థితి మారాలనే కోర్కె అందరిలో ఉన్నా, అందుకు సరైన వ్యవస్థలు లేకుండా అది సాధ్యం కాదని, అందుకే లోక్‌సత్తా సురాజ్య ఉద్యమాన్ని ప్రారంభించిందన్నారు. ఆ ఉద్యమంలో భాగంగా నాలుగు నిర్దిష్ట అంశాలను ఎజెండాగా ప్రజల ముందుకు తీసుకొస్తోందన్నారు.

“1) అధికారాన్ని జనం చేతికి ఇవ్వటం. ఇందుకోసం స్థానిక ప్రభుత్వాలకు నిధుల్ని, అధికారాల్ని విధిగా ఇచ్చేలా చట్టబద్ధ ఏర్పాటు చేయటం. జిల్లాప్రభుత్వాల నిర్మాణం జరగాలి.

2) పౌరులకు రోజువారీ కావలసిన సేవల్ని దయాభిక్షలాగా కాకుండా ఒక హక్కుగా ఇవ్వటం. నిర్ణీత కాలపరిమితికి ఆలస్యమైతే ప్రభుత్వం పరిహారం చెల్లించటం. ఇందుకోసం సిటిజన్ ఛార్టర్స్ వంటివి అమలు చేసేలా రైట్ టూ సర్వీసెస్ చట్టాన్ని తేవాలి.

3) రాష్ట్రాన్ని కబళిస్తున్న అవినీతిని నిరోధించటానికి జాతీయస్థాయిలో బలమైన లోక్‌పాల్ తరహాలో రాష్ట్రంలో బలమైన లోకాయుక్త, అదే తరహాలో గ్రామస్థాయి వరకూ అవినీతి నిరోధక వ్యవస్థల ఏర్పాటు జరగాలి.

4) స్వతంత్రం వచ్చి 65 ఏళ్లు అయ్యాక రాజకీయం ఊబిలో కూరుకుపోయి స్వాహారాజ్యాన్ని తయారుచేసిన నేపథ్యంలో మనం సురాజ్యం తేవాలంటే రాజకీయ, ఎన్నికల సంస్కరణలు కూడా తప్పనిసరి. లేకుంటే ఆశించిన ఫలితాలు రావు. కాబట్టి వీటి కోసం కూడా మనం ప్రయత్నించాలి. ఒక్క ఓటు ఎక్కువ వచ్చినా గెలిచినట్టే, తక్కువ వస్తే ఓడినట్టే అనే ప్రస్తుత ఎన్నికల వ్యవస్థ వల్ల అవినీతి ధనం ప్రభావం రాజకీయాలలో విపరీతమైపోతోంది. ప్రజలు స్వతహాగా నిజాయతీపరులే అయినా ప్రలోభాలను అధిగమించలేకపోతున్నారన్నది వాస్తవం. ఇక కొంతమంది తమకు నచ్చని రాక్షసరాజకీయాన్ని ఓడించటానికి ఇద్దరిలో కాస్త తక్కువ రాక్షసత్వం ఉన్న పార్టీని ఎన్నుకుంటున్నారు. మరికొందరు రాజకీయాల్ని తిడుతూ ఓటు వేయటం మానేస్తున్నారు. అలాగే ఎన్నికల సమయంలో తమ పేరు మీడియాలో రావటానికి ఒకొక్కరికీ రూ.కోటి ఖర్చవుతోందని కొందరు స్వయంగా చెప్పటం విన్నా. ఈ పరిస్థితులన్నిటినీ బేరీజు వేశాక ప్రస్తుత ఎన్నికల వ్యవస్థను మార్చి దామాషా ఎన్నికల పద్ధతిని తేవటమే పరిష్కారం. దామాషా పద్ధతిలో వివిధ రకాలున్నాయి. వాటిలో ఏది మెరుగైనదో చర్చించుకోవచ్చు. అందరికీ గొంతు రావటం, నిజాయతీపరులు రాజకీయాలలో రావటం దామాషా ఎన్నికల వ్యవస్థలోనే సాధ్యమవుతుంది.

ఈ నాలుగు అంశాలతోపాటు బహిరంగచర్చ ప్రమాణాలను పెంచేందుకు కూడా అందరూ తమవంతు ప్రయత్నం చేయాలి. పరస్పర భావాలను గౌరవించుకునే సంస్కృతి లేకుండా సురాజ్యం సాధ్యంకాదు”.... అని స్వరాజ్య ఉద్యమ తొలిదశ ఎజెండాను జేపీ సమావేశం ముందుంచారు. ఈ వ్యవస్థల ఏర్పాటు వల్లే సమస్యలన్నీ పరిష్కారం కాకపోయినా, అగమ్యత, నిరాశ నుంచి బైటపడి సమస్యల్ని పరిష్కరించుకునేందుకు దేశప్రజలకు ఒక మార్గం ఏర్పడుతుందన్నారు.

ఈ సమావేశంలో ఎఫ్‌డీఆర్ రీసెర్చి అండ్ అడ్వకసీ గ్రూప్‌నకు చెందిన కార్తీక్ చంద్ర పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన అనంతరం వక్తలు తమ అభిప్రాయాలను తెలియచేశారు.

**కె. నారాయణ (సీపీఐ)**

అధికారాన్ని వికేంద్రీకరించి బ్యూరోక్రసీని, రాజకీయ అవినీతిని కట్టడి చేస్తేనే స్థానిక సాధికారత సాధ్యమవుతుంది. ఎన్నికైన జెడ్‌పీలపై ఇంఛార్జి మంత్రులు పెత్తనం చెలాయిస్తున్నారు. జెడ్‌పీల ప్రాధమ్యాలను, కేటాయింపులను తమకు నచ్చినట్టు మార్చేస్తున్నారు. అధికారాల్ని స్థానిక సంస్థలకు బదిలీ చేస్తే ఇక మమ్మల్నెవడు పట్టించుకుంటాడు అని సాక్షాత్తూ ఒక ముఖ్యమంత్రి అన్నారు. స్థానిక ప్రభుత్వాలకు అధికారాల గురించి జేపీగారు ఎప్పట్నుంచో కృషిచేస్తున్నారు. ఆయనలా అంటున్నకొద్దీ తమ అధికారాల్ని లాగేసుకుంటున్నట్టుగా ప్రభుత్వాలు భయపడుతున్నాయి. సురాజ్య ఉద్యమానికి సీపీఐ తరుపున అభినందనలు.

**డా॥ కె. లక్ష్మణ్ (బీజేపీ)**

స్థానిక సంస్థల ఎన్నికలు ఖచ్చితంగా సకాలంలో జరిగేలా చట్టబద్ధ ఏర్పాట్లు చేయాలి. జిల్లా కౌన్సిళ్లు ఉండాలి. ఎంఎల్‌సీ ఎన్నికలలో ఓటర్లు మూడింట రెండొంతులు స్థానిక ప్రభుత్వాల నుంచి వచ్చేలా చూడాలి. అవినీతి రాజకీయాల్ని మార్చటానికి దామాషా ఎన్నికల పద్ధతి రావాలి. ప్రతి పౌరుడూ ఖచ్చితంగా ఓటు వేసేందుకు చట్టబద్ధ చర్యలు తీసుకోవాలి. సురాజ్య ఉద్యమంలో బీజేపీకి కూడా భాగస్వామ్యం కల్పించినందుకు కృతజ్ఞతలు.

**చెన్నమనేని రాజేశ్వరరావు (తెలుగుదేశం)**

ఎన్నికల వ్యవస్థలో, పార్టీల పనితీరులో తప్పనిసరిగా మార్పురావాలి. సురాజ్య ఉద్యమాన్ని ఊరూరుకూ తీసుకెళ్లండి. మీ ప్రయత్నంలో చిత్తశుద్ధి నాకు స్పష్టంగా కనిపిస్తోంది. లోక్‌సత్తా పార్టీవారిని, ఈ వేదికను నేను సంపూర్ణంగా అభినందిస్తున్నాను. తప్పకుండా భవిష్యత్తు మనది. ఎంత శక్తి ఉంటే అంత భాగస్వామి కావటానికి కృషి చేస్తాను.

**కె. వీరయ్య (సీపీఎం)**

స్వతంత్రం వచ్చి ఇన్నేళ్లయ్యాక ఈ అంశాల గురించి మాట్లాడుకోవాల్సి రావటం బాధాకరం. ఇందుకు ప్రభుత్వాల విధానాలే కారణం. ఆర్థికశాస్త్రంలో ట్రికిల్ డౌన్ థియరీ విఫలమైనా అవినీతి విషయంలో మాత్రం విజయవంతమైంది. పైస్థాయి వారు తాము అవినీతికి పాల్పడటం కోసం కిందిస్థాయిలో వారిని కూడా అవినీతిపరులుగా చేస్తున్నారు. దామాషా ఎన్నికల పద్ధతికి వామపక్షాలు పూర్తిగా కట్టుబడివున్నాయి. అధికార వికేంద్రీకరణ జరగాలంటే స్థానిక సంస్థలకి నిధులు, విధులు ఇవ్వాలి. సురాజ్య ఉద్యమంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలి.

**కె. తారకరామారావు (టీఆర్ఎస్)**

ఇవాళ మనదేశంలో ఏ మనిషిని కదిలించినా వ్యవస్థ పట్ల, మార్పు వచ్చే అవకాశాల పట్ల ఎంతో నిరాశతో ఉన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రతి చిన్న అంశాన్నీ ప్రభావితం చేసే రాజకీయాన్ని ద్వేషించటం, చిన్నచూపు చూడటం వల్ల నష్టం తప్ప లాభం ఉండదు. అందుకే జేపీగారి మార్గంలోనే అన్నా హజారే బృందం కూడా ఉద్యమం నుంచి పార్టీగా మారటానికి నిర్ణయించింది. మార్పు తేవాలంటే రాజకీయం తప్ప ప్రత్యామ్నాయం లేదు.

తెలంగాణ ఉద్యమానికి మూడు అంకాలు, పార్శ్వాలు ఉండాలని ప్రొఫెసర్ జయశంకర్‌గారు ఎప్పుడూ చెప్పేవారు. ఒకటి) ప్రజల్ని చైతన్యపరచటం రెండు) ఆందోళనాపథం 3) ప్రజాస్వామ్యపద్ధతిలో సమన్వయపరచుకోవటం. ఈ మూడు పార్శ్వాలూ తెలంగాణ ఉద్యమానికే కాదు సురాజ్య ఉద్యమానికి కూడా అవసరమని నేను నమ్ముతున్నాను. స్థానిక ప్రభుత్వాలకు సాధికారతను తమ ఇష్టానుసారంగా కాకుండా విధిగా ఇవ్వటానికి తగిన రాజ్యాంగసవరణ జరగాలనే ప్రతిపాదనకు కూడా పూర్తిమద్దతునిస్తున్నాను. ప్రజల దృక్పథంలో కూడా మార్పు రావాలి. ఉన్న ప్రభుత్వాలతో సర్దుకుపోవటం కాకుండా అత్యుత్తమ పాలననిచ్చే ప్రభుత్వాలను ఎన్నుకునే పరిస్థితి రావాలి. తమ పన్నుల డబ్బునే ప్రభుత్వం ఖర్చు చేస్తుంది అనే స్పృహ ఉంటే, అవినీతి జరిగినప్పుడు ప్రజలు తీవ్రంగా స్పందిస్తారు. ఎవరో అవినీతికి పాల్పడితే పోయేది తమ డబ్బే అనే భావన ఉంటే ఆ స్పందన వేరుగా ఉంటుంది.



అవినీతి+ సంక్షేమం= అధికారం అనే ఫార్ములా ఈరోజు అద్భుతంగా పనిచేయవచ్చుగానీ దీర్ఘకాలంలో అది ఖచ్చితంగా ప్రజలలో తిరుగుబాటుకు దారితీస్తుంది. ఎంత పెద్దపదవికి కూడా మినహాయింపు లేకుండా బలమైన లోక్‌పాల్, లోకాయుక్తలు రావాలి. అధికార వికేంద్రీకరణ ప్రతిపాదనకు కూడా మా పూర్తిమద్దతు తెలుపుతున్నాం. గతంలో ఎన్.టి. రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మండల వ్యవస్థ ఏర్పాటు చేసినప్పుడు చాలామంది గేలిచేశారు, విమర్శించారు. కానీ తర్వాతికాలంలో అదే పెద్దవిజయమైంది. జేపీగారు చెప్పినట్టు ఒక రాష్ట్రం ఏర్పాటు సర్వరోగనివారణ కాకపోవచ్చుకానీ, చిన్నరాష్ట్రాల ఏర్పాటు వల్ల పాలనాసౌలభ్యం ఉంటుంది. జనాభా పెరుగుతోందికాబట్టి ఇవాళ కాకపోయినా రేపైనా భారతదేశంలో చిన్నరాష్ట్రాలను ఏర్పాటుచేయాల్సి వస్తుంది. మిగిలిన అంశాలను పక్కనపెట్టి పాలనాసౌలభ్యం కోసం తెలంగాణ ఏర్పాటు అవసరమని గుర్తించాలని కోరుతున్నాను. అలాగే సుపరిపాలనకు ఎన్నికల, రాజకీయ సంస్కరణలు అవసరమనే వాదనతో పూర్తిగా ఏకీభవిస్తున్నాం. సురాజ్య ఉద్యమానికి అభినందనలు.

**జూపూడి ప్రభాకరరావు, ఎంఎల్‌సీ (వైకాపా)**

ప్రకాశం జిల్లాలో ఇటీవల జరిగిన ఉపఎన్నికలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లను అమ్ముకున్నందుకు సిబ్బందిని కలెక్టర్ సస్పెండ్ చేశారు. రోజు కూలీ ఓటుకు డబ్బులడిగితే ఆశ్చర్యపోనక్కర్లేదు కానీ, చదువుకున్నవారు, విద్యాబోధన చేసేవారు కూడా ఓటుకు డబ్బులడిగే పరిస్థితి దాపురించింది. గ్రామస్థాయి నుంచి మన రాజ్యాంగవిధానాన్ని అమలుచేయటంలో ఎక్కడో దెబ్బతిన్నాం. ఒక సోషల్ ఇంజినీర్‌లా దాన్ని సరిచేసేందుకు జేపీ ప్రయత్నిస్తున్నారు. రేపటి సమాజానికి మనం ఎలాంటి సందేశం ఇస్తున్నామన్నది చాలా కీలకం. అందుకు సురాజ్య ఉద్యమం చేపట్టటం అభినందనీయం. అందులో నన్ను భాగస్వామిని చేసినందుకు ధన్యవాదాలు.

**పి.ఎస్ రామ్మోహనరావు, తమిళనాడు మాజీ గవర్నర్**

కేవలం కేంద్రానికి, రాష్ట్రాలకు మాత్రమే రాజ్యాంగంలో ప్రాధాన్యత ఉంది. స్థానిక ప్రభుత్వాలకు తగిన ప్రాధాన్యత ఇచ్చేలా రాజ్యాంగంలో మార్పులు రావాలి. దానికి మనం ప్రయత్నం చేయాలి.

**టంకశాల అశోక్ (ది హాన్స్ ఇండియా పత్రిక)**

మార్పు కోసం పోరాటాలు బహుముఖంగా ఉండాలి. ఇందులో భాగంగా చర్చల ఏర్పాటు, బహురూపాల ఉద్యమాలు కూడా జరగాలి. సురాజ్యం కోసం రౌండ్‌టేబుల్‌లా భిన్నకోణాలలో ఉద్యమాలు జరగాలని కోరుకుంటున్నాను.

**ప్రొఫెసర్ కె. సి సూరి (హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ)**

రాజకీయాలను మనకు బైటి అంశాలుగా చూడకుండా మనలోని అంశాలుగా గుర్తించాలి. విమర్శలు ప్రామాణికంగా ఉండాలి. స్థానిక సంస్థలకు నిధులు, అధికారాలు కోరే సమయంలో మనం స్థానికంగా ఎలాంటి చొరవ చూపుతూ ఎలా వ్యవహరిస్తున్నాం, ఎలా మన రోజువారీ కలాపాల్ని మలచుకోగలుగుతున్నాం సమీక్షించుకోవాలి.

**జస్టిస్ లక్ష్మణరావు**

గ్రామప్రాంతం నుంచి ప్రజాపాలన మొదలై బలపడినప్పుడే ప్రజాస్వామ్యం శోభిస్తుంది. చట్టాలతోపాటు ప్రజాచైతన్యం మీద కూడా దృష్టి పెట్టాలి. ఏదోక మార్పు కాలంతో పాటు వస్తోంది. కానీ ఆశించిన మార్పు రావటంలా. ఆశించిన మార్పును సాధించటం కోసమే ఈ ప్రయత్నమంతా.

**కాకి మాధవరావు (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ)**

రాజకీయాలు, ప్రభుత్వోద్యోగులు, న్యాయవ్యవస్థ, మీడియా, పౌరసమాజం సమిష్టిగా కదిలితేనే మార్పులు వస్తాయి. కీలకమైన ఆ వ్యవస్థలలోని లోపాలు ఇప్పుడు మన సమస్యలకు మూలకారణమవుతున్నాయి. వాటిని సరిచేసుకోవటానికి సురాజ్య ఉద్యమంలో ప్రతిపాదించిన లక్ష్యాలు ఎంతో ఉపకరిస్తాయి.

రౌండ్‌టేబుల్ సమావేశంలో ఇంకా...టి.ఎల్ నరసింహారావు (లోక్‌సత్తా ఉద్యమసంస్థ), జస్టిస్ రెడ్డప్ప రెడ్డి, శ్రీమతి సత్యవాణి (భారతీయం), హనుమాన్ చౌదరి, జానకిరామ్, రామకృష్ణం రాజు, పద్మనాభరెడ్డి (ఫోరం ఫర్ గుడ్‌గవర్నెన్స్), డి.వి.వి.ఎస్ వర్మ (లోక్‌సత్తా పార్టీ), ప్రొఫెసర్ రమేష్ బాబు, సోమసుందర్, శ్రీమతి రామలక్ష్మి (లోక్‌సత్తా పార్టీ, కర్నాటక), సి. నరసింహారావు (రచయిత, విశ్లేషకులు), సోలిపేట రామచంద్రారెడ్డి (మాజీ ఎంపీ), వి.బి.జె చెలికాని రావు (ఐఎఫ్‌హెచ్.డి, హైదరాబాద్), తదితర పురప్రముఖులు పాల్గొన్నారు. ■


Best Compliments
K C
కల్పతరువు చిట్స్
Estd : 1986
చిలకలూరిపేట
డోర్ నెం. 4-420,
ఎన్.ఆర్.టి.సెంటర్
ఫోన్స్ : 253279, 253460
గుంటూరు
డోర్ నెం. 6-9-24, థర్డ్ ఫ్లోర్,
కల్పతరువు హౌస్, 9/1, అరండల్‌పేట్
ఫోన్ : 2357981,2234681
నరసరావుపేట
డోర్ నెం. 7-2-68,
పాత పోలీస్‌స్టేషన్ రోడ్
ఫోన్స్ : 224112, 226575
హైదరాబాద్
డోర్ నెం. 8-2-87/88/89,
ఫ్లాట్ నెం.302, శ్రీనివాస ప్లాజా,
శ్రీనగర్ కాలనీ రోడ్, పంజాగుట్ట,
ఫోన్స్ : 23754567, 66631001
కల్పతరువు స్పినింగ్ మిల్స్ లిమిటెడ్,
తిమ్మాపురం, గుంటూరు జిల్లా, ఫోన్: 08647 - 258995
"కల్పతరువు చిట్స్"
ఉంది మీ చెంత - తొలగును మీ చింత
సులభవాయిదాలలో ఆదా చేయుటకు సులువైన మార్గం
"కల్పతరువు చిట్స్"తో చేరడం

# సురాజ్య ఉద్యమానికి రాష్ట్రస్థాయి స్టీరింగ్ కమిటీ

## ప్రతి పట్టణానికీ సురాజ్య ఉద్యమం



సురాజ్య ఉద్యమాన్ని పార్టీల కతీతంగా ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు రాష్ట్రస్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటైంది. ఇందుకోసం వివిధ రాజకీయ పార్టీల నేతలు, పౌరసమాజ సంస్థల ప్రతినిధులు ఆగస్టు 23న ఫ్యాప్సీహాల్‌లో సమావేశమయ్యారు.

లోక్‌సత్తా వ్యవస్థాపకులు డా॥ జయప్రకాష్ నారాయణ్ మీడియాకు వివరిస్తూ... అందరికీ స్థూలంగా ఏకాభిప్రాయం వున్న కొన్ని మౌలికాంశాలను వ్యవస్థీకృతంగా సాధించి, ప్రజలలో వ్యాపించివున్న నిరాశనిస్పృహల్ని పారదోలి విశ్వాసాన్ని పాదుకొలపటమే ఈ సురాజ్య ఉద్యమ మౌలికలక్ష్యమని తెలిపారు.

పౌరసేవల్ని ఒక హక్కుగా అందించేలా, అధికారాన్ని వికేంద్రీకరించి జనం చేతికి ఇచ్చేలా, అవినీతిరహిత పాలనను అందించేలా, ఎన్నికల సంస్కరణల ద్వారా నైతిక రాజకీయాలను అందించేలా ప్రభుత్వం మీద, రాజకీయ పార్టీల మీద ఒత్తిడిని పెంచేలా ప్రజలలో చైతన్యాన్ని, అవగాహనను పెంచటం సురాజ్య ఉద్యమ తొలిదశ లక్ష్యమని జేపీ చెప్పారు.

ప్రతి పట్టణంలో రౌండ్‌టేబుల్ సమావేశాలను ఏర్పాటుచేయటం, కళాశాలలో చర్చావేదికల్ని ఏర్పాటు చేయటం, వలంటీర్లకు శిక్షణనివ్వటం, సాహిత్యాన్ని ప్రచురించి అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం, డిసెంబర్ 9లోగా కనీసం కోటిమందిని చేరటం సురాజ్య ఉద్యమ తక్షణ లక్ష్యంగా పెట్టుకున్నామని జేపీ పేర్కొన్నారు.

సురాజ్య ఉద్యమాన్ని అన్నివర్గాల ప్రజలలోకి తీసుకెళ్లేందుకు సురాజ్య ఉద్యమ రాష్ట్ర స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ■

### సురాజ్య ఉద్యమ రాష్ట్రస్టీరింగ్ కమిటీ

ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ (ఎం.ఎల్.సి), చెన్నమనేని రాజేశ్వరరావు (టీడీపీ), చుక్కా రామయ్య (ఎం.ఎల్.సి), ఎం.కోదండరెడ్డి (కాంగ్రెస్), పద్మనాభరెడ్డి, సోలిపేట రామచంద్రారెడ్డి, కాకి మాధవరావు, కె. శ్రీనివాసరెడ్డి (ఐ.జె.యు), డి. సోమసుందర్ (ఎ.పి.యు.డబ్ల్యు.జె), చెలికాని రావు, రామకృష్ణం రాజు (ఎన్.ఎ.పి.ఎం), టి.ఎల్. నరసింహారావు (లోక్‌సత్తా), ఎస్.ఎస్ రాజమౌళి, తమ్మారెడ్డి భరద్వాజ, కె. పద్మనాభయ్య, డి.వి.వి.ఎస్ వర్మ, లక్ష్మణ్ రెడ్డి, శ్రీమతి జి. ప్రతిభారావు, శ్రీమతి సత్యవాణి, మజీర్ హుస్సేన్, కార్తీక్ చంద్ర, పద్మ భూపతిరాజు, డా॥ జయప్రకాష్ నారాయణ్ (కన్వీనర్).

సలహాదారులలో కె. రామచంద్రమూర్తి (హెచ్ఎంటీవీ, ది హన్స్ ఇండియా), తెలకపల్లి రవి (రచయిత, సీనియర్ పాత్రికేయులు) ఉన్నారు.

★ వివిధ పార్టీల ప్రతినిధులతోనూ, ఆసక్తి గల ప్రముఖులతోనూ సంప్రదించి సురాజ్య ఉద్యమ కమిటీని అందరీ భాగస్వామ్యం ఉండేలా మరింత విస్తృత పరుస్తామని జేపీ ప్రకటించారు

# సురాజ్య ఉద్యమం

## రాష్ట్ర సారధ్యసంఘం సమావేశం
## భవిష్యత్ కార్యక్రమాలు

సెప్టెంబర్ 22
2012



సురాజ్య ఉద్యమ రాష్ట్ర సారధ్యసంఘ సమావేశం సెప్టెంబర్ 22, 2012 హైదరాబాద్‌లో జరిగింది. సురాజ్య ఉద్యమం ఇప్పటికే రాష్ట్రంలో వివిధ పట్టణాలలో 50 రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించి పట్టణ కమిటీలు ఏర్పడ్డాయి. ఈ రౌండ్‌టేబుల్స్ విశాల ప్రాతిపదికన జరిగాయి. ఉద్యమ స్ఫూర్తితో కృషి చేసిన వారికి, పాలుపంచు కున్న వారందరికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాం. సురాజ్య ఉద్యమాన్ని కొనసాగించడానికి సారధ్య సంఘం రూపొందించిన కార్యక్రమాలను ఎక్కడికక్కడ నిర్వహించు కోవాల్సినదిగా కోరుతున్నాం.

### భవిష్యత్ కార్యక్రమాలు

### I. అక్టోబరు 2 వరకు... పట్టణస్థాయిలో

**అక్టోబరు 1 :** అన్ని విద్యాసంస్థలలో ఎక్కడికక్కడ విద్యార్థులతో సురాజ్య ప్రతిజ్ఞ - జాతీయ గీతాలాపన

**అక్టోబరు 2 :** పట్టణ సురాజ్య కమిటీల ఆధ్వర్యంలో సామూహిక సత్యాగ్రహం (నిరాహార దీక్ష కాదు) ఉదయం 10 గం॥ నుండి మూడు, నాలుగు గంటలపాటు వివిధ సంస్థలు, విద్యార్థులు, పురప్రముఖులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సురాజ్య ఉద్యమం అందరిదీ అన్న రీతిలో అందరితో సందేశాలు ఇప్పించేవిధంగా నిర్వహించాలి.

### రాష్ట్ర స్థాయిలో

- సురాజ్య ఉద్యమ రౌండ్‌టేబుల్స్‌ను ఇతర పట్టణాలకు విస్తరింపజెయ్యడం.
- అక్టోబరు 1, 2 తేదీల కార్యక్రమాలకు పత్రికల ద్వారా, ఛానళ్లద్వారా ప్రచారం.
- సురాజ్య ఉద్యమ లక్ష్యాలు వివరించగల పట్టణస్థాయి రిసోర్స్ బృందాలను గుర్తించడం.

### II. అక్టోబరు 5 నుండి 31 వరకు పట్టణస్థాయిలో....

1. కొత్తపట్టణాలలో రౌండ్‌టేబుల్ సమావేశాల కొనసాగింపు.
2. అన్ని చోట్ల పట్టణస్థాయి సురాజ్య కమిటీల ఏర్పాటు.
3. అన్ని విద్యాసంస్థలు, స్వచ్ఛందసంస్థల ఆధ్వర్యంలో సభలు-సమావేశాలు, చర్చాగోష్టులు.
4. వలంటీర్ల నమోదు - ఒకరోజు స్థానిక శిక్షణ.
5. స్థానిక కార్యకలాపాల కోసం సురాజ్య ఉద్యమ నిధి.

### రాష్ట్రస్థాయిలో

- అక్టోబరు 21 - పట్టణ సురాజ్య ఉద్యమ కమిటీలతో రాష్ట్రస్థాయి సదస్సు.
- సురాజ్య ఉద్యమ డిమాండ్ల ప్రకటన.
- నవంబరు - డిసెంబరు 9 వరకు కార్యకలాపాల ప్రకటన.
- కోటి మందికి సురాజ్య ఉద్యమ ప్రచార కార్యక్రమ వివరాల ప్రకటన.
- పత్రికలు, ఛానళ్లలో ప్రచారం.
- పట్టణస్థాయి రిసోర్స్ బృందాలకు వర్క్‌షాపులు. ■


డా॥ జి. రంగారావు
M.B.B.S; D.G.S; F.C.G.P.
మంజు నర్సింగ్ హోమ్, చిలకలూరిపేట
Ph. 254333, 257161

Best Compliments

Regd. 14708

Hospital : 254322

డా॥ ముద్దన రమేష్‌బాబు M.D.D.G.O.

జయనర్సింగ్ హోమ్

కళామందిరం వెనుక

చిలకలూరిపేట



ఆదివారం సెలవు

అర్జంట్ కేసులు

మాత్రమే చూడబడును

# మన ఊళ్లో సురాజ్యం

## కార్యక్రమాల నిర్వహణకు కొన్ని మార్గదర్శకాలు

- డా॥ జయప్రకాష్ నారాయణ్
సురాజ్యఉద్యమ కమిటీ కన్వీనర్

**పట్టణ సురాజ్య ఉద్యమ కమిటీల అధ్యక్షులకు, కన్వీనర్లకు**

**I 1. అక్టోబర్ 30న - ప్రజా మున్సిపల్ కౌన్సిల్ ఏర్పాటు (మున్సిపల్ పౌరవేదికలు)**

ప్రస్తుతం మున్సిపాలిటీలలో ప్రజాప్రతినిధుల పాలన లేదు. ఎన్నికలు ఇప్పుడు జరిగే అవకాశమూ లేదు. ప్రజా సమస్యలు పట్టించుకునే ప్రజాప్రతినిధులు లేనందున సురాజ్య కమిటీ చొరవ తీసుకుని ప్రజా మున్సిపల్ కౌన్సిల్‌ను ఏర్పాటు చెయ్యాలి.

**ప్రజా మున్సిపల్ కౌన్సిల్ ఛైర్మన్ మరియు అధ్యక్షవర్గం**

– సురాజ్య ఉద్యమ కమిటీ సమావేశమై ప్రజా మున్సిపల్ కౌన్సిల్‌కు ఒక ఛైర్మన్‌తో పాటు అధ్యక్ష వర్గానికి పట్టణ సురాజ్య ఉద్యమ కమిటీ అధ్యక్షులతో పాటు మరో నలుగురైదుగురు పెద్దలను గుర్తించి, వారితో సంప్రదించి తుది జాబితాను రూపొందించుకోవాలి. ఇందులో మహిళలకు, ఇతర తరగతులకు ప్రాతినిధ్యం వుండేలా చూడండి.

**ఆహ్వానిత సభ్యులు :** ఈ ప్రజాకౌన్సిలుకు మాజీ మున్సిపల్ ఛైర్మన్‌లను, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను మాజీ మున్సిపల్ కమిషనర్లు లేదా ఇంజనీర్లు, మేనేజర్ల వంటి వారిని ఆహ్వానిత సభ్యులుగా పెట్టుకోవాలి.

**ప్రజాకౌన్సిలర్లు :** ప్రతి వార్డుకీ ఇద్దరు సభ్యులు అందులో ఒకరు మహిళ వుండేలా ప్రజా కౌన్సిలర్లను ఏర్పాటు చేసుకోవాలి. ఆయా వార్డులలో స్థానిక సమస్యల మీద కృషి చేస్తున్న వారు, లేదా పని చెయ్యాలన్న ఆసక్తి గలవారి నుండి ఎంపిక చెయ్యాలి.

**ప్రజాగేలరీ :** మున్సిపల్ వ్యవహారాలలో ఆసక్తిగల వారిని వివిధ రంగాల ప్రతినిధుల్ని ప్రతి సమావేశానికి ప్రజాగేలరీకి ఆహ్వానితులుగా పిలుచుకోవాలి.

ప్రజాకౌన్సిల్ ఏర్పాటు తేదీని, ప్రదేశాన్ని ముందుగా నిర్ణయించి కరపత్రం ద్వారా ప్రచారం చేసి, అందరికీ ఆహ్వానాలు పంపి తొలి ప్రజాకౌన్సిల్ సమావేశం నిర్వహించి లాంఛనంగా ఈ ప్రజా మున్సిపల్ కౌన్సిల్ పేర్లు ప్రకటించాలి. ఈ ప్రజాకౌన్సిల్ బృందాన్ని రాజకీయాలకి అతీతంగా ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్న లేదా ఆసక్తిగల వారితో ఏర్పాటు చెయ్యాలి.

**2. ప్రజా మున్సిపల్ కౌన్సిలు నిర్వహించే కార్యకలాపాలు**

1. ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశం కావాలి.

ఉదా: ప్రతినెలా 1–15 తేదీలు లేదా మరొక తేదీలు నిర్దిష్టంగా నిర్ణయించి ప్రకటించాలి.

2. ప్రతి సమావేశంలో కనీసం ఈ క్రింది మూడు అంశాలతో ఎజెండాను రూపొందించుకోవాలి.

   1. మున్సిపాలిటీల సాధికారత సమస్యలు (74 రాజ్యాంగ సవరణలోని ఒక అంశంపై వివరణ – చర్చ)
   2. మన ఊళ్లో వసతులు, మానవాభివృద్ధి, సిటిజన్స్ ఛార్టర్లలో ఏదో ఒక అంశంపై నివేదిక – చర్చ
   3. ప్రజా కౌన్సిలర్లు తమ వార్డులలో సమస్యల ప్రస్తావనలు, విజ్ఞప్తులు

**3.** సమావేశంలో చర్చకు వచ్చిన సమస్యల్ని క్రోడీకరించి స్థానిక మున్సిపల్ అధికారులతో ఆ సమస్యల పరిష్కారానికి చర్చలు జరపాలి.

ముఖ్యమైన సమస్యలు వెలుగులోకి తేవడానికి మున్సిపల్ ఛైర్మన్, అధ్యక్ష బృందం, ప్రజా కౌన్సిలర్లు ఆయా ప్రాంతంలో క్షేత్రసందర్శనలు చెయ్యాలి.

**4.** ఈ ప్రజా మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల నిర్వహణకు, ఎజెండా రూపొందించడానికి, చర్చకు వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించడానికి, మెమోరాండాలు రూపొందించడానికి, క్షేత్ర సందర్శన ఏర్పాట్లు చెయ్యడానికి సురాజ్య కమిటీ ఒక వలంటీర్ల బృందాన్ని ఏర్పాటు చెయ్యాలి. కొంత అనుభవం గల వారిని దీనికి కన్వీనరుగా పెట్టి ఈ కార్యక్రమం సజావుగా జరగడానికి ఏర్పాట్లు చెయ్యాలి.

**అక్టోబరు 15-20 వరకు మన ఊళ్లో సురాజ్యంపై కరపత్రాలు, పోస్టర్లతో ప్రచారం, పట్టణ కూడళ్ళలో సురాజ్యం ఫ్లెక్సీలు**

**అక్టోబరు 25 వరకు తొలిదశ వలంటీర్ల నమోదు**

**వలంటీర్ల ఆసక్తినిబట్టి 5 బృందాలుగా ఏర్పాటు**

**బృందాలవారీగా వేర్వేరు శిక్షణ - గైడ్ చెయ్యగల వారితో నిర్దిష్టంగా బృందాల ఏర్పాటు**

## II నవంబర్ 8వ తేదీ - జన లోక్‌పాల్ ఏర్పాటు (మన ఊళ్లో అవినీతి)

1. సురాజ్య ఉద్యమకమిటీ సమావేశమైన పట్టణానికి ఒక జన లోక్‌పాల్ ను ఏర్పాటు చెయ్యాలి. ఇందులో 10, 11 మందిని సభ్యులుగా చేసుకోవచ్చును.
రిటైర్డ్ జడ్జీలు, సీనియర్ న్యాయవాదులు, రిటైర్డ్ పోలీసు ఉద్యోగులను భాగస్వాములను చెయ్యాలి.
వీరిలో ఒకరిని జన లోక్‌పాల్ అధ్యక్షులుగా మిగిలిన వారిని న్యాయబృందంగా ప్రకటించాలి.

2. జన లోక్‌పాల్ ప్రతి 15 రోజులకు సమావేశం అవుతుంది. (ఒక వారంలో ప్రజా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగితే మరో వారంలో జన లోక్‌పాల్ సమావేశం జరిగేలా తేదీలు నిర్ణయించుకోవాలి.)
ప్రభుత్వ సేవలు, పథకాలు, ఇతరత్రా అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను స్వీకరిస్తుంది. ఈ సమావేశంలో వాటిపై ఫిర్యాదులను వింటుంది. అవసరమయితే బహిరంగ విచారణ నిర్వహిస్తుంది. ప్రాథమిక సాక్ష్యాధారాలున్న కేసులను నిర్ధారించి సంబంధిత నేర పరిశోధన విభాగాలకు, అధికారులకు తగిన చర్యలు నిమిత్తం పంపిస్తుంది. బాధితులకు సత్వరన్యాయం జరిగేలా సంప్రదింపులు జరుపుతుంది.

3. జన లోక్‌పాల్ బృందానికి తోడ్పాటునివ్వడానికి సురాజ్య కమిటీ ఒక వలంటీర్ల బృందాన్ని ఏర్పాటు చేసి ప్రజా ఫిర్యాదుల సేకరణకు, విచారణకు, తదుపరి చర్యలకు జన లోక్‌పాల్ తోడ్పాటునిస్తుంది.

## III ముఖ్యమైన ఇతర బృందాలు

**1. మన ఊళ్లో పౌర వసతులు :** సురాజ్య ఉద్యమ కమిటీ సమావేశమై దీనికి ఒక కన్వీనర్‌నీ వలంటీర్ల బృందాన్ని ఏర్పాటు చెయ్యాలి. తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, లైట్లు పరిస్థితిపై ఆయా వార్డు ప్రజా కౌన్సిలర్ల తోడ్పాటుతో సర్వేలు నిర్వహించి నివేదికలు రూపొందించాలి. తక్షణం స్పందించాల్సిన సమస్యలను సురాజ్య ఉద్యమ కమిటీ దృష్టికి తేవాలి. ప్రతి వార్డు స్థాయిలో 1000 రూపాయల తలసరి గ్రాంటు ఆధారంగా ఒక సూక్ష్మ ప్రణాళికను స్థానికుల భాగస్వామ్యంతో రూపొందించాలి. ప్రజా ఫిర్యాదుల బాక్స్‌లను ప్రధానమైన చోట్ల ఏర్పాటు చేసి ప్రతి రోజు వాటిని సేకరించి తగు చర్యలు నిమిత్తం మున్సిపాలిటీకి నివేదించే ఏర్పాటు చేసుకోవాలి.

**2. మన ఊళ్లో పౌరసేవలు :** సురాజ్య కమిటీ ఏర్పాటు చేసే ఈ బృందం సిటిజన్స్ ఛార్టర్ల అమలు కోసం కృషి చెయ్యాలి. వీలైన పట్టణాలలో పౌరసేవాకేంద్రాన్ని ఏర్పాటు చెయ్యాలి. అలాగే మున్సిపాలిటీకి సంబంధించి సమాచార హక్కు చట్టం ప్రకారం విధిగా వెల్లడించాల్సిన అంశాలు అందరికీ అందుబాటులోకి తేవాలి.

సకాలంలో ఫిర్యాదులు పరిష్కారం, సమాచారం అందించినప్పుడు మున్సిపల్ కమిషనర్‌నీ, బాధ్యులైన సిబ్బందినీ పూల గుచ్ఛాలతో సత్కరించండి. సకాలంలో సేవలు అందించకపోతే ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించండి. ఈ కార్యకలాపాలు సురాజ్య కమిటీ ఆమోదంతో నిర్వహించాలి.

**3. మన ఊళ్లో మానవాభివృద్ధి :** దీని కోసం సురాజ్య కమిటీ ఒక కన్వీనర్‌నీ వలంటీర్ల బృందాన్ని రూపొందించాలి. ఈ బృందం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో సిబ్బంది, వసతుల కొరతలపై సర్వేలు నిర్వహించి నివేదికలు రూపొందిస్తుంది. సురాజ్య కమిటీ ఈ సమస్య పరిష్కారానికి తగిన మెమోరాండాలు, సంబంధిత అధికారులతో చర్చలు సాగించాలి.
అలాగే ఈ బృందం ప్రభుత్వ వైద్య, ఆరోగ్య సేవలు, అంగన్‌వాడీల మీద సర్వేలు నిర్వహించి నివేదికలు రూపొందించాలి. తక్షణ సమస్యలపై సురాజ్య కమిటీ స్పందించాలి.
యువతకు ఉపాధి పథకాల అమలు శిక్షణా కార్యక్రమాల ఏర్పాట్ల పై సర్వే నిర్వహించాలి. యువతతో ప్రత్యేక రౌండ్‌టేబుల్స్ నిర్వహించి ఈ అంశాలను చర్చించాలి.

పథకాలలో అవినీతి వుంటే దానిని "జన లోకాయుక్తకు" నివేదించాలి.

ఇవన్నీ సురాజ్యం పేరుతో నిరంతరాయంగా సాగించాల్సిన కార్యక్రమాలు. దీనికి వలంటీర్లు, శిక్షణ అవసరం అందుకు విస్తృత ప్రచారం చెయ్యాలి. ప్రతి కాలేజీలో, ప్రతి పౌరసేవా సంస్థలో వలంటీర్ల నమోదుకు ఏర్పాట్లు చెయ్యాలి. వలంటీర్లను పైన పేర్కొన్న విధంగా ఐదు బృందాలు చేసి వారికి నిర్దిష్టంగా కార్యక్రమాలను అప్పగించాలి.

**మన ఊళ్లో సురాజ్యం మార్చ్‌– విద్యార్థులతో ప్రచార కార్యక్రమం 'క్లీన్ డే' నవంబర్ 24 నుండి 26 వరకు (స్థానిక సభ్యులకు అనుకూలంగా వున్న ఒకరోజు జరుపుకోవచ్చు)**

## IV సురాజ్య నిధి - ఇతర వసతులు

స్థానికంగా ప్రచారానికి, సభలు సమావేశాల నిర్వహణకీ అవసరమైన నిధులను సురాజ్య కమిటీ సేకరించాలి. సురాజ్య కమిటీ, ప్రజా మున్సిపల్ కౌన్సిల్, జన లోకాయుక్తలలోని సభ్యుల నుంచి ఎంతో కొంత మొత్తం అడిగి తీసుకోవాలి. సురాజ్యఉద్యమానికి తోడ్పాటునిచ్చే దాతల నుండి ప్రతి పట్టణంలో నిధులు సేకరించుకోవాలి. వీటి జమాఖర్చుల నిర్వహణకు కోశాధికారిని ఏర్పాటు చేసుకోవాలి. జమాఖర్చులు ప్రతి సురాజ్య కమిటీ సమావేశంలో ప్రకటించాలి.

## V సురాజ్య ఉద్యమంలో యువతని, మహిళలనీ, భాగస్వాములను చెయ్యడానికి ప్రత్యేక చర్చలు

**1. విద్యార్థులు, యువతతో రౌండ్‌టేబుల్** : వివిధ కాలేజీల నుండి విద్యార్థులను, వివిధ యువజన సంస్థల ప్రతినిధులను ఆహ్వానించి ఒక రౌండ్‌టేబుల్‌ను ప్రత్యేకంగా నిర్వహించి వలంటీర్లుగా నమోదు చేసుకోవాలి.

**2. మహిళా రౌండ్‌టేబుల్** : మహిళా టీచర్లు, లాయర్లు, డాక్టర్లు – మహిళాసంస్థలు– పొదుపు సంఘాల నాయకులను ఆహ్వానించి మహిళలకు ఒక ప్రత్యేక రౌండ్‌టేబుల్‌ను నిర్వహించి – ఇందులో వలంటీర్ల నమోదు – వివిధ కార్యకలాపాల బృందాలలో ఆసక్తిగల వారికి బాధ్యతలు అప్పగించాలి – ప్రజా వార్డు కౌన్సిలర్లుగా ఆసక్తి వున్నవారిని గుర్తించి వారికి అవకాశం కల్పించాలి.

**సురాజ్య కమిటీ ప్రతివారం సమావేశమై ఈ కార్యకలాపాలను సమన్వయం చెయ్యాలి.**

మన ఊళ్లో సురాజ్యం ఉద్యమాన్ని మొత్తంగా సురాజ్య ఉద్యమ కమిటీయే సమన్వయం చేసి నిర్వహించాలి. అందుచేత ఇతర కమిటీలలో, వేరే వారికి ప్రాతినిధ్యం కల్పించండి. ఒకరిద్దరే అన్ని బాధ్యతలు నిర్వహించే పద్ధతి ఉండకూడదు. దీనిని విధిగా పాటించండి. ■



# సురాజ్య ఉద్యమం కొన్ని ముఖ్య లక్ష్యాలు

**I సురాజ్యం : అందరికీ ఎదిగే అవకాశాల కోసం**

సుపరిపాలన కోసం సురాజ్యం ఉద్యమం. సుపరిపాలన అంటే...

ఎ) పుట్టిన ప్రతి బిడ్డకీ, డబ్బుతో, కులంతో, పేదరికంతో నిమిత్తం లేకుండా మంచి ప్రమాణాల విద్యతో ఎదిగే అవకాశాలు కల్పించడం.

బి) డబ్బు కారణంగా తగిన వైద్యం అందక ఏ వ్యక్తి మరణించకూడదు కుటుంబాలు అప్పుల పాలు కాకూడదు.

సి. యువతకు చదువుకు తగ్గ ఉపాధి, ఉపాధికి తగిన నైపుణ్యాలతో ఎదిగే అవకాశాలు కల్పించాలి. నిరుద్యోగ భృతికి చేతులు చాపే యాచకులు కాకుండా వారిని సంపాదనా పరుల్ని చెయ్యాలి.

డి) వ్యవసాయం లాభసాటి వృత్తి కావాలి. రాయితీల చుట్టూ కాకుండా లాభసాటి ధరల చుట్టూ తిరిగే ఏర్పాట్లు చెయ్యాలి.

ఇ) పేదలకు, చేతివృత్తులకీ జీవనభద్రత కల్పించాలి.

**II సురాజ్యం : మన ఊళ్లో మంచి వసతుల కోసం**

పజలు నివసించే చోట పాలన వుండాలి. పంచాయితీలు, మున్సిపాలిటీలు స్థానిక ప్రభుత్వాలు కావాలి. అందరికీ గృహవసతి, శుద్ధి చేసిన మంచినీరు, ఈగలు, దోమలు లేని పారిశుధ్యం, 24 గంటలు గృహ విద్యుత్ వుండాలి. చదువులు చెప్పే పాఠశాలలు, వైద్యసేవలు అందించే ఆరోగ్య కేంద్రాలు, యువతకి ఉపాధి శిక్షణ, రైతులకి వ్యవసాయ విజ్ఞానం ఎక్కడ కక్కడే అందుబాటు కావాలి.

**III సురాజ్యం: లంచాలు లేని ప్రభుత్వ సేవల కోసం**

లంచాలు, సిఫారసులు లేకుండా నిర్దిష్ట గడువులోగా ప్రభుత్వ కార్యాలయాలలో సేవలని ప్రజలు హక్కులుగా పొందాలి. పౌరసేవల హక్కు చట్టం తేవాలి.

**IV సురాజ్యం : అవినీతిరహిత పాలన కోసం**

అవినీతిపరుల భరతం పట్టగల అధికారాలతో కోరలు గల కొత్త లోకాయుక్త చట్టం రావాలి.

**V సురాజ్యం : కొత్త తరహా ఎన్నికల వ్యవస్థ కోసం**

ప్రతి ఓటుకీ ప్రాతినిధ్యం కల్పించడానికి, డబ్బు మద్యం ప్రభావం తగ్గించడానికి దామాషాపద్ధతి ఎన్నికల వ్యవస్థ రావాలి.

## సురాజ్య ఉద్యమ ప్రతిజ్ఞ




*సురాజ్యం కోసం సాగిస్తున్న*
*మరో స్వతంత్ర పోరాటంలో*
*నేను భాగస్వామిగా ఉంటాను*
*స్వతంత్ర సమరయోధుల త్యాగఫలాన్ని*
*రాజ్యాంగ విలువలని రక్షించుకోవడం కోసం,*
*అవినీతిని అంతం చేయడం కోసం*
*నా సర్వశక్తుల్ని ఒడ్డుతాను*
*కులం, మతం, ప్రాంతం, భాషలకు అతీతంగా*
*దేశ ఐక్యతని, సమగ్రతని నిరంతరం కాపాడుతాను*
*దేశ నిర్మాణ కార్యక్రమంలో నేను విధిగా పాల్గొంటాను*
*ప్రజాస్వామ్యంలో సురాజ్యం నా జన్మహక్కు*
*దానిని సాధించడం నా విధిగా భావించి*
*ఈ ప్రతిజ్ఞ చేస్తున్నాను*

# లోక్‌సత్తా సురాజ్య ఉద్యమం

## అక్టోబర్ 2 వరకు నిర్వహించాల్సిన కార్యక్రమాలు

సురాజ్య ఉద్యమాన్ని రాజకీయాలకు అతీతంగా విశాల ప్రాతిపదికన నిర్వహింపజెయ్యాలి. ఈ ఉద్యమం ద్వారా ప్రముఖుల్ని, మేధావుల్ని, మధ్యతరగతి వర్గాలతోపాటు, విద్యార్థుల్ని, యువతనీ, స్వచ్ఛంద సంస్థలనీ, గ్రామీణ ప్రజల్ని, రైతుల్ని గట్టి ప్రయత్నం జరగాలి.

**1. రౌండ్‌టేబుల్ సమావేశాలు :** ప్రతి పట్టణంలో ముందుగా ఒక రౌండ్ టేబుల్ సమావేశాన్ని, – పురప్రముఖులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, మహిళలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించాలి. సురాజ్య ఉద్యమ లక్ష్యాలను పరిచయం చేసి అందరితో మాట్లాడించాలి.

ఈ సమావేశంలోనే ఒక తాత్కాలిక సన్నాహక సంఘాన్ని ఏర్పాటు చెయించాలి. ప్రతి విద్యా సంస్థ తన ఆధ్వర్యంలో విద్యార్థులకు చర్చాగోష్టులను, ప్రతి స్వచ్ఛంద సంస్థ తన సభ్యుల సమావేశంలో ఒక చర్చా కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయింప జెయ్యాలి.

**2. వివిధ సంస్థలలో చర్చాగోష్ఠులు :** ఆగస్టు–సెప్టెంబరు నెలలో విద్యాసంస్థలలో, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో కనీసం 10 చర్చా కార్యక్రమాలు నిర్వహింప జెయ్యాలి. వీటితో పాటు కళాశాలల లెక్చరర్లతో హైస్కూలు– ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులతో డాక్టర్లు, లాయర్లతో ప్రత్యేక రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహింప జెయ్యాలి.

**3. వలంటీర్ల నమోదు :** ఈ చర్చా కార్యక్రమాలన్నింటిలోను వలంటీర్ల నమోదు విధిగా జరిపించాలి. విద్యార్థులలో హెచ్చు సంఖ్యలో వలంటీర్ల నమోదుకు వీలుగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలి. మొత్తం మీద పట్టణంలో కనీసం 100 మంది వలంటీర్లను నమోదు చేయించాలి.

**4. వలంటీర్లకు శిక్షణ :** నమోదు చేసుకున్న వలంటీర్లకు విధిగా ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించాలి.

**5. ప్రజా ఛార్జిషీట్లు :** స్థానికంగా ఆఫీసుల్లోను వివిధ పథకాలలో వున్న అవినీతిని వెలికితీసి, తగిన ఆధారాలు సేకరించి ఒక ప్రజా ఛార్జిషీటును రూపొందించడానికి తగిన బృందాన్ని ఏర్పాటు చెయ్యాలి. ఈ ప్రజాఛార్జిషీటును, సంబంధింత అధికారులకు ఇవ్వాలి. పత్రికలకు విడుదల చెయ్యాలి. అవినీతికి గురైన బాధితులతో మాట్లాడించాలి. బాధితులు సామూహికంగా ముందుకు వచ్చే చోట తగిన ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించాలి. పట్టణంలో కనీసం 4 ఛార్జిషీట్లు ప్రకటింపజెయ్యాలి. ఆఫీసులలో అవినీతి, పథకాలలో అవినీతి మీద ప్రజా బ్యాలట్‌లు నిర్వహించి, ఫలితాలు ప్రకటింపజెయ్యాలి.

అవినీతికి సంబంధం లేకుండా కేవలం ప్రజాసమస్యలకు సంబంధించిన అంశాలయితే వాటిని వినతిపత్రాల రూపంలో అధికారులకు అందజేసి ఫలితాలు రాబట్టడానికి ప్రయత్నించాలి.

**6) సురాజ్య ఉద్యమ కమిటీ :** ఈ కార్యకలాపాలలో కలిసి వచ్చిన అన్ని విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాసంఘాలు, పురప్రముఖులతో విస్తృత స్థాయిలో సురాజ్యఉద్యమ కమిటీని ఏర్పాటు చెయ్యాలి. రోజువారీ కార్యక్రమాల నిర్వహణకు ఒక సారధ్య సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలి. ఈ కమిటీకి సారథులుగా పురప్రముఖుల్ని, లోక్‌సత్తా ఉద్యమసంస్థ ప్రతినిధుల్ని ముందుంచాలి.

**7) అక్టోబర్ 2 గాంధీ జయంతి కార్యక్రమాలు**

అన్ని విద్యాసంస్థలలో సామూహికంగా జాతీయ గీతాలాపన, ప్రతిజ్ఞ, కార్యక్రమాలు నిర్వహించాలి. అక్టోబర్ 2 శెలవు అయితే అక్టోబరు 1వ తేదీన ఈ కార్యక్రమం నిర్వహించాలి. అక్టోబర్ 2న పట్టణంలో వందలాది మందితో సామూహిక సత్యాగ్రహ కార్యక్రమం సాగించాలి. (నిరాహార దీక్ష కాదు) ఉదయం 11 నుండి సా।। 4 గంటల వరకు దీనిని సాగించాలి. అందరితోనూ మాట్లాడించాలి.

**8) సురాజ్య ఉద్యమనిధి**

సురాజ్య ఉద్యమనిధి సేకరణకు ఏర్పాట్లు చేసుకోవాలి. స్థానికంగా చేపట్టే కార్యకలాపాలకు ఈ నిధులను వినియోగించుకోవాలి. జమాఖర్చులు పారదర్శకంగా వుండేలా ఒక బాధ్యుణ్ణి నియమించుకోవాలి. దీనిపై లోక్‌సత్తా తెలియజేసే మార్గదర్శకాలను పాటించాలి.

ఇవీ అక్టోబర్ 2 వరకూ సాగించాల్సిన సురాజ్యఉద్యమ కార్యక్రమాలు. ■

'Compliments



# లాహిరి పిల్లల ఆసుపత్రి

శ్రీ వెంకటేశ్వర థియేటర్ ప్రక్కన, కెబి రోడ్, చిలకలూరిపేట

ఫోన్ : 259666







## డా॥ తేళ్ళ సత్యంబాబు

M.D (Paediatric)

పిల్లల వైద్యనిపుణులు




## జేపీ దీక్షకు సంఘీభావం తెలిపిన వివిధ పార్టీల నాయకులు

























## సురాజ్యం జన చైతన్య దీక్ష



డా॥ జయప్రకాష్ నారాయణ సురాజ్య ఉద్యమ దీక్షను విరమిస్తున్న దృశ్యం






సురాజ్య ఉద్యమంలో కళాబృందాలు






సురాజ్య ఉద్యమంలో ఎగ్జిబిషన్ దృశ్యాలు












వికారాబాద్‌లో సురాజ్యం దీక్ష

సురాజ్యం పోటీల విజేతలతో ఎస్.ఎస్. రాజమౌళి









వినుకొండలో సురాజ్యం మార్చ్ సభ



ఖమ్మంలో సురాజ్య ఉద్యమం రౌండ్‌టేబుల్



నరసాపురంలో సురాజ్యం మార్చ్ - మానవహారం



తణుకులో సురాజ్యం మార్చ్ సభ

# సురాజ్య ఉద్యమంలో విద్యార్థుల శంఖారావం



అమలాపురంలో సురాజ్య ఉద్యమ భారీ ప్రదర్శన



సిరిసిల్లలో సురాజ్య ప్రతిజ్ఞ



శ్రీ కాళహస్తి లో సురాజ్యం




నంద్యాల లో సురాజ్యం



విశాఖపట్టణంలో సురాజ్యం రౌండ్‌టేబుల్



విజయవాడలో సురాజ్యం రౌండ్‌టేబుల్

రాష్ట్రంలో
90 కేంద్రాలలో
రౌండ్‌టేబుల్స్



విజయనగరంలో సురాజ్యం రౌండ్‌టేబుల్



కాకినాడలో సురాజ్యం రౌండ్‌టేబుల్



వినుకొండలో సురాజ్యం రౌండ్‌టేబుల్



చిలకలూరిపేటలో సురాజ్యం రౌండ్‌టేబుల్



అనంతపురంలో సురాజ్యం రౌండ్‌టేబుల్



కర్నూలులో సురాజ్యం రౌండ్‌టేబుల్



హైదరాబాద్ లో అన్ని పార్టీల నాయకులతో సురాజ్యం రౌండ్‌టేబుల్



నెల్లూరులో సురాజ్యం రౌండ్‌టేబుల్



హైదరాబాద్ శేరిలింగంపల్లిలో సురాజ్యం రౌండ్‌టేబుల్



హైదరాబాద్ మాదాపూర్‌లో సురాజ్యం రౌండ్‌టేబుల్

# సురాజ్యదీక్షకు మద్దత్తునివ్వండి

## ఎమ్.పి.లు, ఎమ్మెల్యేలు,ఎమ్.ఎల్.సిలకు జేపీ లేఖ

గౌరవనీయులైన

శ్రీ/ శ్రీమతి..........................................................

**విషయం: 'సురాజ్య' ప్రజాఉద్యమం- సురాజ్య దీక్షకు మీ మద్దతు కోరుతూ ఆహ్వానం, విజ్ఞప్తి.**

'సురాజ్య ఉద్యమం' సుపరిపాలన కోసం 'క్విట్ ఇండియా రోజు' (ఆగస్టు 9,2012)న ప్రారంభమైంది. అప్పటినుంచీ ఆ ఉద్యమం క్రమంగా విస్తరిస్తూ అందరినీ కలుపుకునే నిర్మాణాత్మక ప్రజాఉద్యమంగా రూపుదిద్దుకుంది. పోటాపోటీ రాజకీయాల పరిధికి, పార్టీలకు అతీతంగా జరుగుతున్న సంస్కరణల ఉద్యమం సురాజ్య ఉద్యమం. తన ప్రాథమిక లక్ష్యాల కోసం ప్రజల నుంచి సురాజ్య ఉద్యమం గణనీయమైన మద్దతును సంపాదించింది: బలమైన, స్వతంత్ర ప్రతిపత్తిగల లోకాయుక్త, పౌరసేవల హక్కు చట్టం, దిగువస్థాయిలో ప్రజలకు మౌలిక సదుపాయాల్ని ఏర్పాటుచేసేందుకు స్థానిక ప్రభుత్వాలకు సాధికారత కల్పించటం, హుందాగా, ఆత్మగౌరవంతో జీవించేలా అందరికీ ఎదిగే అవకాశాల కోసం మంచి ప్రమాణాల ఆరోగ్యం, విద్య- సురాజ్య ఉద్యమ ప్రాథమిక లక్ష్యాలు.

సురాజ్య ఉద్యమం ఈవేళ దాదాపు ప్రతి పట్టణానికి, ప్రతి నగరానికీ చేరింది. 90కిపైగా ప్రాంతాలలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ చర్చలు వేలాదిమంది ప్రభావశీల ప్రముఖుల్ని, ఆలోచనాపరుల్ని, ప్రజాప్రతినిధుల్ని ఒక తాటి మీదకు తెచ్చాయి. వీరిలో ప్రస్తుత, గత శాసనసభ్యులు, న్యాయకోవిదులు, స్వాతంత్ర్య సమరయోధులు, న్యాయవాద సంఘాల ప్రతినిధులు, వైద్యులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వివిధ వృత్తులకు చెందినవారు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సినీరంగానికి చెందిన ప్రముఖులు, అనేక పౌరసమాజ సంఘాల ప్రతినిధులు ఉన్నారు. పట్టణ, వార్డు, కాలనీ స్థాయిలలోని సాధారణ, మధ్యతరగతి ప్రజలతోపాటు పౌరప్రముఖులు ఈ సమావేశాలలో పాల్గొన్నారు. అనేక విద్యాసంస్థలతోపాటు ఒక లక్షకుపైగా విద్యార్థులు, యువత ఎంతో ఉత్సాహంతో, ఉత్తేజంతో స్వచ్ఛందంగా సురాజ్య ప్రదర్శనలలో, ప్రతిజ్ఞలలో, మార్చ్‌లలో, సృజనాత్మక పోటీలలో భాగస్వాములయ్యారు.

ఉద్యమం మొదటిదశ అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం (డిసెంబర్ 9)న పూర్తవుతుంది. అనంతరం, 'బ్యాక్ టూ ది పీపుల్' పేరుతో సురాజ్యఉద్యమం రెండో దశ, ప్రత్యక్ష దశగా ప్రారంభమవుతుంది. ఈ దశలో ప్రధానమైన నగరాలు, పట్టణాలలో ప్రజలను సమీకరించి కార్యక్రమాల నిర్వహణ ఉంటుంది.

**సురాజ్యఉద్యమ నాయకులు హైదరాబాద్‌లో 3 రోజుల సురాజ్య దీక్షను చేపడుతున్నారు. సురాజ్య డిమాండ్ల పత్రంపై సమాజం దృష్టి కేంద్రీకరించేలా చేసి తద్వారా ప్రభుత్వం సానుకూలంగా, సకాలంలో స్పందించేలా చేయటమే ఈ 3-రోజుల నిరాహార దీక్ష లక్ష్యం.**

**<u>సురాజ్య ఉద్యమ జన చైతన్య నిరాహార దీక్ష :</u> ఉద్యమ కన్వీనర్, ఎమ్మెల్యే డా॥ జయప్రకాష్ నారాయణ్ సారథ్యంలో 3రోజుల పాటు సురాజ్య సారథ్య సంఘం నేతలు ఇందులో పాల్గొంటారు**

**తేదీలు: 2012, డిసెంబర్ 5,6,7 తేదీలలో**

**వేదిక: సురాజ్య దీక్షా వేదిక, ధర్నాచౌక్, ఇందిరాపార్క్ వద్ద, హైదరాబాద్**

**ప్రారంభ సమయం: ఉదయం 10 గంటలకు, డిశంబరు 5, 2012**

### సురాజ్య డిమాండ్ల పత్రం

1.వివిధ స్థాయిలో విశృంఖలమైన అవినీతిని నియంత్రించేందుకు ప్రభుత్వం వెంటనే సాధికారత కలిగిన

ప్రభావశీలమైన రాష్ట్ర లోకాయుక్తను ఏర్పాటుచేయాలి. జిల్లా స్థాయిలో అంబుడ్స్‌మన్ ఏర్పాటు కూడా లోకాయుక్తలో భాగంగా ఉండాలి.

2. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి లేకుండా సకాలంలో ప్రజలకు సేవలు అందించేందుకు పౌరసేవల హక్కు చట్టాన్ని అమలుచేయాలి. అందులో భాగంగా ఎ) నిర్ణీత గడువులోగా ప్రజలకు సేవను అందించలేకపోతే ఆలస్యానికి దరఖాస్తుదారులకు పరిహారం చెల్లించేలా ప్రతి ప్రభుత్వకార్యాలయంలో పౌరసేవల పత్రాల్ని (సిటిజన్స్ ఛార్టర్లను) ఏర్పాటుచేయాలి బి) సమాచార హక్కు చట్టం (ఆర్.టి.ఐ), 2005లోని సెక్షన్ 4.1 (బి) ప్రకారం, ప్రజాసమాచారాన్ని పాలనావ్యవస్థ తప్పనిసరిగా, సానుకూల ధోరణితో వెల్లడించాలి.

3. స్థానిక ప్రభుత్వాల ద్వారా కనీస సదుపాయాల్ని గ్యారంటీతో కల్పించాలి: మన పంచాయతీలకు, మునిసిపాలిటీలకు ఎంతోకాలంగా వాయిదావేస్తున్న ఎన్నికలను వెంటనే జరిపించి, 73,74వ రాజ్యాంగ సవరణలకనుగుణంగా వాటికి సాధికారత కల్పించాలి. మన పట్టణాలు, గ్రామాలు అన్నిటిలో తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, నిలకడగా విద్యుత్ సరఫరా సేవల్ని గ్యారంటీతో అందించేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో 10శాతం నేరుగా ఈ ఎన్నికైన స్థానిక ప్రభుత్వాలకు బదిలీచేయాలి.

4. మన విద్య, ఆరోగ్యం, ఉపాధి కల్పనా రంగంలో మౌలిక సంస్కరణల్ని తీసుకొచ్చి ప్రతి ఒక్కరూ తలెత్తుకుని ఆత్మగౌరవంతో బతికేందుకు నాణ్యమైన వైద్యాన్ని, విద్యను విధిగా అందించాలి.

5. ఐక్యరాజ్యసమితి అవినీతి వ్యతిరేక తీర్మానాన్ని (యు.ఎన్.సి.ఎ.సి) భారతదేశం ధృవీకరించింది. కాబట్టి, మహిళా దినోత్సవం, అక్షరాస్యతా దినంలాగానే అవినీతి వ్యతిరేక దినాన్ని (డిసెంబర్ 9) కూడా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి. రాష్ట్రంలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వంలోనివారంతా ఈ అవినీతి వ్యతిరేక చైతన్యాన్ని పెంచే, ప్రచారం చేసే కార్యక్రమాలలో పాల్గొనేలా చేయాలి.

మన ఎన్నికల వ్యవస్థను పట్టి పీడిస్తున్న డబ్బు-కండబలం జాఢ్యం నుంచి విముక్తి కోసం ఎన్నికల వ్యవస్థను మార్చే జాతీయస్థాయి ప్రయత్నాలకు కూడా మన ప్రభుత్వం మద్దతు ఇవ్వాలి.

**డిసెంబర్ 5,6,7 తేదీలలో ఏరోజైనా సురాజ్య దీక్షావేదికను సందర్శించి సురాజ్య ఉద్యమ నాయకులను కలిసి సురాజ్య లక్ష్యాలకు, సంస్కరణల లక్ష్యలకు మీ మద్దతును అందించాలని మిమ్మల్ని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం. మీ వీలునిబట్టి వేదికను సందర్శించవచ్చు. సంబంధిత వివరాల కోసం మా సహచరుడు శ్రీ కటారి శ్రీనివాసరావుతో (98660 74029, 040-23419949)తో మీరు కాంటాక్ట్‌లోఉండగలరు.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికైన సభ్యులుగా మీరు చొరవతీసుకుని, రాజకీయాలకతీతమైన, నిర్మాణాత్మకమైన సురాజ్య ఉద్యమం లక్ష్యాలను, డిమాండ్లను రానున్న రోజులలో, వారాలలో వివిధ వేదికల మీద లేవనెత్తి అవి సాకారం చేసేందుకు కృషి చేయగలరని విజ్ఞప్తి.

మన స్వాతంత్ర్యసమరయోధులు, జాతినిర్మాణానికి పునాది వేసిన పెద్దలు మనకు 'స్వరాజ్యం'ను అందించారు. ఇప్పుడు మనం భవిష్యత్ భారత చరిత్రకు సరైన వైపు నిలబడి ఉండేందుకు ముందడుగువేసి మన ప్రజల కోసం 'సురాజ్యం'ను సాధించాలి. ■



## డిసెంబర్ 5,6,7

# జనచైతన్యానికి సురాజ్య దీక్ష

## జేపీ సారధ్యంలో సురాజ్య కమిటీ సభ్యుల 3 రోజుల నిరాహారదీక్షలు



జనజీవితాన్ని మెరుగుపరిచే మూడు ప్రధాన సురాజ్య డిమాండ్లపై ప్రజలను చైతన్యపరిచి సమీకరించేందుకు సురాజ్య ఉద్యమ స్టీరింగ్ కమిటీ కన్వీనర్, డా॥ జయప్రకాష్ నారాయణ్ సారధ్యంలో రాష్ట్ర సురాజ్య ఉద్యమ కమిటీ సభ్యులు ఇతర ప్రముఖులు డిసెంబర్ 5,6,7 మూడు రోజుల పాటు జనచైతన్య దీక్షను చేపడుతున్నారు. దీనికి సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలలో దీక్షలు జరుగుతాయి.

అవినీతి అంతానికి బలమైన, స్వతంత్ర ప్రతిపత్తిగల లోకాయుక్త, పౌరసేవల హక్కు చట్టం ఏర్పాటు, గ్రామపంచాయతీలు, మునిసిపాలిటీలకు రాష్ట్రబడ్జెట్ నుంచి 10శాతం నేరుగా కేటాయించటం, డబ్బు, పుట్టుకతో సంబంధం లేకుండా ఎదిగే అవకాశాల కోసం అందరికీ మంచిప్రమాణాల విద్య, ఆరోగ్య సేవల్ని అందించటం అనే మూడు ప్రధాన డిమాండ్లతో ఈ నిరాహారదీక్ష చేస్తున్నారు. దాంతోపాటు ఒక్క ఓటు ఎక్కువ వచ్చినా గెలిచినట్టే అనే ప్రస్తుత ఫస్ట్–పాస్ట్–ది–పోస్ట్–సిస్టం ఎన్నికల వ్యవస్థను మార్చి, ఆ స్థానంలో దామాషా ఎన్నికల వ్యవస్థను తీసుకురావటం కూడా సురాజ్య ఉద్యమ ప్రధాన ఎజెండాగా ఉంది.

నవంబర్ 27 మీడియా సమావేశంలో జయప్రకాష్ నారాయణ్, ఇతర సురాజ్య స్టీరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ఖజానా మీద ఒక్క రూపాయి కూడా అదనపు భారంకాకుండా ప్రజల జీవితాల్ని గణనీయంగా బాగు చేసే సురాజ్య డిమాండ్ల అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డిని కలుస్తామని తెలిపారు.

ఆగస్టు 9న సురాజ్య ఉద్యమాన్ని ప్రారంభించిన నాటినుంచీ 90కి పైగా పట్టణాలలో సురాజ్య వర్క్‌షాపులు, రౌండ్‌టేబుల్ సమావేశాల్ని నిర్వహించినట్టు జేపీ తెలిపారు. పార్టీలకతీతంగా సాగిన ఈ ఉద్యమం అన్ని రాజకీయ పార్టీల నేతల్నీ ఆకర్షించిందని, వేలాదిమంది యువత, విద్యార్థులను అమితంగా ప్రభావితం చేసిందని తెలిపారు.

సురాజ్య ఉద్యమ తదుపరి దశలో మన ఊళ్ళో సురాజ్యం పేరుతో ప్రజామున్సిపల్ కౌన్సిల్ ఏర్పాటు, రాజకీయాల స్వభావాన్ని మార్చేందుకు చేపట్టాల్సిన అంశాలపై 1లక్షమందిదాకా యువతకు సమగ్ర శిక్షణను అందించేందుకు స్టీరింగ్ కమిటీ కార్యాచరణను చేపడుతుందని జేపీ తెలిపారు. ఈవేళ రాష్ట్రంలో, దేశంలో నడుస్తున్న రాజకీయాల తీరుతో తీవ్రనిరాశానిస్పృహలో కూరుకుపోయిన కోట్లాదిమంది ప్రజలకు సురాజ్య ఉద్యమం ఒక స్పష్టమైన పరిష్కారాన్ని అందిస్తుందని జేపీ తెలిపారు.

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు చెన్నమనేని రాజేశ్వరరావు మాట్లాడుతూ, సురాజ్య ఉద్యమానికి వస్తున్న స్పందన ఊహించినదానికంటే ఎక్కువగా ఉందన్నారు. పరస్పర రంధ్రాన్వేషణలకు దిగకుండా సమష్టికృషితో మార్పు కోసం కృషి చేయటం ఈవేళ మనందరి బాధ్యత అన్నారు.

ఎంఎల్‌సీ ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ మాట్లాడుతూ, సురాజ్య ఉద్యమ డిమాండ్లను ఏ రాజకీయ పార్టీ కూడా వ్యతిరేకించటం లేదు కాబట్టి వాటి తక్షణ అమలుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ప్రధాన ఎన్నికల అధికారి కాకి మాధవరావు మాట్లాడుతూ, ప్రస్తుత వ్యవస్థలోని అవకతవకలను మనం మౌనప్రేక్షకుల్లా సహించటం అర్థరహితమన్నారు. చక్కదిద్దుకునేందుకు పౌరసమాజం ముందుకు రావాలన్నారు.

హెచ్ఎంటీవీ, ది హాన్స్ ఇండియా పత్రిక చీఫ్ ఎడిటర్ కె. రామచంద్రమూర్తి మాట్లాడుతూ, విద్య, ఆరోగ్యరంగాలను పటిష్ఠపరిచి నాణ్యతాప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు నియంత్రణాసంస్థల్ని ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు.

మాజీ ఎంపీ సోలిపేట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, స్థానిక ప్రభుత్వాల పట్ల రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్యం యథేచ్ఛగా కొనసాగుతోందన్నారు. సురాజ్య లక్ష్యాన్ని సాకారం చేసే స్థాయి అపారమైన విశ్వసనీయత స్టీరింగ్ కమిటీ సభ్యులకుందని రావు చెలికాని అన్నారు. జర్నలిస్టులందరూ సురాజ్య ఉద్యమానికి అండగా నిలుస్తారని ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు డి. సోమసుందర్ ప్రతిజ్ఞ చేశారు. సురాజ్య ఉద్యమ డిమాండ్లను ఆలస్యం లేకుండా సాధించాల్సిన అవసరముందని లోక్‌సత్తా ఉద్యమసంస్థ నేత టి.ఎల్ నరసింహారావు అన్నారు.

సురాజ్య తక్షణ డిమాండ్లను స్టీరింగ్ కమిటీ సభ్యులు పత్రికలకు విడుదల చేశారు. ■



# సురాజ్యం డిమాండ్స్ ప్రకటన

### I. అవినీతి నిరోధానికి తగిన కొత్తలోకాయుక్త చట్టం

రాష్ట్రంలో వివిధ స్థాయిలలో పెచ్చుమీరుతున్న అవినీతిని నిరోధించడానికి తగిన అధికారాలు, వ్యవస్థలు గల కొత్త లోకాయుక్త చట్టాన్ని వెంటనే తేవాలి. లోకాయుక్త పరిధిలో ఎసిబి, స్వతంత్రప్రాసిక్యూషన్, ఆస్తుల జప్తు ఈచట్టంలో అంతర్భాగాలు కావాలి.

### II. (ఎ) ప్రభుత్వ సేవల హక్కు చట్టం

రాష్ట్రప్రభుత్వ కార్యాలయాలు అందించాల్సిన సేవలను ప్రజలు హక్కుగా పొందడానికి చట్టం తేవాలి. ప్రభుత్వ కార్యాలయాల వారీగా సిటిజన్స్ ఛార్టర్స్ ప్రకటన, గడువులోగా సేవలు అందించే ఏర్పాటు, గడువు మీరితే దరఖాస్తు దారునికి రోజుకు రూ॥100 పరిహారం, సేవలు అందించని వారికి జరిమానాలు, సకాలంలో అందించిన వారికి బహుమానాలు వుండే విధంగా ఈ చట్టం తేవాలి.

#### (బి) ప్రభుత్వకార్యాలయాల కార్యకలాపాల సమాచారం

సమాచార హక్కుచట్టం 4.1(బి) ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం విధిగా తన కార్యకలాపాల సమాచారాన్ని ప్రజలకు అందించాలి. ఈ చట్టంలో సూచించిన 16 అంశాలపై సమగ్ర సమాచారాన్ని ప్రతి కార్యాలయం పుస్తకరూపంలో ప్రచురించి అందరికీ అందుబాటులో వుంచాలి.

### III. స్థానిక ప్రభుత్వాల ద్వారా కనీస వసతులు

(ఎ) పంచాయితీలకు, మున్సిపాలిటీలకు వెంటనే ఎన్నికలు నిర్వహించి ప్రజాప్రతినిధుల పాలన తేవాలి.

పంచాయితీలకు, మున్సిపాలిటీలకు 73,74 రాజ్యాంగ సవరణ ప్రకారం విధులు, నిధులు, సిబ్బందిని దఖలు పర్చాలి. నిర్దిష్టంగా అధికారాల బదిలీ చెయ్యాలి.

(బి) అందరికీ శుద్ధిచేసిన మంచినీరు, ఈగలు, దోమలు లేని పారిశుద్ధ్యం, పక్కా రోడ్లు, కోతలు లేని గృహవిద్యుత్ అందిచే ఏర్పాటు చెయ్యాలి. తలసరి రూ॥ 1000కి తగ్గకుండా రాష్ట్ర బడ్జెట్‌లో 10 శాతం నిధులు స్థానిక ప్రభుత్వాలకు గ్రామపంచాయతి, మున్సిపల్ వార్డుస్థాయిలో నేరుగా అందించాలి.

(సి) స్థానిక ప్రభుత్వాలలో అవినీతి నిరోధానికి జిల్లా స్థాయిలో అంబుడ్స్‌మన్ వ్యవస్థను ఏర్పాటు చెయ్యాలి.

### IV. మంచి ప్రమాణాల విద్య, ఆరోగ్య సేవలతో మానవాభివృద్ధి

పేదరికం తొలగాలంటే, కులాల అంతరాలు పోవాలంటే ప్రతి బిడ్డకి మంచి ప్రమాణాల విద్య ఒక్కటే పరిష్కారం. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యపైన తలసరి ఏడాదికి రూ॥18,000 ఖర్చు పెడుతున్నా, విద్యాప్రమాణాలు నాసిగా ఉన్నాయి. సమూలంగా పాఠశాల విద్యని సంస్కరించి, ప్రతిఏడు స్వతంత్రసర్వేలు జరిపి, విద్యాప్రమాణాలు పెంచాలి. అలాగే ప్రాథమిక ఆరోగ్యం కుటుంబ ఆరోగ్యం అధ్వాన్నస్థితిలో ఉన్నాయి. నివారించదగ్గ వ్యాధులకి ప్రజలుగుర్రై విపరీతమైన వేదననుభవిస్తున్నారు. కుటుంబ ఆరోగ్య వ్యవస్థ సమూలంగా క్షాళన చేసి సామాన్య ప్రజలకి, మధ్యతరగతికి రోజువారి ఆరోగ్య సేవలు అందే ఏర్పాటు చేయాలి.

### V. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినానికి ప్రభుత్వ ప్రచారం

ఐక్యరాజ్యసమితి అవినీతి వ్యతిరేక కన్వెన్షన్‌లో భారతదేశం భాగస్వామిగా వుంది. డిసెంబరు 9, అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినానికి ప్రభుత్వం విశేష ప్రచారాన్ని కల్పించాలి. అంతర్జాతీయ మహిళాదినోత్సవం, అక్షరాస్యతా దినోత్సవాలకు ఇచ్చినట్లుగానే దీనికి ప్రభుత్వం అధికారిక ప్రచారాన్ని ఇవ్వాలి. అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వశాఖలు ఇందులో పాలుపంచుకునేలా చర్యలు తీసుకోవాలి. ■

# సురాజ్య ఉద్యమం

## తక్షణ కార్యక్రమాలు

### 2012 నవంబరు 16న హైదరాబాద్ జరిగిన రాష్ట్ర సారథ్యసంఘం సమావేశ నిర్ణయాలు

1. సురాజ్య ఉద్యమం వివిధ పట్టణాలకు రౌండ్‌టేబుల్స్ రూపంలో విస్తరించింది. దాదాపు 90 పట్టణాలు / నగర ప్రాంతాలలో రౌండ్‌టేబుల్స్ జరిగాయి. ఇందులో ఆయా పట్టణాల ప్రముఖులు, వివిధ పార్టీల ప్రతినిధులు విద్యాసంస్థలు, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. మొత్తం మీద ఈ రౌండ్‌టేబుల్స్‌లో 10,000 మంది పాల్గొని ఈ ఉద్యమంలో భాగస్వాములమౌతామని ప్రకటించారు.

ఆ తర్వాత అనేక విద్యాసంస్థలలో విద్యార్థులకు అవగాహన కల్పించడానికి సమావేశాలు, చర్చాగోష్టులు సాగుతున్నాయి. ఇప్పటికే దాదాపు 50,000 మంది విద్యార్థులకు సురాజ్య సందేశాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూనే మన ఊళ్లో సురాజ్యం పేరుతో పట్టణాలలో ప్రజా మున్సిపల్ కౌన్సిల్స్ ఏర్పాటు ప్రారంభం అయింది. ఈ నేపథ్యంలో సురాజ్య ఉద్యమ భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించుకోవాలి. ముందుగా ప్రకటించిన విధంగా ఆగస్టు 9న ప్రారంభమైన ఈ ఉద్యమం డిసెంబరు9 తో తొలిదశ ముగుస్తుంది.

**1. తక్షణ కార్యక్రమాలు :**

ఎ) అన్ని పట్టణాలలో ప్రజామున్సిపల్ కౌన్సిల్స్ ఏర్పాటును త్వరితం చెయ్యాలి. నవంబరు నెలాఖరులోగా వాటిని పూర్తిచెయ్యాలి.

బి) విద్యార్థులలో మంచి స్పందన కనిపిస్తున్నది. అందుచేత వివిధ కళాశాలల్లో సభలు, సమావేశాలు, చర్చాగోష్టులు కొనసాగించాలి.

**2. డిమాండ్స్ ప్రకటన :** సురాజ్య ఉద్యమ తక్షణ డిమాండ్స్‌ను రూపొందించి నవంబరు 27వ తేదీన ప్రకటించటం జరుగుతుంది. తర్వాత ప్రభుత్వానికి ఒక మెమోరాండం ఇవ్వడం జరుగుతుంది. పట్టణాలలో ఈ డిమాండ్లపై ప్రచారాన్ని ఉధృతం చెయ్యాలి.

**3. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేకదినం - సురాజ్యం మార్చ్**

డిసెంబరు 9 అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం సందర్భంగా సురాజ్యం కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించడానికి సన్నాహాలు చెయ్యాలి. డిసెంబర్ 9, 8 తేదీలు ఆదివారం, రెండవ శనివారం సెలవులు అయినందున పట్టణస్థాయిలో అన్ని విద్యాసంస్థలతో సంప్రదించి ఆయా పట్టణాలలో తేదీలను నిర్ణయించుకోవాలి. డిసెంబరు 5,6,7 తేదీలలో అన్ని పట్టణాలలో వేలసంఖ్యలో విద్యార్థులతో, పుర ప్రముఖులతో, స్వచ్ఛంద సంస్థలతో సురాజ్యం మార్చ్‌లను నిర్వహించాలి.

**4. మూడు రోజుల నిరాహార దీక్షలు :** సురాజ్యఉద్యమ తక్షణ డిమాండ్స్ విస్తృతప్రచారం కల్పించడానికి ప్రజలందరి దృష్టిని సురాజ్యఉద్యమం వైపు ఆకర్షించడానికి తొలిదశ ఉద్యమానికి తగిన ముగింపు ఇవ్వడానికి వీలుగా డిసెంబరు 5-7 తేదీల మధ్య మూడురోజులపాటు హైదరాబాద్‌లో నిరాహార దీక్షలు జరుగుతాయి. హైదరాబాద్‌లో రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు, ఇతర ప్రముఖులు పాల్గొంటారు. వివిధ పట్టణాలలో నిరాహార దీక్షలు, ధర్నాలు, సురాజ్య శిబిరాల రూపంలో మద్దతు కార్యక్రమాలు నిర్వహించాలి.

**5. కొనసాగింపు కార్యక్రమాలు : డిసెంబరు 9 తర్వాత**

ఎ) సురాజ్య ఉద్యమాన్ని పట్టణాలలో ఏర్పడిన ప్రజామున్సిపల్ కౌన్సిల్స్ కార్యకలాపాల రూపంలో కొనసాగించాలి. సురాజ్య ఉద్యమ లక్ష్యాలను ప్రచారం చెయ్యడానికి, పట్టణ ప్రజల తక్షణ సమస్యలపై స్పందించడానికి, పట్టణ సమగ్రాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు ఈ ప్రజాకౌన్సిల్స్‌ను వేదిక చేసుకోవాలి. సురాజ్య ఉద్యమం లో భాగస్వాములైన వారందరికీ ఇదొక నిత్య కార్యక్రమం అవుతుంది.

బి) సురాజ్య వలంటీర్ల నమోదును కొనసాగించాలి. వారికి ఉద్యమంపై అవగాహన కల్పించాలి. దీర్ఘకాలం ఉద్యమాన్ని సాగించడానికి తగిన బృందంగా వీరిని తీర్చిదిద్దాలి.

ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాల్సిందిగా పట్టణ సురాజ్య ఉద్యమ కమిటీలకు, విద్యాసంస్థలకు, విద్యార్థులకు, స్వచ్ఛంద సంస్థలకు భాగస్వాములైన ప్రముఖులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. ■

లోకసత్తాటైమ్స్ పాఠకులకు మరియు కార్యకర్తలకు

**ఉగాది మరియు శ్రీరామనవమి శుభాకాంక్షలు**



ఈ **ఉగాది** ప్రజలలో కొత్త సరికొత్త ఆశలతో సుఖశాంతులతో
కలసిమెలసి వుండాలనీ ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ....



మీ...
**శనివారపు జయచంద్రారెడ్డి (బాబు)**
*లోకసత్తా కార్యకర్త*
**విజయభారతి ఎంటర్‌ప్రైజెస్,**
మదనపల్లి, చిత్తూరు జిల్లా సెల్ : 98480 32720








## విద్యాసంస్థలకు, విద్యార్థులకు విజ్ఞప్తి

డిశంబర్ 9 అంతర్జాతీయ అవినీతి దినం సందర్భంగా **'సురాజ్యం మార్చ్'** నిర్వహించుకుందాం. డిశంబర్ 9, 8 తేదీలు ఆదివారం, రెండవ శనివారం అయినందున సురాజ్యం మార్చ్‌ని డిశంబరు 5,6,7 తేదీలలో పట్టణంలో విద్యాసంస్థల వీలునుబట్టి స్థానిక పట్టణ సురాజ్య కమిటీలు నిర్ణయించిన ఏదో ఒకరోజు  నిర్వహించుకోవాలి. విద్యార్థినీవిద్యార్థులు, అన్ని విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు తమ తమ బ్యానర్లతో సురాజ్యం మార్చ్‌లో పాల్గొనాల్సిందిగా కోరుతున్నాం.

**సుపరిపాలన మన పౌర హక్కు - సురాజ్యం మన జన్మహక్కు**
**సురాజ్యం మార్చ్ .... అందరికీ స్వాగతం**
**రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి నిర్వహిద్దాం**

# సురాజ్య దీక్షకు, డిమాండ్లకు

## కాంగ్రెస్, తెదేపా, వైకాపా, తెరాస, బీజేపీ, సీపీఐ మద్దతు

పార్టీ రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న సురాజ్య ఉద్యమం డిమాండ్లకు, ఆ డిమాండ్లపై ప్రజలను చైతన్యపరిచి సమీకరించేందుకు ఉద్యమ కన్వీనర్ డా॥ జయప్రకాష్ నారాయణ్ నేతృత్వంలో సురాజ్య సారథ్య సంఘ సభ్యులు డిసెంబర్ 5,6,7 తేదీలలో ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద జరపనున్న నిరాహారదీక్షకు కాంగ్రెస్, తెదేపా, వైకాపా, తెరాస, బీజేపీ, సీపీఐ సోమవారం సంఘీభావాన్ని ప్రకటించాయి.

రాష్ట్రంలో అవినీతి నిరోధానికి బలమైన, స్వతంత్ర ప్రతిపత్తిగల కొత్త లోకాయుక్త ఏర్పాటు– పౌరసేవల హక్కు చట్టం, ప్రజలకు వారు నివసించే చోట మంచి వసతుల కోసం రాష్ట్రబడ్జెట్‌లో 10శాతం నేరుగా మునిసిపాలిటీలకు, పంచాయతీలకు కేటాయించటం, వివక్షలేకుండా అందరికీ ఎదిగే, తలెత్తుకు బతికే అవకాశాల కోసం అందరికీ మంచిప్రమాణాల విద్య, ఆరోగ్యం అందించటం– అనే సురాజ్య ప్రాథమిక డిమాండ్లపై సురాజ్య జనచైతన్య నిరాహార దీక్షను జేపీ, ఇతర ఉద్యమ సారథ్య సంఘ సభ్యులు చేపడుతున్నారు.

సురాజ్య ఎజెండాకు పూర్తి మద్దతునిస్తున్నామని, దీక్షలో కూడా పాలుపంచుకుంటామని, దీక్ష సమయంలో జిల్లాలలో జరిగే సురాజ్య కార్యక్రమాలకు కూడా తమ జిల్లా శాఖలు సంఘీభావం తెలుపుతాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. నారాయణ చెప్పారు. సురాజ్య డిమాండ్లకు సూత్రప్రాయ మద్దతునిస్తున్నామని, ప్రభుత్వం వీటిని పరిశీలించి సాధ్యమైనంత మేర నెరవేర్చేలా కృషి చేస్తానని పీసీసీ అధ్యక్షుడు, మంత్రి బొత్స సత్యనారాయణ హామీ ఇచ్చారు. సురాజ్య డిమాండ్లకు, దీక్షకు వైకాపా గౌరవ అధ్యక్షురాలు వైఎస్ విజయలక్ష్మి సంఘీభావం తెలిపారు. తెలుగుదేశం పార్టీ తరుపున సురాజ్యకు, ఉద్యమ సంఘం దీక్షకు పూర్తి మద్దతును ప్రకటిస్తున్నామని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి కళా వెంకట్రావు తెలిపారు. అధికార వికేంద్రీకరణకు ఇప్పటికే ఆలస్యమైందని, సురాజ్యకు సంపూర్ణ మద్దతునిస్తున్నామని టీఆర్ఎస్ అధ్యక్షుడు కె. చంద్రశేఖర రావు చెప్పారు. సురాజ్య డిమాండ్లను ఆహ్వానిస్తున్నామని, దీక్షకు మద్దతునిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి కూడా సురాజ్య ఉద్యమానికి, దీక్షకు మద్దతు తెలిపారు. సీపీఎం రాష్ట్రనేతలను కూడా ఈరోజు కలుస్తామని, మిగిలిన రాజకీయ పార్టీలను సైతం కలిసి సురాజ్య డిమాండ్లకు, దీక్షకు మద్దతు కోరతామని సారథ్య సంఘం సభ్యులు తెలిపారు.

వివిధ రాజకీయ పార్టీలను కలిసి మద్దతు కోరిన బృందంలో సురాజ్య సారథ్య సంఘం సభ్యులు చెన్నమనేని రాజేశ్వరరావు, కాకి మాధవరావు, కె. పద్మనాభయ్య, డా॥ రావు చెలికాని, రామకృష్ణం రాజు, కె. శ్రీనివాసరెడ్డి, టి.ఎల్ నరసింహారావు, డి.వి.వి.ఎస్ వర్మ, సురాజ్య దీక్ష సమన్వయకర్త కటారి శ్రీనివాసరావు ఉన్నారు. ■

**ఉద్యమానికి పార్టీల మద్దతు ఎలా ఉంది...**

పార్టీలకతీతంగా ప్రారంభించిన ఉద్యమం ఇది. సంఘీభావంగా ఉద్యమంలో పాల్గొంటామని అన్ని పార్టీలు ముందుకు వచ్చాయి. ఆయా పార్టీల నేతలు దీక్షకు సంఘీభావం తెలిపేందుకు వస్తామని చెప్పారు.

**మూడు రోజుల దీక్ష ద్వారా ఏం చెప్పదల్చుకున్నారు...**

సురాజ్య ఉద్యమంలో తిట్లు, దూషణలు, బెదిరింపులుండవు. తుది గడువులు లేవు. ప్రభుత్వంపై దండయాత్ర కాదు ఇది. ప్రశాంతంగా దీక్ష నిర్వహించి ప్రజల్లో చైతన్యం కలిగిస్తాం. బలమైన లోకాయుక్త చట్టం, స్థానిక సంస్థలకు 10 శాతం నిధులు, పౌరసేవల హక్కుల చట్టం అవశ్యతకతను, వ్యవస్థను మార్చే ఆలోచనను ప్రజల్లో రేకెత్తిస్తాం.

**అన్నాహజారే, కేజ్రివాల్ దీక్షలు చేస్తున్నారు... ఇక్కడ మీరు చేపట్టారు.. వీటి మధ్యపోలిక ఉందా?**

అందరి లక్ష్యాలూ ఒకటే. కానీ, పోరాటం చేసే తీరులో తేడాలు ఫలితాలపై ప్రభావం చూపుతాయి. హజారే, కేజ్రివాల్ పోరాటంతో బలమైన లోకాయుక్తకు బీజం పడినా... ఉద్యమంలో గొడవల కారణంగా రాష్ట్రాల్లో లోకాయుక్త ఏర్పాటును కేంద్ర చట్టం నుంచి తీసేశారు. లోక్‌సత్తా ఇందుకు భిన్నంగా ఫలితాలు సాధించేలా నిర్మాణాత్మకంగా ఉద్యమిస్తుంది. ■


Best Wishes...
☎ : (H) 272323, (R) 272324
సజన నర్సింగ్ హోమ్
డా॥ గోగినేని సాంబశివరావు, M.B.B.S.
ఫిజిషియన్ & సర్జన్,
పల్నాడురోడ్, వినుకొండ - 522 647.


Best Wishes
SRI AYYAPPA ROCK DRILLERS
6 1/2 ", 6,", 41/2 " Borewell Contractors
D.No. 4-1-1, Main Road, Beside Harihar Mahal
Kotetapadu, GUNTUR-522 007
N. Seshagiri Rao
Ph : (0863) 2355692 (O)
Cell : 098481 35692

# జన చైతన్యదీప్తిగా జేపీ సురాజ్య దీక్ష

**- బండారు రామ్మోహన్‌రావు**

డిసెంబర్ 5, 2012వ తేదీన ఉదయం 8.00గంట లౌతుంది. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌ముందర ధర్నాచౌక్ కొత్తశోభను సంతరించుకుంది. ఇందులో ప్రత్యేకత ఏముందీ అంటే "అలుగుటయే ఎరుంగని అజాతశత్రువు అలిగిననాడు" అన్నట్లు ప్రజాస్వామ్యంలో లోపాలుంటే మరింత ప్రజాస్వామ్యమే సరైన మందు అనే డా॥జయప్రకాష్‌నారాయణ్ గారు తన జీవితంలో, ఉద్యమ బాటలో మొదటిసారి మూడురోజుల నిరాహారదీక్షకు కూర్చోవడమే కాకుండా దీనికి మరోక ప్రత్యేకతుంది. ఈ దీక్షకి నిరాహార దీక్ష అని పేరు పెట్టకుండా జన చైతన్య దీక్ష అనే పేరును పెట్టడమే. 'జనం తలుచుకుంటే కానిదేముంది' అనే స్ఫూర్తితో ఆ జనమే పట్టించుకోకపోతే జరగాల్సిన మంచికూడా చెడై కూర్చుంటుందనీ ఆలోచనతో ఈ దీక్షను సురాజ్యఉద్యమం చేపట్టింది.

ఆనాడు గాంధీగారు కూడా ఆనాటి కార్మికుల చైతన్యమే లక్ష్యంగా తన కడుపు మాడ్చుకుని నిజాన్ని వారికి అర్ధమయ్యేలా చేశారు. అలాగే 'అవినీతిగురించి, పాలన గురించి, ప్రజల జీవితాల గురించీ అందరూ మాట్లాడతారు కానీ ఎవరూ పట్టించుకోరు' అన్నచందాన ప్రజలు ఎవరిదారిన వారు పోతుంటే నిత్యజీవిత సంగ్రామంలో పడి పట్టించుకోవడం మానేసినా ఫరవాలేదు. కానీ "ఇదిమారదు... మారాలంటే మరో మహాత్మాగాంధీనో, భగత్‌సింగో రావాలి. వారు వచ్చినా... 'చచ్చినా ఈ వ్యవస్థ మారదనే' సినిసిజం లోనే ప్రజలు వెళ్ళిపోతే... అవినీతి గురించి 'ఎవరు తినలేదండీ' అనే నిర్వేదం వలకబోస్తే దేవుడా రక్షించు నా దేశాన్ని, నా ప్రజలను అని దేవుడి మీద భారం వేసి ఊరుకోవడం కాదు, ప్రజలకు అర్థం కాకపోతే మళ్ళీ మళ్ళీ చెప్పాలి... వారికర్థం అయ్యేదాకా అనే మాటలే ఈ దీక్షకు స్ఫూర్తి.

ఇందిరాపార్కు చౌరస్తా నుండి అల్లంతదూరంలో సురాజ్యవేదిక కనిపిస్తుంది. మర్యాదకు, లోతైన ఆలోచనకు, స్వచ్ఛమైన స్ఫూర్తికి నిదర్శనంగా సురాజ్య జనచైతన్యదీక్ష వేదిక విశాలంగా, సముద్రపు నీలపు రంగులో సురాజ్యదీక్ష బ్యానర్ వెనకాల కట్టి వుంది. శ్వేతవర్ణంలో ముందర విశాలమైన టెంట్లు



టెంట్లు, కింద ఆకుపచ్చని తివాచీ- మధ్యన రెడ్‌కార్పెట్ స్వాగతం పలుకుతూ ఎర్ర తివాచి వేదిక ప్రారంభం నుండి, వేదికచివరి వరకూ... ధర్నాచౌక్ ఇరువైపులా చెట్లకూ,విద్యుత్ స్థంభాలకు, చివరికి నీళ్ళు, కొబ్బరికాయలు అమ్ముకునే చిల్లరవర్తకుల తోపుడు బళ్ళకూ జాతీయ జెండాలు కట్టివున్నాయి. తెల్లటి సైడ్‌వాల్స్ పై కూడా జాతీయజెండాలు మూడు రంగులు ప్రజాస్వామ్యసౌధానికి మూలస్తంభాల్లాగా కనపడుతున్నాయి.

సురాజ్యఉద్యమ వలంటీర్లు సురాజ్య టీషర్టులు వేసుకుని **'ఒక్కడైతే పొంటరే-ఒక్కటైతే ఉప్పెనే'** అనే మాటను నిజంచేస్తూ- జెండాలు, బ్యానర్లు కడుతూ హడావుడి చేస్తున్నారు. వేదిక ప్రారంభంలో సురాజ్య ఎగ్జిబిషన్- దాని ఎదురుగా మీడియా సహకారానికి మీడియా రూం, ఇలా ఏర్పాట్లన్ని పగడ్బందీగా జరిగాయి.

పది గంటలకల్లా మెల్లమెల్లగా జనం పెరుగుతున్నారు. చారిత్రాత్మక సురాజ్య ఉద్యమ దీక్షలో తామూ పాలుపంచుకొని అందులో భాగం కావాలని యువత, మహిళలు, సీనియర్ సిటిజన్స్ ఇలా సమాజంలోని అన్ని వర్గాలు, కులాలు, అందరూ జమవుతున్నారు.

దీక్షా సమయం అసన్నమైంది సురాజ్యఉద్యమ రథసారధి డా॥జయప్రకాష్‌నారాయణ్ ఇందిరాపార్కు చౌరస్తాలో నల్లప్యాంటు, తెల్లషర్ట్‌తో కారుదిగగానే సురాజ్యఉద్యమ కార్యకర్తలు పెద్దపెట్టున జాతీయజెండాలతో స్వాగతం పలుకుతూ ఉద్యమ నినాదాలు చేస్తూ ఊరేగింపుగా దీక్షాస్థలికి వారిని తీసుకువచ్చారు. జేపీ వేదిక వద్దకు చేరగానే లోక్‌సత్తా ఉద్యమ సంస్థ కార్యకర్తలు, ఈ పదహారేళ్ళ ఉద్యమాల్లో కలసివచ్చి చేయిచేయీ కలిపి, కదంతొక్కిన సహచరులు ఎందరినో ఆప్యాయంగా పలకరిస్తూ జేపీ ముందుకు సాగారు. చిరునవ్వులు, ఆలింగనాలు, అనుభూతులు... ఎన్నెన్నో. కార్యక్రమం ప్రారంభానికి ముందు సురాజ్య ఎగ్జిబిషన్ రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు ప్రారంభించారు. పక్కనే వివిధ పార్టీల నాయకులు సురాజ్య ఉద్యమ కార్యకర్తలతో ఎగ్జిబిషన్ సారాంశాల్ని, విశేషాలను సురాజ్య ఉద్యమ కార్యకర్త బండారు రామ్మోహన్‌రావు వారికి వివరించారు.

## స్వాహారాజ్యంలో అన్నీపాములే...
## సురాజ్యంలో అన్నీ నిచ్చేనలే....

సురాజ్య ఎగ్జిబిషన్‌లో మొదటి స్లైడ్ స్వాహారాజ్యంలో అన్నీ పాములే ఎలా వుంటాయో, సురాజ్యంలో అన్నీ నిచ్చేనలే ఎలా వుంటాయో వివరించడంతో మొదలవుతుంది. ఆ తర్వాత ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, మన ఊళ్లో మంచివసతులు, ధన రాజకీయం, ఓటు రాజకీయం, అవినీతి అభివృద్ధి, ఎన్నికల సంస్కరణలు పాలనా సంస్కారణలు, రాజకీయ సంస్కరణలను వివరించే ఫొటోలతో ఎగ్జిబిషన్ అందరినీ ఆకర్షించింది. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 9 నుండి మొదలైన డిసెంబర్ 9తో ముగిసే సురాజ్యఉద్యమంలో చేపట్టిన రౌండ్‌టేబుల్ సమావేశాలు, ప్రజాకౌన్సిల్స్, విద్యార్థుల సురాజ్య ర్యాలీలు, సమావేశాల ఫొటోఎగ్జిబిషన్ సురాజ్య ఉద్యమ ప్రస్థానాన్ని కళ్ళకట్టినట్లు చూపించింది. దీక్షకు హాజరైన ప్రతీ రాజకీయ పార్టీ నాయకులూ, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, యువత, విద్యార్థినీ, విద్యార్థులు మొదట ఈ ఎగ్జిబిషన్ చూసే సభాప్రాగణంలోకి అడుగుపెట్టారు. దీక్షలో వారి వారి ప్రసంగాలలో ఈ ఎగ్జిబిషన్‌ను ప్రస్తావించకుండా వుండలేకపోయారు. వారిని ప్రభావితం చేసిన ఎగ్జిబిషన్‌లోని అంశాలతోనే తమ ప్రసంగాన్ని మొదలుపెట్టడమో పూర్తిచేయడమో చేశారు.

## దీక్ష ప్రారంభం

సరిగ్గా ఉదయం 11.00 గంటలకు డా॥జేపీ జనచైతన్య దీక్షకు ఉపక్రమించారు. రాజకీయ దురంధరుడు, విప్లవపోరాట యోధుడు, కమ్యూనిస్టు గుణదీపికలా భావించే చెన్నమనేని రాజేశ్వరరావు జేపీకి నూలుదండ వేసి దీక్షను ప్రారంభింప చేశారు. జేపీ సారధ్యంలో సురాజ్య ఉద్యమ సభ్యులు చేపట్టిన దీక్షకు సంఘీభావం తెలపడానికి రాష్ట్రం నలుమూలల నుండి రాజకీయపార్టీలే కాదు, రైతుసంఘాల నాయకులు, స్వచ్ఛందసంస్థలు, విద్యార్థి, కార్మిక సంఘాల నేతలు, ప్రతినిధులు తరలివచ్చారు. ఈ దీక్ష వ్యక్తులకు, పార్టీలకు, కులాలకీ వ్యతిరేకం కాదని కేవలం జనచైతన్యం కోసమేనని డా॥జేపీ తన ప్రసంగంలో స్పష్టం చేశారు. సురాజ్య ఉద్యమ డిమాండ్లను మరోమారు ఏకరువుపెట్టారు. ఎఫ్.డి.ఐ.లు వుండాల వద్దా, నగదు బదిలీ అవసరమా-లేదా, సబ్సిడీలు కొనసాగించాలా..? వద్దా...? లాంటి పాక్షిక రాజకీయ అంశాలపై చర్చ కాకుండా ఈ సురాజ్య ఉద్యమ లక్ష్యాలు దీర్ఘకాలికమైనవని జేపీ వివరించారు. మౌలికమైన ఈ లక్ష్యాలతో మనమందరం కలసి పనిచేయాలని ఆయన పౌరసమాజాన్ని కోరారు. **"విషయ పరిజ్ఞానంతో సంఘటితంగా ఉద్యమిస్తే"** తప్పక మన సురాజ్య కలలు సాకారమవుతాయని వేదిక మీద ప్రసంగించిన పెద్దలు సెలవిచ్చారు. సమాజమున్నంత సేపు

సమస్యలు వుంటాయనీ మరింత మెరుగైన జీవితం కోసం రోజురోజుకూ మన లక్ష్యాలు, ఆశయాలు, పెంచుకుంటూ పోవాలని వారు పిలుపునిచ్చారు. ఒక్క చిటిక వేస్తే సమాజంలోని సమస్యలు క్షణంలో తొలగిపోవని, ఓర్పుతో, నేర్పుతో ఈ లక్ష్యాలను సాధించాలని వారు అన్నారు. నేటికీ, రేపటికీ తేడా వున్నట్లే మార్పు సహజమని కానీ ఆ మార్పు మరింత ప్రయోజనకరమైన మార్పు దిశగా ప్రయాణించాలని వారు అన్నారు. ఉద్యమ క్రమం ఎలా వుండాలంటే సమస్యలతోపాటు వాటి పరిష్కారాలవైపు ప్రజలను చైతన్యపరచాలనీ, భావప్రచారం తర్వాత ఆ లక్ష్యాల సాధనకై ఉద్యమం ఆ తర్వాత దాని అమలుకు ప్రజాస్వామీ కరణ అనే అంశాలను వక్తలు వివరించారు. మొదటిరోజు మొదలైన జనసంద్రం చివరివరకూ వరసగా మూడురోజులు కొనసాగింది. కళాశాలల, పాఠశాలల విద్యార్థినీవిద్యార్థులు జాతీయ జెండాలతో సురాజ్య ఉద్యమ నినాదాలతో కొన్ని వేలమంది ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు దీక్ష శిబిరాన్ని సందర్శించి జేపీతో పాటు ఇతర సురాజ్య ఉద్యమకారులను అభినందించారు.

## సురాజ్య సత్యపీఠంపై.....

మూడు రోజుల దీక్ష ఆద్యంతం ఏదో మొక్కుబడిగా, నీరసంగా కాకుండా నిత్యనూతనంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగింది. సురాజ్యఉద్యమ జనచైతన్యదీక్ష వేదిక అయిన 'సత్యపీఠం'పై ఎవరికీ వారు ఈ సురాజ్య సంగతులనే ప్రస్తావించారు. తమ మనసుల్లో గూడుకట్టుకున్న చైతన్యాన్ని దీప్తిలా వెలిగించారు. తాము ఇంతకాలం ఈ స్వాహారాజ్య విషయవలయమంలో ఎలా చిక్కిఉన్నామో వివరించారు. రోజూ పదుల సంఖ్యలో ప్రసంగించిన వక్తలందరూ సురాజ్య ఉద్యమాన్ని వేనోళ్ళ ప్రశంసించారు. లక్ష్యాల సాధనకు పార్టీలు, రాజకీయ సిద్ధాంతులకు అతీతంగా మద్దతునిస్తామని తెలిపారు. సురాజ్య సత్యపీఠంపై ఎక్కాక గుండెకవాటాలు తెరచుకోకుండా వుంటాయా అన్నట్లు వారినోటి నుండి అన్ని నిజాలే వచ్చాయి. **'ఇజాలుమరచి నిజాలను మాట్లాడించిన గొప్పదనం ఆ సత్యపీఠందే'.** మనం చెప్పే విషయాల్లో వాస్తవం వుంటే దానికి నిజాయితీ తోడైతే అ అంశానికి సమాజం మద్దతు వుంటుందనే దానికి ఇదే నిదర్శనం.

సురాజ్య దీక్షాస్థలి ఎప్పుడూ బోసిపోకుండా నిత్యచైతన్యంలా ప్రవాహంలా వచ్చేవారు, పోయేవారితో ఎప్పుడు నిండుగావుంది. సముద్రంలో ఒక అలవస్తే వెనక నుండి మరో అల నెట్టివేసినట్లు విద్యార్థినీ, విద్యార్థులు దీక్ష చేస్తున్న వారిని అభినందిస్తూ సాగిపోయారు. దీక్ష మొదలైన నాటినుండి సాగిన ఈ ప్రవాహం చలిలో నీరుగడ్డకట్టినట్లు మూడవ రోజు మధ్యాహ్నం దీక్షాస్థలి అంతా నిండిపోయి సురాజ్యదీక్ష ముగింపుకు సాక్షీభూతంలా నిలిచింది. **'అంతం కాదిది ఆరంభం'** అనే మాటకు జై కొడుతూ ఆ తరవాత కార్యాచరణకు వేదికై నిలిచింది. భవిష్యత్ కార్యాచరణను జేపీ ప్రకటించగానే సురాజ్య ఉద్యమ కార్యకర్తలలో ఉత్సాహం వెల్లివిరిసింది.

## పాటల పల్లవిలో సురాజ్య దీక్ష

పాటల పల్లవిలో సురాజ్య దీక్ష ఆద్యంతం ఉల్లాసంగా సాగింది. ప్రజాగాయకులు వంగపండు ప్రసాద్, నిసార్, రసమయి బాలకిషన్ బృందాలతో పాటు సురాజ్య ఉద్యమ పాటలతో ప్రాంగణం మొత్తం హోరెత్తింది. ఆహుతులను పాటలు ఉర్రూతలూగించాయి. ఒక్కక్షణం ఖాళీలేకుండా ఉపన్యాసానికీ, ఉపన్యాసానికి మధ్యన ఈ పాటలహోరు జనాన్ని కదం తొక్కించాయి. **'ఎంతకాలం.. ఎంతకాలం...ఇలా'** అనే పాట జనాన్ని ఆవేశ పరచడమే కాదు, ఆలోచింపజేసింది. మూడు రోజులదీక్షలో డా॥జేపీ అసలు అలసిపోయినట్లే కనిపిచలేదు. రోజూ మామూలుగానే పిడికెడు ఆహారం మాత్రమే తినే జేపీ ఈ నిరాహార దీక్ష తన కొకలెక్కా...అన్నట్లు కనిపించారు. మూడు రోజులూ వచ్చిన అతిథులను ఎదురువెళ్ళి, ఆహ్వానించడం, తనను కలిసే విద్యార్థులను, యువతను వేదిక మీద నిలబడే సాదరంగా చేతులుకలపడం చేశారు. మీడియా ఇంటర్వ్యూలకైతే కొదవలేదు. పగలనక, రాత్రనక మీడియా వాళ్ళు ఇంటర్వ్యూలు అడిగితే కాదనకుండా వారికి సురాజ్య ఉద్యమ లక్ష్యాలను దీక్షాస్థలి నుండి వివరించారు. మొదలెట్టగానే "ఖంగుమనే" జేపీ కంఠం మూడురోజుల దీక్ష ముగిసిన సమయానికి కూడా అలాగే వుంది. మరింత ఉత్సాహంగా స్ఫూర్తి నింపేలా ఆయన ప్రసంగం కొనసాగింది. దీక్షతో ఈ ఉద్యమం 'అంతం కాదని.. ఇది ఆరంభం మాత్రమే'నని ప్రకటించడంతో ముగిసింది. ఆ స్ఫూర్తి మరువకముందే ఈ సిరా ఆరకముందే మనందరం సురాజ్య ఉద్యమ లక్ష్యాలను ప్రజలకు మరింత చేరువ చేసేలా కార్యక్రమాలు రూపొందించుకోవాలి. అంతిమంగా ప్రజల నుంచే సురాజ్యం రావాలి. 'ఎవరోవస్తారని ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోయేకంటే' మనమే దానికి నడుంబిగించాలి. ఇదే దీక్షా సంకల్పం- అదే లక్ష్యం. ■

# ప్రజలు తల్చుకుంటేనే సురాజ్యం సాధ్యం: జేపీ

సురాజ్య ఉద్యమ నేతలతో కలిసి జయప్రకాష్ నారాయణ్ సంకల్పించిన మూడురోజుల సురాజ్య జనచైతన్య నిరాహార దీక్ష డిసెంబర్ 5 ఉదయం 11 గంటలకు ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద ప్రారంభమైంది.

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, సురాజ్య ఉద్యమ స్టీరింగ్ కమిటీ సభ్యులు చెన్నమనేని రాజేశ్వర్‌రావు ఈ దీక్షలో పాల్గొంటున్న వారికి నూలుదండలు వేసి జన చైతన్య దీక్షను ప్రారంభించారు. కాంగ్రెస్, తెలుగుదేశం, సీపీఐ, సీపీఎం, టీఆర్‌ఎస్ నేతలు కార్యక్రమంలో పాల్గొని తమ సంఘీభావం తెలిపారు.

**డిసెంబర్ 5**
**జన చైతన్య దీక్ష**
**విశేషాలు**

### జేపీ ప్రసంగం

స్వాతంత్ర్యం వచ్చి 65 ఏళ్లుదాటాక కూడా అవినీతి లేకుండా కనీస అవసరాలు అందించే వ్యవస్థల కోసం దేహీ అనే దుస్థితి నెలకొందని, అమాయకత్వంతో చేయిజాచే దైన్యంలో ఉన్న ప్రజలను వాళ్ల శక్తిని తెలుసుకునేలా చైతన్యవంతుల్ని చేసేందుకే సురాజ్య నిరాహారదీక్ష చేపట్టామని సురాజ్య ఉద్యమ కన్వీనర్ డా॥ జయప్రకాష్‌నారాయణ్ అన్నారు. "సమస్యకు మూలం రాజకీయ వ్యవస్థలోకన్నా సమాజంలోనే ఉంది. అందుకే సురాజ్య నిరాహారదీక్ష రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో వ్యతిరేకంగా కాదు, ఇది వ్యవస్థలో మార్పునకు మూలవిరాట్టులైన జనంలో చైతన్యం కోసమే. ప్రజలలోని నిరాశను, అమాయకత్వాన్ని, దైన్యాన్ని పారదోలి మార్పు కోసం వారిని కార్యదీక్షాపరుల్ని చేసేందుకే" అని జేపీ ప్రకటించారు.

"ప్రజలు తల్చుకుంటేనే ఏదైనా జరుగుతుంది. ప్రజలమద్దతుంటే ఏదీ విఫలమవదు. జనం తోడుగా రాకుండా ఏదీ విజయవంతమవదు" అని అబ్రహాం లింకన్ చెప్పిన మాటల్ని ఉటంకిస్తూ, ప్రజలు తల్చుకుంటేనే సురాజ్యం సాధ్యమవుతుందని జేపీ స్పష్టంచేశారు.

రాష్ట్రబడ్జెట్‌లో కేవలం 15 శాతం మేర ఉండే సంక్షేమపథకాల విషయంలో గొప్పలు చెప్పుకుంటూ ఒకరు రూ.2కు బియ్యం,మరొకరు రూ.1కి, మరొకరు ఫ్రీగా, ఇంకొకరు రూ.1 ఎదురు ఇస్తాం అని ప్రకటిస్తుంటే, జనం వాటి కోసం చేయిజాస్తూ మిగతా 85శాతం బడ్జెట్‌లో దోపిడీ గురించి ప్రజలు పట్టించుకోవటంలేదని అన్నారు.

"ఈవేళ రాష్ట్ర బడ్జెట్ 1లక్షా 50వేల కోట్లు. అందులో సంక్షేమపథకాలు 25,000 కోట్లు. మరి మిగిలిన 1లక్షా 25వేల కోట్ల మాటేమిటి? ప్రభుత్వం తన వంతు బాధ్యతగాచేపట్టాల్సిన విద్య, ఆరోగ్యం, శాంతిభద్రతల నిర్వహణ, చట్టబద్ధపాలన, రోడ్లు, రవాణా, విద్యుత్‌వంటి మౌలికవసతుల కల్పనలో ఘోరంగా విఫలమవుతున్నా మనం పట్టించుకోవటం లేదు. కనీసం చిన్నస్థలం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నా, జనన ధృవపత్రం తెచ్చుకోవాలన్నా దుంపతెగే పరిస్థితి నెలకొంది. ఏ ఆఫీసుకు పోయినా లంచంలేకుండా కాగితం ముందుకు కదలదు. 15శాతం బడ్జెట్‌తో చేపడుతున్న తాయిలాల కార్యక్రమాలను చూసి మోసపోతూ 85శాతం బడ్జెట్ డబ్బు రాజకీయ, అధికారగణం అవినీతిబారిన పడుతున్నా చూడలేని స్థితిలోవున్న ప్రజలను ఆలోచింప చేసేందుకే సురాజ్యఉద్యమాన్ని చేపట్టాం" అని పేర్కొన్నారు.

"1. అవినీతి అంతానికి బలమైన లోకాయుక్తను ఏర్పాటుచేయాలి. కేవలం లోక్‌పాల్ లేదా లోకాయుక్త వంటి పేర్లు తగిలిస్తే చాలదు. మనరాష్ట్రంలోని లోకాయుక్తకు రంగు,రుచి, వాసన లేదు. అలాంటివాటి స్థానంలో బలమైన, స్వతంత్ర ప్రతిపత్తి గల లోకాయుక్తను ఏర్పాటుచేయాలి. ఏసీబీ, సీబీఐ వంటి దర్యాప్తుసంస్థలకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించి స్వతంత్ర ప్రాసిక్యూషన్‌ను ఏర్పాటుచేయాలి. సర్కారుకు శ్రమలేకుండా ఈ సమగ్రచర్యలతో ఈ చట్టాన్ని తయారుచేసి అందించాం.

2. పౌరులకు రోజువారీ పౌరసేవలన్నిటినీ ఒక హక్కుగా అందించేందుకు సిటిజన్స్ ఛార్టర్‌ని ఏర్పాటుచేయాలి. నిర్ణీత గడువులోగా ఆ సేవను అందించలేకపోతే గడువుదాటాక రోజుకు రూ. 250 పరిహారం చెల్లించాలి. ఈ చట్టాన్ని కూడా సురాజ్య కమిటీ తయారుచేసి ముఖ్యమంత్రికి అందించింది.

3. విద్య, ఆరోగ్య రంగాలను సమూలంగా ప్రక్షాళన చేసి

అందరికీ ఎదిగే అవకాశాలు కల్పించేలా మంచి ప్రమాణాల విద్య, ఆరోగ్యాన్ని అందించాలి.

4. స్థానిక ప్రభుత్వాలకు అధికారాన్ని బదిలీచేసి రాష్ట్ర బడ్జెట్ నిధులలో 10 శాతం నేరుగా అందిస్తే జంషెడ్‌పూర్‌లో రక్షిత తాగునీటిని ఇచ్చినట్టు మనం దాదాపు 90శాతం సేవల్ని ప్రజలకు వారి భాగస్వామ్యంతోనే అందించవచ్చు" అని జేపీ డిమాండ్ చేశారు.

వీటితోపాటు ఎన్నికల వ్యవస్థలో డబ్బు, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు ఎన్నికల సంస్కరణల్ని చేపట్టి దామాషా ఎన్నికల పద్ధతిని తీసుకురావాలని జేపీ అన్నారు. "ఈవేళ జమ్మూకాశ్మీర్‌లో కూడా ఓటుకు నోటు పంచుతున్నారని వార్తలు వస్తున్నాయి. నేషనల్ కాన్ఫరెన్స్ ఓటుకు రూ.500 పంచితే, పీడీపీ రూ300 పంచిందని సమాచారం. ఓట్ల కొనుగోలు అక్కడ మొదలైందంటే ఇక ఆ రాష్ట్రం భారత్ నుంచి విడిపోదనే చెప్పేయొచ్చు. కాశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకూ వ్యాపించిన ఈ భ్రష్ట ఎన్నికల రాజకీయాన్ని మార్చేందుకు దామాషా ఎన్నికల వ్యవస్థను తేవాలి" అని జేపీ డిమాండ్ చేశారు.

యువతీయువకులు గ్రామాలకువెళ్లి అక్కడి విద్య, ఆరోగ్యం, స్థానిక స్వపరిపాలనపై అధ్యయనంచేయాలని జేపీ కోరారు. ఈ దిశగా కనీసం 1లక్షమంది యువతకు తగిన శిక్షణను సురాజ్య ఉద్యమం తర్వాతి దశలో భాగంగా అందిస్తామన్నారు.

మాజీ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కాకి మాధవరావు మాట్లాడుతూ, కేవలం నేతల మీద భారం వేసి ఎదురుచూడకుండా పౌరులు చొరవ తీసుకుంటే సుపరిపాలన సాధ్యమవుతుందన్నారు. పౌర ఉద్యమాలు ఇటీవల పశ్చిమాసియాలో నియంతృత్వ పాలనను కూలదోసిన విషయాన్ని గుర్తుచేశారు. డా॥ జేపీలాంటి పౌరులు తీసుకున్న చొరవవల్లే సమాచారహక్కు చట్టం, ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల వివరాల వెల్లడి వంటి మార్పులు సాకారమయ్యాయన్నారు. సుపరిపాలన కోసం అన్నిరాజకీయ పార్టీలూ కలిసి ఒక మహోద్యమంగా కలిసిరావాలని కోరారు.

సీపీఎం నేత, మాజీ ఎంపీ మధు మాట్లాడుతూ, కనీసం దోమల్నికూడా పారదోలలేని దుస్థితిలో స్థానిక ప్రభుత్వాలున్నాయని, స్థానిక పాలనను సమూలంగా మెరుగుపరిచే సురాజ్య డిమాండ్లకు మద్దతు పలుకుతున్నామన్నారు.

ప్రజలు రాజకీయాలకు దూరంగా ఉండకుండా చైతన్యవంతంగా బాధ్యత తీసుకుంటేనే మార్పు సాధ్యమవుతుందని, సురాజ్య ఉద్యమానికి మనసావాచా మద్దతు తెలుపుతున్నామని బీజేపీ నేత డా॥ లక్ష్మణ్ అన్నారు.

బెయిల్ కోసం రూ.100 కోట్లు ఖర్చు పెట్టే స్థాయిలో రాజకీయ అవినీతి జరుగుతోందని, దీన్ని అరికట్టేందుకు సురాజ్య ఉద్యమం డిమాండ్ చేస్తున్నట్టు బలమైన అవినీతి నిరోధక వ్యవస్థ ఏర్పాటుచేయాలని సీపీఐ నేత రామకృష్ణ డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ నాగేశ్వర్ మాట్లాడుతూ, చదువు ద్వారా ఎదిగే అవకాశాలు ఈతరంలో మునుపెన్నడూలేని స్థాయిలో వున్నాయని, అందుకే సురాజ్య డిమాండ్ల సాధనకు అందరూ కలిసికట్టుగా కదలాలని అన్నారు.

టీఆర్ఎస్ శాసనసభాపక్ష నేత ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, తెల్లరేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డుల సంఖ్య పెరగటం అభివృద్ధి కాదని, అవి మాకొద్దు అని తమ కాళ్ల మీద తాము నిలబడే అభివృద్ధి నమూనా రావాలని అన్నారు. దొంగలను దొరలుగా చూపిస్తున్న వ్యవస్థ మారాలని, ఈ దిశగా మొదలైన సురాజ్య ఉద్యమం క్రమంగా గొప్ప ఉద్యమంగా ప్రజాదరణ పొందుతుందని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ అధ్యక్షుడు ఎం. కోదండరెడ్డి, సెంటర్ ఫర్ మీడియాస్టడీస్ చీఫ్ భాస్కరరావు, అభ్యుదయ చిత్రాల దర్శకుడు ధవళ సత్యం తదితరులు పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపి ప్రసంగించారు.

వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, ముఖ్యగా యువత, కళాశాల విద్యార్థులు మద్దతు తెలిపేందుకు జనచైతన్య దీక్షావేదికను సందర్శించారు. సురాజ్య కార్టూన్లు, చిత్రాలతో కూడిన ఎగ్జిబిషన్ ప్రధానాకర్షణగా నిలిచింది. వంగపండు ప్రసాదరావు, నిసార్, శ్రీకాంత్ బృందం ఆలపించిన సురాజ్య పాటలు ఉత్తేజాన్నివ్వగా, ఆహ్లాదకరంగా, స్ఫూర్తిదాయకంగా సురాజ్య జనచైతన్య నిరాహార దీక్ష తొలిరోజు ప్రారంభమైంది.

తొలిరోజు దీక్షలో జేపీతోపాటు కార్తీక్‌చంద్ర, శ్యాంసుందర్‌రెడ్డి, డి. సోమసుందర్ (ఏపీయుడబ్ల్యూజే అధ్యక్షుడు), భాస్వంత్, ఎన్.కార్తీక్, ఇ.వంశీ, ఎలిజబెత్ శేషాద్రి (తమిళనాడు), కె. ఆంజనేయులు, ప్రవీణ్ (తమిళనాడు), డా॥ ఎస్.రాఘవులు, శ్రీమతి అన్నపూర్ణ, టి.ఎల్ నరసింహారావు (లోక్‌సత్తా ఉద్యమం), ఎ.ఆర్.కె చౌదరి, మురళీధర్, ఉప్పు సుధాకర్ (టి.జె.ఎ.సి) పాల్గొన్నారు. ■

# మంచిచదువుల కోసమే సురాజ్యఉద్యమం : జేపీ

ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద జయప్రకాష్ నారాయణ్, సురాజ్య నేతలు జరుపుతున్న మూడు రోజుల జనచైతన్య నిరాహార దీక్ష డిసెంబర్ 6 రెండోరోజుకు చేరుకుంది. కాంగ్రెస్ అధికార ప్రతినిధి, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ తులసిరెడ్డి, టీఆర్ఎస్ నేత కె. తారకరామారావు, సీపీఎం నేత వై.వి రావు, తదితరులు రెండోరోజు దీక్షాశిబిరాన్ని సందర్శించి జేపీకి సంఘీభావం తెలిపారు. వేలసంఖ్యలో విద్యార్థులు, యువత, వివిధ వర్గాల ప్రజలు పాల్గొనటం, వందేమాతరం నినాదాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సురాజ్య నిరాహార దీక్షావేదికలో ఉత్తేజకర వాతావరణం నెలకొంది.

**డిసెంబర్ 6**
**జన చైతన్య దీక్ష**
**విశేషాలు**

అంతకుముందు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వేదిక మీద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జేపీ, ఇతర నేతలు నివాళులర్పించారు.

రెండోరోజు దీక్ష సందర్భంగా హాజరైనవారినుద్దేశించి జేపీ మాట్లాడుతూ... బాబాసాహెబ్ ఆశయాలకు, సురాజ్య లక్ష్యాలకు ఎటువంటి భేదం లేదన్నారు. మంచిచదువును అందించటం ద్వారా వివక్షను తొలగించే ఏర్పాట్లు చేస్తారని ఆశించిన అంబేద్కర్, తాత్కాలిక ఉపశమనంగా కేవలం 20ఏళ్లపాటే రిజర్వేషన్లు ఉండాలని చెప్పారని, అయితే ఆయన ఆశను మన రాజకీయవ్యవస్థ ఘోరంగా విఫలం చేసిందని అన్నారు. ఆ రిజర్వేషన్లనే సర్వరోగనివారిణిగా చూపుతూ, వాటిని ఓట్లు దండుకునే మార్గంగా తయారుచేసుకుని, ప్రజల్ని మాత్రం ఓటువేసే జీవచ్ఛవాలుగా, తాత్కాలిక తాయిలాల కోసం చేయిజాచే బిచ్చగాళ్లుగా మార్చారని అన్నారు. సురాజ్యం అంటే బిచ్చగాళ్లుగా ఉండే ఓటర్లు కాదు, ఆత్మగౌరవం గల పౌరులు అన్నారు. అందుకే అంబేద్కర్ ఆశించినట్టు వివక్షలేని సమాజాన్ని సాధించటానికి మంచిచదువు అందించటాన్ని సురాజ్య కీలక డిమాండ్లుగా మార్చి ఆ దిశగా ప్రజల్ని చైతన్యపరిచేందుకు నిరాహారదీక్ష చేస్తున్నామన్నారు.

రెక్కాడితేగానీ డొక్కాడని రోజుకూలీలు మొదలుకుని ప్రతి ఒక్కరూ తమ బిడ్డల భవిష్యత్తుకోసం తాహతుకు మించి ఖర్చు చేసి మరీ చదువులు చెప్పించే ప్రయత్నం చేస్తున్నారని, అయితే నాణ్యమైన చదువు మాత్రం అందటం లేదని జేపీ నిర్దిష్టమైన ఆధారాలతో చెప్పారు. లెక్కలు, భాష, తర్కం అన్నింటిలో మన చదువులు నాసిరకంగా ఉండటం వల్లే ఇటీవల 74 దేశాలలో జరిపిన సర్వేలో భారతదేశం అట్టడుగు నుంచి రెండో స్థానంలో 73వ స్థానంలో ఉందని అన్నారు. చాలా ప్రయివేటు పాఠశాలల్లో వసూలుచేసే ఫీజులకన్నా ఎక్కువగా నెలనెలా ప్రభుత్వం పాఠశాలలో ఒక్కో విద్యార్థి మీద రూ. 1500, ఏటా రూ. 18,000 ప్రభుత్వం ఖర్చుచేస్తోందని, అయినా పిల్లల్లో వికాసం కనిపించటం లేదన్నారు. ఇప్పుడు చేస్తున్న దానికంటే కేటాయింపుల్ని పెంచటంతోపాటు విద్యారంగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. మంచి చదువున్న పౌరులు తయారుకానంతవరకూ మన రాజ్యాంగం చిత్తుకాగితంతో సమానం.

తెలంగాణ రాష్ట్ర సమితి నేత కె. తారకరామారావు మాట్లాడుతూ... నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ బాధితుల సమస్యల పరిష్కారం కోసం శాసనసభ్యుల బృందంగా పర్యటిస్తున్నప్పుడు దేశంలో మౌలికమార్పుల కోసం రాజకీయాలకతీతంగా ఉద్యమాన్ని చేపడితే అందుకు తాము కూడా పూర్తిస్థాయి మద్దతునిస్తామని ప్రతిపాదించినప్పుడు జేపీ అంగీకరించారని, ఆ క్రమంలోనే ఆగస్టు 9నుండి జరుగుతున్న సురాజ్య ఉద్యమంలో తనకు భాగస్వామ్యం కల్పించినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఒక రాజకీయపార్టీ నేతగా ఎందుకు

మరో రాజకీయ పార్టీ నేత చేస్తున్న ఉద్యమంలో పాల్గొంటున్నారని తనను ప్రశ్నించారని, సురాజ్యం, సుపరిపాలన వంటి ప్రజల విస్తృత ప్రయోజనాల కోసం కేవలం సంఘీభావం తెలపటమేకాకుండా అవసరమైతే భుజం భుజం కలిపి కూడా పనిచేయాల్సిఉంటుందని స్పష్టంచేశారు. సురాజ్య ఉద్యమానికి అండగా నిలవటం అన్ని పార్టీల, మొత్తం సమాజం బాధ్యత అన్నారు. అందుకోసం ఈ జనచైతన్య ఉద్యమం చాలా అవసరమని అన్నారు. భావజాల వ్యాప్తిలో సురాజ్యఉద్యమం పూర్తిగా సఫలమైందని, రెండోదశగా ఆందోళనాపంథాలోకి ప్రవేశించాలన్నారు. లక్షలమందిని పోరాటానికి సమాయత్తం చేయాలన్నారు. అలాగే ఇటీవల అవినీతి+ సంక్షేమం= అధికారం అనే ఫార్ములాను కనిపెట్టి సంక్షేమం పేరుతో పప్పుబెల్లాల్లాంటి పథకాలను పంచుతున్నారని, ఆ తాత్కాలిక సెంటిమెంట్లను, తాత్కాలిక సూత్రాలను ప్రజలు తిప్పికొట్టే రోజు త్వరలోనే వస్తుందని అన్నారు.

అధికార వికేంద్రీకరణలో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ఉద్యమం మొదలైందని కేటీఆర్ అన్నారు. డిసెంబర్ 28న కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశంలో కూడా జేపీ లోక్‌సత్తా తరుపున ఆ మాటను వినిపించాలని కోరారు. మాటకు కట్టుబడి ఉండే నేతగా జేపీ పట్ల మిగిలిన రాజకీయ నేతలందరికన్నా ఎక్కువ గౌరవం ఉందని, తెలంగాణపై తొలినుంచీ వినిపిస్తున్న తన ప్రామాణిక వాదనను ఢిల్లీలో కూడా వినిపించి కాంగ్రెస్, తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్‌లకు లోక్‌సత్తా ఆదర్శంగా నిలవాలని అన్నారు.

కాంగ్రెస్ అధికార ప్రతినిధి, 20 సూత్రాల పథకం అమలు కమిటీ ఛైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ, అధర్మం, అవినీతిపై ధర్మం, నీతి గెలవటం యుగయుగాలుగా నిరూపితమవుతున్న సమాజ ధర్మమని, వ్యక్తిగతంగా సురాజ్యం కావాలని కోరు కుంటున్నవారు కూడా సమాజంలో ఉన్న భ్రష్టరాజకీయాల ప్రవాహంలో కొట్టుకుపోతుంటే, ప్రవాహంలో నిలదొక్కుకుని జేపీ లాంటి వాళ్లు పోరాడుతున్నారన్నారు. వ్యక్తిగతంగా, కాంగ్రెస్ పార్టీ తరుపున సురాజ్యం డిమాండ్లు నెరవేర్చటానికి చేయగలిగిందంతా చేస్తానని మనసావాచాకర్మణా త్రికరణ శుద్ధిగా చెబుతున్నానని తులసిరెడ్డి అన్నారు.

సీపీఎం నేత వై.వి రావు మాట్లాడుతూ, రాజకీయంగా భిన్నాభిప్రాయాలున్నా సురాజ్య లక్ష్యాల కోసం అన్ని పార్టీలూ కలిసికట్టుగా కదలాలన్నారు.

జేపీ వచ్చాక రాజకీయాలలో సానుకూల దృక్కోణం వచ్చిందని, జీవనవ్యాపారంలో మునిగిపోయి రాజకీయాన్ని విస్మరించిన మధ్యతరగతి సురాజ్య లక్ష్యాలను సాకారం చేసేందుకు కదలాలని సామాజిక కార్యకర్త దేవి విజ్ఞప్తి చేశారు.

జేపీ రాజకీయాలలోకి రావటం శుభపరిణామమని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ నేత జానకిరాం సురాజ్య ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు.

సుపరిపాలన కోసం సురాజ్య లక్ష్యాలను సాధించుకోవటం మనందరి బాధ్యత అని ప్రజ్ఞాభారతి అధ్యక్షుడు త్రిపురనేని హనుమాన్ చౌదరి అన్నారు.

కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కార్పొరేటర్లు కూడా వచ్చి జేపీ నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు.

దీక్షావేదికను సందర్శించి సంఘీభావం తెలిపినవారిలో, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు దేవులపల్లి అమర్, కె. శ్రీనివాసరెడ్డి, షేట్కారీ సంఘటన, ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి శంకరరెడ్డి, 'ఖాజా' రాష్ట్ర కో ఆర్డినేటర్ ప్రేమ్‌కుమార్, హైదరాబాద్ విముక్తి ఉద్యమం నేత లక్ష్మీనారాయణ, జైభారత్ రాష్ట్ర సమన్వయకర్త లోక్‌నాథ్, స్వదేశీ జాగరణ్ మంచ్ నేత నరసింహ నాయుడు, సమతా హిజ్రా హక్కుల ఐక్యవేదిక నేత విజయకుమార్, ఇండియా ఎగనెస్ట్ కరప్షన్ ప్రతినిధులు హనుమంతు యాదవ్, రాజేష్, పౌర ఉద్యమకారుడు సత్యప్రసాద్ (చెన్నయ్), యువ రచయిత జంపన్న, ఐ ఫోకస్ సంస్థ ప్రతినిధులు, వివిధ దూరప్రాంతాల నుంచి సైతం వచ్చిన ఆలోచనాపరులు ఉన్నారు.

సురాజ్య జనచైతన్య రెండోరోజు నిరాహారదీక్షలో జేపీతోపాటు కార్తీక్‌చంద్ర, హైమా ప్రవీణ్, కె. శ్రీనివాసరెడ్డి, డి.సోమసుందర్, సోలిపేట రామచంద్రారెడ్డి, చెన్నమనేని రాజేశ్వరరావు, డి.వి.విఎన్ వర్మ, కాకి మాధవరావు, ఎస్.మనోరమ, పి.అన్నపూర్ణ, ఎంవిఎస్ రాజు (మానవసమాజ సంస్థ), ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, డా॥ రావు చెలికాని, రామకృష్ణం రాజు, సరోజ, వర్ధని, పాల్గొన్నారు. ■

ఫోన్ : 08647 - 259699
సెల్ : 8341426799

Ram's
SAI VIKAS
RIGHT PLACE TO SUCCESS

# వికాస్ విద్యా సంస్థలు

పెదనందిపాడు రోడ్, **చిలకలూరిపేట**

**వికాస్ విద్యార్థుల విజయభేరి**

ప్రకటించిన 2012, 10వ తరగతి పరిక్షా పలితాలలో 10కి 10 పాయింట్లతో **వికాస్ టౌన్ ఫస్ట్ తో పాటు రాష్ట్రస్థాయిలో అత్యున్నత పాయింట్లు** సాధించిన మా విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు

సెల్ : 9293101391, 9290750481
9502171233

# శ్రీ వెంకట కృష్ణ శుభ మండపము

శ్రీరామకృష్ణ రైస్ మిల్ దగ్గర, సి.ఆర్. కాలనీ రోడ్, కృష్ణమహల్ సెంటర్, **చిలకలూరిపేట**

- వాస్తుకు అనుగుణంగా అందంగా అలంకరించబడిన మండపం
- ఆధునికతకు అద్దంపడుతూ చల్లదనం కలిగించే సెంట్రల్ ఎ/సి
- కంటికి ఇంపైన లైటింగ్‌తో కళ్యాణ మండపము మరియు ఫర్నిచర్
- మీల్స్ టేబుల్స్, కుర్చిలతో అలంకరింపబడిన విశాలమైన భోజన హాలు
- ఎ/సి విశ్రాంతి గదులు మరియు వంట గది (సామానులతో)
- బర్త్ డే మరియు ఓణిల ఫంక్షన్లకు మినీ ఫంక్షన్ హాల్ సౌకర్యం
- 24 గంటలు నీటి సౌకర్యం మరియు జనరేటర్ వసతి కలదు
- పట్టణ సమీప గ్రామ ప్రజల కొరకు తయారు చేయబడిన మండపము అందుబాటు ధరలలో అందించగలవారము.



# అంతం కాదిది ఆరంభం

## రాజకీయాల దిశను మార్చాలని యువతకు జేపీ పిలుపు



డిసెంబర్ 5వ తేదీ నుంచి జయప్రకాష్ నారాయణ్, కొందరు సురాజ్య ఉద్యమ నేతలు, పౌరులు ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద చేస్తున్న సురాజ్య జనచైతన్య నిరాహారదీక్ష 7వ తేదీన ముగిసింది. ఎమ్మెల్సీ చుక్కా రామయ్య జేపీ చేత కొబ్బరినీరు తాగించి దీక్ష విరమింపచేశారు. సురాజ్య దీక్ష ముగింపు అంతం కాదు, ఆరంభం మాత్రమే అని జేపీ ప్రకటించారు. ఒక బలమైన ఆరంభానికి సురాజ్య దీక్ష పునాది వేసిందని అన్నారు.

ఈ సందర్భంగా భారీసంఖ్యలో హాజరైన యువతను, విద్యార్థినీ విద్యార్థులను, ప్రజలను, పలు సంస్థల ప్రతినిధులను, యువతను ఉద్దేశించి జేపీ మాట్లాడుతూ, సురాజ్య దీక్షను తాము ప్రభుత్వానికో, రాజకీయపార్టీలకో వ్యతిరేకంగా చేయలేదని, కొన్ని మౌలిక సమస్యలపై పరిష్కారాలు చూపుతూ అందులో భాగస్వాములయ్యేలా వారిని ఆలోచింపచేసేందుకే, చైతన్యపరిచేందుకే దీక్ష చేశామన్నారు. అన్ని రాజకీయ పార్టీల అగ్రనేతలూ సురాజ్య ఉద్యమానికి మద్దతును తెలియచేయటం పట్ల జేపీ హర్షం వ్యక్తం చేశారు.

**డిసెంబర్ 7**
**జన చైతన్య దీక్ష**
**ముగింపు విశేషాలు**

పీసీసీ అధ్యక్షుడు బొత్స సత్యనారాయణ, బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, దత్తాత్రేయ, వైకాపా నేత జూపూడి ప్రభాకర్, తెరాస నేత శ్రవణ్, తెలంగాణ విమోచన సమితి నేత, ఎమ్మెల్సీ కపలవాయి దిలీప్, కాంగ్రెస్ నేతలు కోదండరెడ్డి, త్రిపురాన వెంకటరత్నం, సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి, సీపీఎం నేత కృష్ణయ్య, ఆర్ఎస్‌పి కార్యదర్శి జానకిరాం, ఫార్వర్డ్‌బ్లాక్ నేత సురేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రీయ లోక్‌దళ్ నేత శేషగిరిరావు, ఆమ్‌ఆద్మీ పార్టీ నేతలు, సినీదర్శకుడు రాజమౌళి, నిర్మాతల మండలి అధ్యక్షుడు తమ్మారెడ్డి భరద్వాజ, తెలకపల్లి రవి, రసమయి బాలకిషన్, రైతు సంఘాల నేతలు బలరాం రెడ్డి, హనుమంతు రెడ్డి తదితరులతోపాటు పలు ప్రజాసంఘాల ప్రతినిధులు కూడా జేపీ దీక్ష విరమణకు హాజరై సంఘీభావం తెలిపారు.

జేపీ ప్రసంగిస్తూ....చుట్టూ వున్న సమస్యలను చూసి రాజకీయాలను ద్వేషిస్తూ గుండెలు బాదుకోవాల్సిన పనిలేదని, ఎవరికివారు, ఎక్కడికక్కడ సురాజ్య ఎజెండాతో రాజకీయాల్ని బాగుచేసుకుని అవినీతిని అంతం చేసి, అందరికీ ఎదిగే

అవకాశాలున్న వ్యవస్థను సాధించుకోవాలని ప్రజలకు, ముఖ్యంగా యువతకు సురాజ్య ఉద్యమ కన్వీనర్ డా॥ జయప్రకాష్ నారాయణ్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం నెలకొన్న సంక్షోభానికి ప్రధానమంత్రో, ముఖ్యమంత్రో, శాసనకర్తలో ప్రధాన కారణం కాదని, అంతిమబాధ్యత ఓటరు మీదే ఉంటుందని స్పష్టంచేశారు.

స్వేచ్ఛ, ఓటుహక్కు ఉన్న దేశంలో ఇలా నిరాహారదీక్ష చేయాల్సి వచ్చింది అంటే అది వ్యవస్థ వైఫల్యమే తప్ప గర్వంగా భావించాల్సిన అంశం కాదన్నారు. కానీ ఎప్పుడూ చేయనివారు ఇలా దీక్ష చేయటం వల్ల కనీసం ప్రజలలో ఆలోచన పెరుగుతుందనే ఉద్దేశంతోనే చెన్నమనేని రాజేశ్వరరావు, కాకి మాధవరావు, తనలాంటి వాళ్ళు ఈ దీక్షలో పాల్గొన్నారని అన్నారు. అన్ని పార్టీలూ, సంస్థలు, మీడియా కలిసిరావటం వల్ల సురాజ్య దీక్ష, డిమాండ్లు ప్రజలలోకి వెళ్లాయని, మంచి ఫలితాన్ని సాధించామన్నారు. రాజకీయాన్ని మార్చటానికి తిడుతూ కూర్చుంటే లాభంలేదు, మనం కూడా కొంత ఆలోచించి పరిష్కారాలలో భాగమవ్వాలని కనీసం 15-20శాతం ప్రజలనుకున్నా ఈ దీక్ష లక్ష్యం ఇప్పటికే కొంత నెరవేరినట్లన్నారు.

రాజకీయం అంటే పెద్దపెద్ద సిద్ధాంతాలు కాదని, స్థానికంగా మనకు కావలసిన అన్ని సేవల్నీ సక్రమంగా అందించగలగటం, మనకు ఎదిగే అవకాశాల్ని కల్పించటమేనని జేపీ అన్నారు. ప్రజలకు ఇప్పటిదాకా స్థానికంగా ఎక్కడికక్కడ పన్నుల డబ్బులకు తగ్గ సేవలు అందటం లేదు. స్థానిక ప్రభుత్వాలను స్వతంత్రంగా పనిచేసేలా అధికారాన్ని వికేంద్రీకరించాలి. ప్రజలకు కావలసిన ధ్రువపత్రాలు, రిజిస్ట్రేషన్లు, మంచినీటి సదుపాయం వంటి చిన్నచిన్న సేవలు కూడా సక్రమంగా అందటం లేదన్నారు. ఇదంతా చివరికి ఓ విషవలయంలా మారి రాజకీయమంటే అసహ్యమైనది, జుగుప్సాకరమైనది అనే భావనను ప్రజలలో కలిగించాయని అన్నారు. కానీ రాజకీయాలను ద్వేషించటం వల్ల సమస్య ఇంకా జటిలమవుతుందని, రాజకీయాల్ని ఎలా బాగుచేసుకోవాలో తెలుసుకుని కృషి ప్రారంభించాలన్నారు.

అవినీతి అంతానికి పటిష్టమైన వ్యవస్థను జాతీయస్థాయిలో, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఏర్పాటు చేయాలని, దాంతోపాటు అవినీతికి మూలమైన ఎన్నికలలో చట్టవిరుద్ధ ఖర్చును నియంత్రించేందుకు, సమర్థులు, నిజాయతీపరులు రాజకీయాలలోకి వచ్చేందుకు దామాషా ఎన్నికల వ్యవస్థను తీసుకురావాలన్నారు. ఒక్క ఓటు ఎక్కువ వచ్చినా గెలిచినట్టే, తక్కువ వచ్చినా ఓడిపోయినట్టే అనే ప్రస్తుత ఎన్నికల వ్యవస్థ వల్ల రెండు ఓట్ల కోసం కూడా విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెట్టే ధోరణులు ప్రబలాయన్నారు. ఈ ఎన్నికల పద్ధతిని మార్చి, సురాజ్య ఉద్యమం డిమాండ్ చేస్తున్నట్టు దామాషా ఎన్నికల పద్ధతిని తెస్తే ప్రతి ఓటుకూ విలువ లభించి, ఓట్లను బట్టి సీట్లు కేటాయించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

సురాజ్య దీక్షలో ప్రతిపాదించిన డిమాండ్లలో కనీసం రెండుమూడింటిని రాష్ట్రప్రభుత్వం వెంటనే చేయవచ్చని, పౌరసేవల హక్కుచట్టం, లోకాయుక్త, ప్రజలకు ఎన్నికైన స్థానిక ప్రభుత్వాల ద్వారా నేరుగా రాష్ట్రబడ్జెట్‌లో 10శాతం నిధుల్ని స్థానిక అవసరాల కోసం కేటాయించటం వంటివి వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఈవేళ ఉన్న సమస్యల్ని మనం ఈతరంలోనే పరిష్కరించాలని, రాబోయే తరాలవారికి కొత్త సమస్యలు తప్ప పాత సమస్యలు ఉండకూడదని అన్నారు.

సురాజ్య తర్వాతి దశలో గ్రామాలకు విస్తరిస్తాం, యువత కీలకపాత్ర పోషించాలి

సురాజ్యం తదుపరి దశలో భాగంగా గ్రామస్థాయి వరకూ విస్తరిస్తామని ఇందులో యువత కీలకపాత్ర పోషించాలని కోరారు. తప్పులు జరిగింది పెద్దల తరంలోనే అయినా వాటి వల్ల నష్టపోయేది తామే కాబట్టి మార్పు కోసం యువత కదలాలని, ఆవేశాన్ని, ఆలోచనను రంగరించుకుని, గుండెను మెదడును అనుసంధానం చేసుకుని పనిచేయాలని కోరారు. ఇప్పటివరకూ 90 పట్టణాలలో ఏర్పాటుచేసిన సురాజ్య కమిటీలను, ప్రజాకౌన్సిళ్లను కొనసాగించాలని, స్థానిక ఎన్నికలు జరపనందున అక్కడి సమస్యలపై చర్యలకు కృషి చేయాలని, స్థానిక అవినీతి సమస్యలపై జనలోకాయుక్త ద్వారా కృషి చేయాలన్నారు. యువత ఏడాదిలో మూడు రోజులు గ్రామాలకు కేటాయించి అక్కడి పాఠశాలల్లో విద్యాప్రమాణాల మీద అధ్యయనం చేయాలని, ఇతర స్థానిక సమస్యలను పరిశీలించాలని, మరోరోజు అక్కడి ప్రజలందరినీ సమావేశ పరిచి ఆ స్థానిక సమస్యల పరిష్కారానికయ్యే ఖర్చు, 10శాతం

రాష్ట్రబడ్జెట్‌ను కేటాయిస్తే తలసరి వచ్చే రూ.2000లతో ఆ ఊరికి లభించే డబ్బు, పరిష్కరించుకునే తీరు గురించి వివరించాలన్నారు. ఇందుకు కావలసిన తర్ఫీదు, టెస్టింగ్ పరికరాల్ని సురాజ్య ఉద్యమం అందిస్తుందన్నారు. సురాజ్య ఉద్యమం రాక్షసత్వానికి-దైవత్వానికి, నీతికి-అవినీతికి మధ్య జరిగే పోరాటం కాదని, మూర్ఖత్వానికి-విజ్ఞతకు, అర్థంలేని ఆవేశానికి-లోతైన ఆలోచనకు, తాత్కాలిక పథకాలకు-జాతి దీర్ఘకాలిక ప్రయోజనాలకు మధ్య జరిగే పోరాటమని, ఇది మనందరి ఉమ్మడి పోరాటమని జేపీ పేర్కొన్నారు.

పీసీసీ అధ్యక్షుడు బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, సురాజ్య డిమాండ్లకు వ్యక్తిగతంగా, పీసీసీ అధ్యక్షుడిగా పూర్తి సంఘీభావం తెలియచేస్తున్నానని, లోకాయుక్త, స్థానిక అధికారాలు, విద్య, ఆరోగ్యంపై ఇంకా మెరుగైన చర్యలు తీసుకోవటానికి సిద్ధమేనన్నారు.

బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, దత్తాత్రేయ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా సంస్కరణల అవసరముందని, ఇవి మన మధ్య నుంచే మొదలవ్వాలన్నారు. సురాజ్య తదుపరి దశలో కూడా తాము పూర్తి సహాయసహకారాలను అందిస్తామన్నారు.

ఈదేశంలో ఓ కొత్త రాజకీయానికి 65 ఏళ్ల తర్వాత నూతన ఎజెండాతో జేపీ చేస్తున్న కృషికి తాము మద్దతు పలుకుతున్నామని, పార్టీల్ని సొంత ఆస్తులుగా, ప్రభుత్వాల్ని దోపిడీకి మార్గంగా చేసుకునే సంస్కృతి నుంచి బైటపడి ప్రజల భాగస్వామ్యమున్న పార్టీల్ని, పాలనను రూపొందించుకుని ప్రజాస్వామ్యాన్ని ఓ అద్భుత యంత్రంగా తయారు చేసుకోవాల్సుందని వైకాపా నేత జూపూడి ప్రభాకర్ అన్నారు.

అన్ని ప్రాంతాలలోని తమ పార్టీ శాఖల మద్దతు సురాజ్య ఉద్యమానికి ఉంటుందని సీపీఎం నేత కృష్ణయ్య తెలిపారు.

కలుషిత రాజకీయాల మధ్య అన్ని పార్టీలనూ ఏకం చేసి నడిపిస్తున్న సురాజ్య ఉద్యమం గొప్ప రిలీఫ్‌లా ఉందని టీవీఎస్ నేత కె.దిలీప్ అన్నారు.

ఆర్థిక, రాజకీయ, సామాజిక కోణాలున్న సురాజ్య ఉద్యమాన్ని చేపట్టటం ద్వారా జేపీ చాలా పెద్ద సాహసం చేశారని చుక్కా రామయ్య అన్నారు.

సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ, రాజకీయ, ఎన్నికల ప్రక్షాళన లేకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవటం అసాధ్యమన్నారు.

సినీ దర్శకుడు రాజమౌళి మాట్లాడుతూ, అన్ని పార్టీల నుంచి డబ్బులు తీసుకుని, ఎదుటి పార్టీని తిడుతూ పాటలు రాసే ఓ సినీపాటల రచయిత సురాజ్య ఉద్యమంతో స్ఫూర్తిపొంది ఉచితంగా పాట రాసి ఇచ్చాడన్నారు. ఈరోజు యువతలో ఏదో సాధిద్దామని, దేశానికి మంచి చేద్దామనే ఆరాటం ఉందని, ఎలా చేయాలో తెలియటం లేదని అన్నారు. అందుకు సురాజ్య వారికి మంచి అవకాశమన్నారు. సురాజ్య ఉద్యమం తొలిదశ పూర్తయిందని, మలిదశలో సరైన యాక్షన్‌ప్లాన్‌ను యువతకు అందిస్తూ ముందుకెళ్తామన్నారు. ఆసక్తిగలవారు 1800-4252688కు ఫోన్ లేదా 94406 22999కు ఎస్ఎంఎస్ చేయాలని కోరారు.

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బోయినపల్లి వెంకటరామారావు మాట్లాడుతూ, లోక్‌నాయక్ జేపీతోపాటు తాను ఎంతోకాలం పనిచేశానని, ఇప్పుడు లోక్‌సత్తా జేపీతో పనిచేయటం ఒక మహదవకాశంగా భావిస్తున్నానని అన్నారు. సురాజ్యం సాధించే శక్తి, సాహసం జేపీకి ఉన్నాయని, ఆయనకు అందరూ అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు.

నల్లదొరల మీద తన బిడ్డలు దీక్ష చేయటాన్ని చూసి పైనున్న మహాత్మాగాంధీ కూడా కంటతడి పెడతారని తెరాస నేత శ్రవణ్ అన్నారు. తాను జేపీ అభిమానినని, రాజకీయాల ప్రక్షాళనకు మంచి రాజకీయ పోరాటమే మార్గమని అన్నారు.

దీక్షలో పాలొన్న కార్తీక్ చంద్ర, శ్యాం, మురళి, అన్నపూర్ణ, పద్మారాణి, ఎంవిఎస్ రాజు, హైమా ప్రవీణ్, సోమసుందర్ తదితరులను జయప్రకాష్ నారాయణ్ అభినందించారు. కార్యక్రమంలో డి.వి.వీఎస్ వర్మ, చెన్నమనేని రాజేశ్వరరావు, ప్రొఫెసర్ నాగేశ్వర్, కాకి మాధవరావు తదితర సురాజ్య సారథ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కార్తీక్‌చంద్ర, యువసత్తా రాష్ట్ర అధ్యక్షుడు పి. శివాజీ ప్రజల చేత సురాజ్య ప్రతిజ్ఞ చేయించారు. సురాజ్య దీక్షా కార్యక్రమ సమన్వయకర్త కటారి శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు. ■


యలవర్తి కోల్డ్‌స్టోరేజ్
మా బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
WE BANK WITH UNION BANK OF INDIA
యలవర్తి కోల్డ్ స్టోరేజ్
N.H-5, రాజుపాలెం, మార్టూరు మండలం, ప్రకాశం జిల్లా
మేనేజింగ్ పార్ట్‌నర్ : యలవర్తి సాంబశివరావు
సెల్ : 98494 14882, 99636 69754, ఫోన్ : 08594-252227


Best Compliments
పాంచజన్య పబ్లిక్ స్కూల్
విష్ణుకుండి నగర్, వినుకొండ
L.K.G. To 10th Class
లగడపాటి శ్రీనివాస్‌రావు
డైరెక్టర్


A.S. మల్లిఖార్జున
98482 22715
A.హరిబాబు
94405 33034
G.R. పెయింట్స్
K.B. రోడ్, జీపుల స్టాండ్ దగ్గర,
చిలకలూరిపేట
Ph: 08647-255075 (S), 254070(R)
asianpaints
Asian, ICIDulux, Berger
పెయింట్స్ కంప్యూటర్ మిక్సింగ్ కలదు.

# వికాస హాస్పిటల్

☎ 08649-254499







**డా॥ కె. శరత్ చంద్రబాబు**
M.D. (Gen. Medicine)
ఫిజిషియన్ & డయాబెటాలజిస్ట్
బి.పి., షుగరు, గుండె, ఊపిరితిత్తులు,
నరముల ప్రత్యేక వైద్య నిపుణులు

**డా॥ కె. ఝాన్సీరాణి**
M.B;B.S., D.G.O.
స్త్రీ, ప్రసూతి మరియు
సంతాన సాఫల్య వైద్య నిపుణులు

# యువత ఆగ్రహానికి అద్దం పట్టిన పోటీలు

## ప్రముఖ సినీ దర్శకులు రాజమౌళి

సందేశాత్మక చిత్రాలు రూపొందించాలనే కోరిక తనకు ఉందని, అయితే దేశ సమస్యలకు ఒక ఉద్వేగభరితమైన ఆచరణసాధ్య మైన పరిష్కారం కోసం ఆలోచిస్తున్నానని ప్రముఖ దర్శకులు ఎస్.ఎస్.రాజమౌళి అన్నారు. సురాజ్య ఉద్యమంలో భాగంగా నిర్వహించిన వివిధ రకాల పోటీలలో పాల్గొన్న యువతీయువకులతో ఇష్టాగోష్టి కార్యక్రమం రాజమౌళి ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయుడు, అపరిచితుడు సినిమాల లోలాగా అవినీతిపరులను చంపడం పరిష్కారం అని తాను అనుకోవడం లేదని రాజమౌళి అన్నారు. సినిమాలు ఎలా తీయాలి? సినిమాలలో అవకాశాలు ఎలా పొందాలి? సామాజిక సమస్యలను ఎలా చిత్రించాలి అనే అంశాలపై యువతీ యువకులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న సురాజ్య ఉద్యమ కన్వీనర్ డా॥జేపీ మాట్లాడారు. దేశంలో నిర్మాణాత్మక ఉద్వేగాలను పెంచడం కోసం మంచి చిత్రాలు తీయాలని, యువతలో స్ఫూర్తిని నింపే పాటలు రాయాలని కోరారు. సురాజ్య ఉద్యమ లక్ష్యాలను లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డి.వి.వి.యస్ వర్మ వివ రించారు. సురాజ్య ఉద్యమ సారధ్య బృంద సభ్యులు కార్తీక్ చంద్ర, పోటీల ఇంచార్జీ నరేష్, గాయత్రి విద్యాసంస్థల ఛైర్మన్ మూర్తి, లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర కార్యదర్శి డా॥పి. భాస్కరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సురాజ్యం
సృజనాత్మక కళల
పోటీలు



### బహుమతి ప్రధానం

షార్ట్‌ఫిల్మ్ కేటగిరిలో టాప్ – 3, షార్ట్‌ఫిల్మ్‌ను ఎంపికచేశారు. మార్పు పేరుతో హైదరాబాద్‌కు చెందిన శశాంక్ రూపొందించిన లఘుచిత్రం, నవభారతం పేరుతో విశాఖకు చెందిన నందకిషోర్ రూపొందించిన లఘుచిత్రం, రీ బిల్డింగ్ ఇండియా పేరుతో ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి మధు రూపొందించిన లఘుచిత్రాలకు బహుమతులు అందచేశారు. గీతరచన పోటీల్లో విజయనగరం జిల్లాకు చెందిన టి.నాగరాజు, హైదరాబాద్‌కు చెందిన బి.రాజేష్ ఖన్నాలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందారు. వ్యాసరచన పోటీల్లో నెల్లూరుకు చెందిన శ్రేయ, అనంతపురంకు చెందిన ఇమ్రాన్‌ఖాన్, ప్రకాశం జిల్లా చెందిన రీనానాల్ వరుసగా ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందారు. పోస్టర్ డిజైనింగ్, నినాదాల పోటీల్లో ఖమ్మం జిల్లాకు చెందిన నల్లూరి శివరామకృష్ణ ప్రథమ బహుమతులు పొందారు. ■

# Say no to లంచం...
# Lets Save భారత్ కొంచెం.....

రచన : . రాజేష్ ఖన్నా

॥సాకీ ॥ Say no to లంచం... Lets Save భారత్ కొంచెం..... ॥2 ॥

॥పల్లవి॥ గల్లీ నుండి ఢిల్లీదాకా గట్టి గట్టిగా అరిచేద్దాం...
Say no to లంచం...
Lets Save భారత్ కొంచెం.....

పల్లే నుండి పట్నం దాకా వాడవాడలో వినిపిద్దాం...
Say no to లంచం...

పార్లమెంటుతో పలికిద్దాం... వీధిటెంటులో వివరిద్దాం... గవర్నమెంటుతో చెప్పిద్దాం...
Say no to లంచం...

డాక్యుమెంటరే తీసేద్దాం.. వాల్‌పోస్టరే అంటేద్దాం... ఫ్లెక్సిబ్యానరే కట్టేద్దాం....
Say no to లంచం...

బైబిలు, గీత, ఖురాను సాక్షిగ భారతీయులతో చెప్పించేద్దాం...
Say no to లంచం...

పాఠశాలలోన... కాలేజీ పరిధిలోన... యూనివర్శిటి క్యాంపస్‌లో...
మీటింగ్‌లెన్నో పెడదాం...

ఎయిర్‌పోర్టులోన... ప్రతి షిప్పుయార్డులోన... బస్సురైలువే స్టేషన్‌లో
అనౌన్స్‌మెంట్ ఇద్దాం...

ఇంటర్నెట్‌లో పోస్టేద్దాం.... సెల్‌కి మెసెజ్ సెండ్ చేద్దాం... ఆనులైను గేమాడిద్దాం
Say no to లంచం...

న్యూసుపేపరే నింపేద్దాం... టి.వి.షోలతో చెప్పిద్దాం... రేడియోలో తెగవాగేద్దాం..
Say no to లంచం...
॥ బైబిలు, గీత ॥
Say no to లంచం...

ప్రైవేటు గవర్నమెంటు ఉద్యోగులందరిచే... ప్రెసిడెంటు నుంచి సర్పంచిదాక
ఈ ప్రతిన చేయమందాం...
Say no to లంచం...

స్వాతంత్ర్య సంబరాన... గణతంత్ర భారతానా.... మన జాతినంతటిని ఉద్దేశించి
స్పీచ్‌లెన్నో ఇద్దాం...
Say no to లంచం...

# రాక రాక వచ్చిందమ్మా సురాజ్యము

రచన : వంగపండు

రాక రాక - వచ్చిందమ్మా - సురాజ్యము
రమ్మాని పిలిచిందమ్మా - సురాజ్యము
మనసు - ఇమ్మాని అడిగిందమ్మా - సురాజ్యము
॥ రాకరాక ॥

1. ఊరు ఊరు
తొంగి - జూసి - సురాజ్యము
ఊరులోకి
వచ్చిందమ్మా - సురాజ్యము
తోడు - నీడ
నన్నాదమ్మా - సురాజ్యము
నీ తోడుకోరి వచ్చిందమ్మా - సురాజ్యము ॥ రాకరాక ॥

2. దూరం పాలన
పోవాలందీ - సురాజ్యము
ఊళ్లో పాలన
కావాలందీ - సురాజ్యము
మంచి వసతులు
దక్కును మనకని - సురాజ్యము
గాంధీ చెప్పిన
దారే చూపెను - సురాజ్యము

3. రాయితి బతుకులు
ఎందుకు మనకని - సురాజ్యము
ఎదిగే దారులు
మన హక్కందీ - సురాజ్యము
పన్నుల డబ్బును
పదిలం చేస్తే - సురాజ్యము
చదువూ వైద్యం
హక్కుగ దక్కును - సురాజ్యము

3. ప్రభుత్వ సేవలు
దక్కుట కోసం - సురాజ్యము
చేతులు తడిపే
ముడుపులు మానుట - సురాజ్యము
సిటిజన్ ఛార్టర్
సేవల చట్టం - సురాజ్యము
హక్కుగ సేవలు
అందరు పొందుట - సురాజ్యము

4. స్వాముల పాలన
పోవాలందీ - సురాజ్యము
సుపరిపాలనే
రావాలందీ - సురాజ్యము
అందరమొక్కటై
పోరుసలిపితే - సురాజ్యము
ప్రజాపాలన
వస్తుందంటూ - సురాజ్యము

---

రాస్తారోకోలో తెలిపేద్దాం... ధర్నాచౌక్‌లో నినదిద్దాం... రామకోటిలా రాసేద్దాం...
Say no to లంచం...

టెక్స్ట్‌బుక్స్‌లో పెట్టిద్దాం... హోర్డింగ్స్‌రాసి నిలబెట్టిద్దాం.. సినిమాకు ముందు యాడేయిద్దాం...
Say no to లంచం...
॥ బైబిలు, గీత ॥

అవినీతిని అంతం చేద్దాం, అన్యాయాలను ఎదిరిద్దాం - అక్రమాలకు చెక్ చెబుదాం
Say no to లంచం...

స్వాహారాజ్యం కూలుద్దాం - సుపరిపాలనను సాధిద్దాం - సురాజ్యానికి జైకొడదాం
సురాజ్యానికి జైకొడదాం

*Best Compliments*

# P.N.R. TIMBER TRADERS

Saw Mill & Timber Depot

D.No. 6-224, Bhaskar Centre
CHILAKALURIPET - 522 616, Guntur Dist. A.P.

Ph. (08647) 254389, 253900
Fax. (08647) 255804







Potru Nageswara Rao

# తణుకులో కొనసాగుతున్న సురాజ్యం ఉద్యమం

తణుకు పురపాలక సంఘం కమీషనరు (శ్రీసాయిరాం) గారితో సురాజ్య ఉద్యమ ప్రజా మున్సిపల్ కౌన్సిల్ (పౌరవేదిక) వారి సమావేశం 22-02-2013న, ఉదయం గం॥ 10.30 ని॥ల నుంచి గం॥ 12.00 వరకు కమీషనరు గారు కార్యాలయంలో జరిగింది.

**సమావేశంలో పాల్గొన్న సభ్యులు**

డా॥ తాతిని రామబ్రహ్మం, శ్రీ చిట్టూరి సుబ్బారావు, శ్రీ జి. కేశేశ్వరరావు, శ్రీ వి. గోపాల కృష్ణారెడ్డి, శ్రీ ఎమ్.ఎస్.కె. చైతన్య, శ్రీ కె. సాయిరజ్, డా॥ వి.వి. రామదాసు, శ్రీ నందిగం సుధాకర్, శ్రీ బి. నాగరాజు, శ్రీ గార ప్రసాద్, డా॥ రమేష్ చంద్రబాబు (సురాజ్య ఉద్యమ (తణుకు చాప్టర్) కన్వీనర్, డా॥ కె. ఆనంద్, కుమారి సి.హెచ్. మల్లిక, శ్రీ ఎ.ఎస్.ఎన్. సత్యనారాయణ, శ్రీ కె. భీమారావు, శ్రీమతి ఐ.డి.ఎల్. కిరణ్మయి, శ్రీమతి కస్తూరి.

తణుకులో మురుగునీటి పారుదల వ్యవస్థ (Drainage) గురించి తీసుకోవలసిన తక్షణ చర్యలు (Immediate action) శాశ్వత ప్రాతిపదిక పై చర్యలు (Permnent) గురించి పౌరవేదిక వారు కమీషనరు గారికి ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.

అన్ని విషయాలపై సమగ్ర చర్చ ముగిసిన తర్వాత కమీషనరు గారు ఈ క్రింది హామీలను ఇవ్వడం జరిగింది.

I చెత్త తొలగింపు, మురుగు కాలువలలో సిల్ట్ తీసిన తర్వాత చర్యలు మొదలైన అంశాలు :

1. పట్టణ వీధుల్లో చెత్త తొలగించడం, మురుగుకాలువల్లో సిల్టంగ్ (Silting) మొదలైన పనులు చెయ్యడం కోసం 12 రూట్లు పారిశుద్ధ్య పనులను చెత్త ఆటోల ద్వారా, నిర్దేశిత సమయాలలో కచ్చితంగా, క్రమం తప్పకుండా చేసేలా చూస్తామని కమీషనరు గారు హామీ ఇచ్చారు.

2. కాలువలలో సిల్ట్ తీసి బైట వేసిన తర్వాత, వేరే సిబ్బంది, ఆ రోజే వెనువెంటనే, తోపుడు బళ్ళతో (Wheel Garrows) వచ్చి, సిల్ట్‌ను పూర్తిగా తొలగించి బ్లీచింగ్‌పౌడరు చల్లుతారని హామీ ఇచ్చారు.

3) కాలువలో దోమల లార్వా, నశించేటట్లు, ఆయిల్ స్ప్రే (Oil spray) శాస్త్రీయ పద్ధతిలో చేపడతామని చెప్పారు. దీనికోసం తగినన్ని స్ప్రేయింగ్ మెషీన్లు (Spray Machines) మున్సిపాలిటీ వారు స్వయంగా కొన్నారనీ, మలేరియా విభాగం వారితో కలసి ఈ పని క్రమబద్ధంగా చేస్తామని చెప్పారు.

4. వివిధ వార్డుల్లో ఏ పనికి ఎవరు బాధ్యులు, ఏఏ రోజుల్లో ఏఏ సమయాలలో ఏఏ పనులు జరుగుతాయి, అని వివరించే Display boards ని విస్తృతంగా ప్రతీ వార్డులో 10-12 చోట్ల, అందరకీ బాగా కనబడేలా, బాధ్యులైన సిబ్బంది పేర్లు, టెలిఫోన్ నంబర్లతో సహా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

పని సక్రమంగా జరగడానికి, పారదర్శకత (Transparency) జవాబుదారీతనం (Accountability) పెరగడానికి, పనిచేసే సిబ్బంది వార్డులలో, నిర్దేశిత పేరుల చేత పని జరిగినట్లు సంతకాలు పెట్టించుకొనేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విధి నిర్వహణలో అశ్రద్ధ జరిగినట్లు నిరూపించబడితే, జీతాలు నిలుపుదల వంటి క్రమశిక్షణా చర్యలు కఠినంగా అమలు చెయ్యాలని శ్రీ చిట్టూరి సుబ్బారావు గారు సూచించారు.

5. తణుకు నైసర్గిక స్వరూపం (Saucer shape) వలన, ఊళ్ళు విస్తృతంగా ఉన్న చెట్లు చుట్టు ఉన్న పచ్చదనం వలన దోమల బ్రీడింగ్ ప్రదేశాలు (breeding grounds) పూర్తిగా నాశనం చెయ్యడం కష్టతరమైన పని అనీ, అయినప్పటికీ, కనీసం 75% దోమల లార్వా నశించేలా చర్యలు చేపడతామని చెప్పారు. నిధులకు, స్ప్రేయింగ్ మెషీన్లకు కొదవలేని, నివారణ చర్యలు లాభాలు ఇచ్చేలా చెయ్యడానికి, సుశిక్షితులైన పనివారు లేకపోవడం, జవాబుదారీతనం, పనిపట్ల నిబద్ధత వంటి విషయాలలో కొంత లోపం కారణంగా ఆశించిన ఫలితాలు రావటంలేదనీ, వీటిని పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటామనీ కమీషనరు గారు చెప్పారు. (పౌరవేదిక సమక్షంలో సిబ్బందికి తగు ఉత్తర్వులు జారీ చేశారు. చెత్తను

కాల్చవద్దనీ, కాల్చిన వారిపై నిఘా ఉంచి, కఠిన చర్యలు తీసుకోమనీ కూడా సిబ్బందికి చెప్పారు.)

6. చెత్త సేకరణకు ప్రధానంగా పౌరవేదిక వారు సూచించిన చోట్ల పోర్టబుల్ బిన్స్ (portable bins) ఏర్పాటు చేస్తామని, ఏరోజుకారోజు నిండిపోయిన వాటిని ట్రాక్టర్లతో తొలగించి వాటి స్థానంలో ఖాళీవి పెడతామని చెప్పారు.

7. పట్టణంలోని అన్ని ఆసుపత్రుల నుంచి చెత్తను సేకరించడానికి ఒక ఆటో ట్రాక్టరు ప్రత్యేకంగా కేటాయిస్తామని చెప్పారు. డా॥ ఆనంద్‌గారు చెప్పినట్లు జరుగుతున్న హాస్పటల్ వ్యర్థం segregation విధానం కొనసాగించవచ్చునని సూచించారు.

8. ఫాగింగ్ (fogging) మంచిది కాదనీ క్యాన్సరు ఆస్మా మొదలైన వ్యాధులు రావడం తప్ప, దోమలు చావవని అందరికీ తెలిసిన విషయమే కనుక, ఫాగింగ్ తగ్గించి లేదా పూర్తిగా మానివేసి, బ్లీచింగ్ ఆయిల్ స్ప్రేయింగ్‌లతోనే దోమల నివారణ చర్యలు చేపడతామని కమీషనరు గారు చెప్పారు.

9. సమగ్రమైన డ్రైనేజీ వ్యవస్థ పట్ల అవగాహన లేకుండా పీస్‌మీల్ (piecemeal) పద్ధతిలో తలాతోకా లేకుండా పనులు చేపట్టడం వలన లక్షల రూపాయల వ్యయం కావడం తప్ప, పట్టణంలో పారిశుద్ధ్యం మాత్రం కన్పించడం లేదని డా॥ రామబ్రహ్మంగారు విచారించారు. పట్టణంలోని మొత్తం అన్ని డ్రైన్లు, మండపాక వద్ద కలిసేలా, ఎక్కడా నీరు వెనక్కి తన్నకుండా, సాఫీగా, ప్రవహించేలా, చర్యలు తీసుకోవాలనీ, ఎవరికీ (మండపాక, సత్యవాడ వారికి ముఖ్యంగా) ఇబ్బంది కలగకుండా purifying plant నిర్మించి, శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చెయ్యడానికి, చిత్తశుద్ధితో, నిబద్ధదతతో పని చేపట్టాలని డా॥ రామబ్రహ్మంగారు, శ్రీ చిట్టూరి సుబ్బారావుగారు నొక్కి చెప్పారు.

పౌరవేదిక వారి కోరికపై, తణుకు డ్రైనేజీ వ్యవస్థ మీద, తణుకు మంచినీటి సరఫరా వ్యవస్థ మీద, తణుకు పురపాలక సంఘం వారు తయారు చేసిన రెండు సమగ్ర నివేదికల కాపీలను సిద్ధమైన వెంటనే పౌరవేదికకు అందజేస్తామని కమీషనరు గారు చెప్పారు.

## II పట్టణంలో ఖాళీ స్థలాల సమస్య

పట్టణంలో పలుచోట్ల ఖాళీ స్థలాలు చెత్తకు డంపింగ్ గ్రౌండ్సుగా, దోమలకు, పాములకు ఆలవాలంగా మారి పిచ్చిమొక్కలతో బహిరంగ మలమైత్ర విసర్జనకు వీలైన ప్రదేశాలుగా మారి, పెద్ద సమస్యగా తయారయ్యాయి. ఒక నిర్ణీత సమయంలోగా ఆయా సైటు ఓనర్లు వాటిని చదును చేసి శుభ్రపరిచే చర్యలు తీసుకోకపోతే, మున్సిపాలిటీ వారు ఆ ఆస్తుల్ని జప్తు చేసుకుంటామని బెదిరించి అవి ఎవరివైనా ఎంత ధనము, పలుకుబడీ, అధికారమూ కలవారైనా సరే, కఠినమైన చర్యలు తీసుకోవాలనీ, దానికి తమవంతు సహకారం పూర్తిగా అందిస్తామని శ్రీ చిట్టూరి సుబ్బారావు గారి తదితర పురప్రముఖులు నొక్కి చెప్పారు. పట్టణంలో అటువంటి 42 low lying sites ని గుర్తించడం జరిగిందనీ, పౌరవేదిక సూచించినట్లు చాలాచోట్ల కఠిన చర్యలు తీసుకుంటామని బోర్డులు పెట్టామని చెప్పి, కమీషనరుగారు ఆ బోర్డును కూడా సమావేశంలో అందరికీ చూపించారు. పౌరవేదిక వారి స్పందనకు సంతోషించి, వారి సహాయ సహకారాలతో, ఈ విషయమై తగిన చర్యలు యుద్ధ ప్రాతిపదికన మీద తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## III బహిరంగ మలమూత్ర విసర్జ

సులభ శౌచాలయాలు కట్టడానికి ప్రతిపాదనలు ఉన్నా స్థలాభావం వలన, కోర్టు అనుమతి లేనందువలన, ఆపని చేపట్టలేక పోయామని దీనికి ప్రత్యామ్నాయంగా, కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో (new technology) చౌకగా, సుమారు 2.5 లక్షల వ్యయంతో నీరు అవసరం లేని బయో టాయిలెట్లు (Bio toilets) ముఖ్యమైన చోట్ల ఏర్పాటు చేస్తామని కమీషనరు గారు చెప్పారు. ఒక రకమైన బాక్టీరియాతో (bactiria) పనిచేసే ఈ శౌచాలయాలలో నీరు అవసరం ఉండదనీ దుర్వాసన రాదనీ వారు చెప్పారు.

## IV డంపింగ్ గ్రౌండు (Dumping Ground)

డా॥ వి.వి. రామదాసు గారు వెర్మీ కంపోస్టు (Venrmi-Compost) తయారు చెయ్యమని సలహా ఇచ్చారు. దీనిపై స్పందిస్తూ ప్రస్తుతం డంపింగ్ యార్డు (Dumping yard) లో చెత్త తీరుతెన్ను లేకుండా గుట్టలుగా పేరుకు పోయిందనీ దానిని చదును చేసే పని రెండు సంస్థలకు (2 Agencies) అప్పగించామని, అది ఒకటి, రెండు నెలల్లో పూర్తి అవుతుందనీ, ఆ తర్వాత విండ్రోజ్ (Windrose) పద్ధతిపై కంపోస్టు

(Compost) తయారు చెయ్యడం మొదలుపెడతామనీ కమీషనరు గారు చెప్పారు. ఈ పద్ధతి క్రమబద్ధీకరణ తర్వాత చెత్త పేరుకు పోవడం అనే సమస్య డింపింగ్ యార్డులో ఉండదనీ కంపోస్టు విక్రయంతో మున్సిపాలిటీకి ఆదాయం కూడా వస్తుందనీ, కమీషనర్ గారు చెప్పారు.

## V ప్లాస్టిక్ నిషేదం

40 మైక్రాన్ వంటి టెక్నికలిటీలలోకి (technicalities) వెళ్ళకుండా, ప్లాస్టిక్ కవర్లు వాడకాన్ని పూర్తిగా నిషేదించడం పర్యావరణానికి అన్ని విధాలా శ్రేయస్కరం అని కమీషనరుగారు చెప్పారు. బొబ్బిలిలో ప్రజల సహకారంతో మంచినీటి పాకెట్లు (Water Packets) కూడా నిషేదించి, సోడాలాంటి వాటిని ప్రోత్సహించి, మంచి ఫలితాలు సాధించామనీ, పౌరవేదిక వారి సహాయ సహకారాలతో తణుకు ప్రజలలో కూడా అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆ దిశగా తగిన చర్యలు తీసుకుంటామని కమీషనరు గారు చెప్పారు.

వచ్చే విద్యాసంవత్సరం నుంచీ (academic year) కాలేజీ విద్యార్థులను, పట్టణ యువతను ఈ కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించి మున్సిపాలిటీ వారితో భుజం భుజం కలిపి పట్టణ పారిశుధ్యాభివృద్ధికి తమ వంతు కృషి, సహకారం నూటికి నూరు శాతం అందిస్తామని శ్రీ చిట్టూరి సుబ్బారావుగారు చెప్పారు.

అసలంటూ పని ఏదైనా కొందరు మొదలుపెడితే, మాస్ సైకాలజీ పనిచేసి (mass psychology) అందరూ ఆకర్షితులౌతారని, పౌరులు, మున్సిపల్ సిబ్బందీ, మరింత బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తారని తాను ఆశిస్తున్నాననీ ఆయన అన్నారు.

పదిహేను రోజుల తర్వాత (Specific date between 7th match -15th march) తిరిగి సమావేశమై పై హామీల మీద సమీక్ష చేద్దాం అనే నిర్ణయంతో సభ ముగిసింది. ■




Best Compliments
TEJASWI PACKAGING PVT.LTD
PLOT NO 6A, PHASE I, IDA, CHERLA PALLY, HYDERABAD - 500 051
PHONE NO 27261451 TELEFAX 27262119 MOBILE 9885101042
M.G. Sai Baba
63-Nampally Constituency
ఒక్కడైతే ఒంటరే - ఒక్కటైతే ఉప్పెనే

# ఉద్యమ నిర్మాణం - బలాలు, బలహీనతలు

## - ఒక పరిశీలన

**పుట్టా సురేంద్రబాబు**
సత్యాన్వేషణ మండలి వ్యవస్థాపకులు

ఉద్యమ మిత్రులందరకూ నూతన సంవత్సర ఉద్యమాభినందనలు. నిర్ణీత కాలావధుల్లో చేసుకునే సమీక్షలు ఉద్యమ కార్యాచరణ ప్రణాళికలో అవసరమైన మార్పులూ, చేర్పులకు దారితీసి, ఉద్యమాలను చైతన్యవంతంగా కొనసాగించుకునేందుకు అవసరమైన పునరుత్తేజాన్ని కలిగిస్తాయి.

సమీక్షలు సరైనవిగా ఉండాలంటే, ఉద్యమానికి ఉన్న గుణాలను, సామర్థ్యాలను గురించి చెప్పుకోవడం కంటే, అందులో ఉన్న దోషాలు, లోపాలు, బలహీనతలను ఉన్నవున్నట్లుగా గుర్తించి, దోషాలు వదిలించుకోడానికీ, లోపాలు పూరించుకోవడానికీ, బలాలు సమకూర్చుకోవడానికీ మనల్ని సన్నద్ధుల్ని చేసేవిగా ఉండాలి.

సురాజ్య ఉద్యమం ఒకరకంగా సమాజపునర్నిర్మాణాకాంక్ష కల ఉద్యమం. పునర్నిర్మాణోద్యమాలేవైనా దీర్ఘకాలం, పెద్ద ఎత్తున కొనసాగించాల్సినవిగా ఉంటాయి. అప్పుడు కూడా, ప్రజల్ని మేల్కొల్పడం, చైతన్యపరచడం అన్నదే ప్రధాన కార్యక్రమంగా కలిగి ఉంటాయి.

ప్రజల సమస్యలపై ఉద్యమ సంస్థలు పోరాడడం అన్నది ఆనవాయితీగా వస్తోంది. పునర్నిర్మాణోద్యమాలు ముందీ సాంప్రదాయపు పట్టు నుండి బైటపడాలి. ప్రజలకు సమస్యలపట్ల పరిష్కార రూపాల పట్ల తగినంత అవగాహన కలిగించాలి. పరిష్కారయత్నాలు తామే చేసుకునేలా వారిలో ప్రేరణ కలిగించాలి. సామాన్య మానవునిలో ఉమ్మడి సమస్యల విషయంలో ఆ పని తనది కాదు గదా, ఎవరో ఒకరు చేస్తారులే అన్న దృష్టో, మనమొక్కరం మొదలెడితే భారమంతా మనమీదే పడుతుంది అన్న దృష్టో ఉండి ఆ పనికి పూనుకోకుండా ఉండేట్లు చేస్తుంటుంది. ఇక్కడి నుండి వ్యక్తిని బైట పడవేయడమన్నదే ఉద్యమ కార్యక్రమానికంతటికీ లక్ష్యం కావాలి. వ్యక్తులలో అవగాహన లేకున్నా, క్రియాశీలత లేకున్నా, తలపెట్టిన ఏ పనులూ సక్రమంగా పూర్తికావు.

ప్రజలు పూనుకుంటేనే, ప్రజాసమస్యలు పరిష్కారమవుతాయి; అన్న భావనను ఈ మధ్య జేపీ తరచుగా వ్యక్తం చేస్తున్నారు. నా అభిప్రాయం ప్రకారం అది తాత్విక స్థాయి విలువ కలిగిన భావన ఇంకా స్పష్టంగా ఆ విషయాన్ని వ్యక్తపరచాలంటే, నిజంగా ప్రజలు వద్దనుకున్నదేదీ సమాజంలో ఉండదు, ఉండలేదు. ప్రజలు ఉండాలనుకుంటున్నవీ, ఉండనీయలేవనుకుంటున్నవీ మాత్రమే లోకంలో ఉండగలుగుతున్నాయి అన్న మాటలు సరిగ్గా సరిపోతాయి. కనుకనే సమాజంలో రావాలనుకుంటున్న మార్పు, మనం తేవాలనుకుంటున్న మార్పు, జనం కావాలనుకుని ఇష్టంతో పూనుకున్నప్పుడే, అప్పుడు మాత్రమే వస్తుంది. పూర్తిగా అన్వయించే ఒక విషయాన్ని ఉదహరిస్తాను. నిజాన్నరయ గలరేమో చూసుకోండి.

విజ్ఞులు, సమాజహితైషులూ, స్వార్థపరులూ కూడా, అవినీతి పోవాలి, అవినీతి పోవాలి అని తెగ గగ్గోలు పెట్టేస్తున్నారు కదా! ఇంతకూ అదేమైనా భూతమా? నేను పోను, నేను పోను అనిగాని అంటోందా? అలాంటిదేమీ లేదు. అవినీతి మూలాలు మనిషి, అదిన్నీ సమాజంలోని ఎక్కువ మంది మనుషులు మెదళ్లలో బలంగా పాదుకుని ఉన్నాయి. జనం దానిని ఉండనీలెమ్మని అనుకుంటున్నారు. కనుకనే అది ఈరీతిగా, ఇన్నాళ్ళు ఉండగలిగింది. ఎంత కాలమైనా ఉండగలదు కూడా. ఉద్యమ మిత్రులారా! సమాజంలో ఏదైనా ఉండకూడనిది ఉంది అంటే అందుకు రెండే రెండు కారణాలున్నాయి. 1. ప్రజలే దానిని ఇష్టపడుతున్నారు. 2. భరిస్తున్నారు. అంటే సమస్యగా చూడడం లేదు. ఎవరంగీకరించినా, అంగీకరించకున్నా ఒక్క చేదు నిజం చెప్పుకోవాలి. ప్రజలు అవినీతిని భరించలేమని గాని, తొలగించుకోవాలని గానీ అనుకోవడం లేదు. నిజంగా సింహభాగం జనంగాని అలా అనుకున్నకొద్ది కాలంలోనే అవినీతి అత్యంత కనీస స్థాయికి పడిపోతుంది. అలాకాక, కొద్దిమంది ఉత్సాహవంతులు ఎంతకాలం అవినీతి వ్యతిరేక పోరాటాలంటూ ప్రాకులాడినా అది తగినంతగా అదుపులోకి రాదు.

అందుకనే పునర్నిర్మాణోద్యమాలు ముందుగా వ్యక్తుల మెదళ్ళను సరిచేసే పనికి పూనుకోవాలి. వ్యక్తులలో అవగాహన లేదు. చైతన్యం లేదు. కనుకనే ఉద్యమకారుల పని, ప్రజల్ని మేల్కొల్పడం, కార్యోన్ముఖులగునట్లు చైతన్యపరచడం అన్నదేనంటున్నాం. అందుకు తప్పనిసరైనది, అధ్యయనం, శిక్షణ తరగతులు నిర్వహించడమే. ఈ విషయంలో సత్యాన్వేషణ మండలి,

ఐక్యమిత్ర మండలి ఆవిర్భవించిన నాటి నుండీ మిత్ర సంస్థలన్నింటికీ, శిక్షణా తరగతులు – కార్యకర్తల నిర్మాణము, స్థానిక నాయకత్వ నిర్మాణము, బృంద స్ఫూర్తి అన్న వాటి ప్రాధాన్యతను నొక్కి చెపుతూనే వస్తోంది. ఇప్పుడు మళ్ళీ, మరీ మరీగా నేను చెపుతున్నదేమంటే సురాజ్య ఉద్యమానికి, దాని స్వరూప స్వభావాలు, ఆశయాదర్శాల దృష్ట్యా ఈ అవసరం అంటే పెద్ద ఎత్తున కార్యకర్తలకు అధ్యయన శిక్షణ తరగతులు నిర్వహించుకోవలసిన అవసరం మరింతగా ఉంది. ఒక లక్షమంది కార్యకర్తలకు శిక్షణనివ్వాల్సి ఉంది అని జె.పి గారన్నప్పుడు నా వరకు నాకు సంతోషంతో పాటు ఒకింత వ్యాకులతా కలిగింది. పెద్ద ఎత్తున కార్యకర్తల నిర్మాణం అవసరం, ఆ పని చేయాలనుకుంటున్నాం అని వారన్నది సంతోషాన్ని కలిగించడానికి, లక్షమందికి శిక్షణ అన్నమాట దాని వాసిని నాసిగా మార్చేస్తుందేమోనన్న ఆందోళనతోపాటు, శిక్షణ పొందినవారుగా తమని తావెంచుకునే ఆ లక్షమంది కేవలం రాశికి పరిమితిమవుతారేమోనన్న ఆలోచనా కలిగింది. ఎందుకంటే....

1. ఉద్యమ భావజాలం పట్ల తగినంత అవగాహన 2. సమాజ పునర్నిర్మాణం విషయంలో బలమైన ఇచ్ఛ 3. కార్యకుశలత 4. ప్రసంగ నైపుణ్యత 5 తగినంత సమయాన్నివ్వగల అవకాశం ఉన్న వ్యక్తులు : కనీసం జిల్లాకు 20 మందిగానీ, అవకాశముంటే మొత్తం రాష్ట్రానికి 2500 మంది గాని ఉంటే, ఒక్కొక్కరు నెలకు 4 రోజులు ఉద్యమం పనిమీదే ఉండగలిగితే, మార్పు దిశగా ఒక సంవత్సరంలోనే ఒక ఉప్పెనలాంటి వాతావరణాన్ని సృష్టించవచ్చు.

1. సమయాన్ని పాటిస్తాను.
2. మాటకు కట్టుబడి ఉంటాను
3. చేస్తానన్న పని మనస్సు పెట్టి చేస్తాను.

అన్న మూడు ప్రతిజ్ఞలు చేయగలిగిన వ్యక్తులున్న ఉద్యమాలు మాత్రమే ఆగకుండా సాగుతుంటాయి. జిల్లాకు ఒక్కరు వీలుంటే ఇద్దరు పూర్తి సమయాన్నివ్వగలిగే వ్యక్తులుండి, పై సంఖ్యలో సగం మందినైనా పైన చెప్పిన 'పంచశీలాలున్న' వారిని సమకూర్చుకో గలిగినా ఉద్యమ కార్యాన్ని ఎంతో ప్రభావవంతంగా నడిపించవచ్చు. పై ఐదు సామర్థ్యాలుండి, మూడు ప్రతిజ్ఞలు చేసి వాటిని పాటించగల వ్యక్తుల్ని రూపొందించుకోవడమే ప్రథమ దశ ఉద్యమ లక్ష్యం కావాలి. దీనినే ఉద్యమ నిర్మాణపు పునాది, మరియు పంజరం (చట్రం) అంటారు. దీనిని గాని బలంగా చక్కగా రూపొందించుకోగలిగితే, ఒక ఆ ఉద్యమ కార్యం నిర్విఘ్నంగా సాగిపోతుంది.

"కలిసిపోవడం, కలుపుకుపోవడం, చేయందించడం, చేయందుకోవడం," సమిష్టి యత్నాలు అవసరమైన పనులకు అనైక్యతే పెద్ద అడ్డుగోడ. పని చేయాలని ఉండీ, చేయగలిగి ఉండి కూడా ఈ కలివిడితనం గాని లేకుంటే, అట్టి వైఖరి గల వారివల్ల సమిష్టియత్నాలు ఏనాటా బలంగా జరగవు కూడా. ఈ కలివిడితనంగాని లేకుంటే, అట్టి వైఖరి గల వారివల్ల సమిష్టియత్నాలు ఏ నోటా బలంగా జరగవు. కనుక క్రియాశీల కార్యకర్తలెవరైనా పై సూత్రాన్ని గురించి స్పష్టమైన అవగాహన కలిగించి, అలా కలివిడితనం కలిసి పని చేయడాన్ని గురించి మాటిమాటికీ గుర్తు చేస్తూ దాన్ని అలవాటుగా మార్చుకునేలాగూ శ్రద్ధ తీసుకోవాలి. స్థానిక నాయకత్వం, బృందనాయకత్వం, సహచర నాయకత్వం అన్న ' ముప్పురి' సూత్రం ఈ ఈ విషయాన్ని తెలియపరిచేదే.

– సమాజ పునర్నిర్మాణోద్యపు మూలబలం భావాలలో మార్పుతేవడం అన్న దగ్గరుంది. కనుక సురాజ్య ఉద్యమంలాంటి వాటికి ప్రచార విభాగం వెన్నెముకలాంటిదవుతుంది. ప్రచారవిభాగం పటిష్టంగా ఉండాలంటే, అందుకు అవగాహన, ప్రసంగనైపుణ్యతలన్న రెండు సామర్థ్యాలు కల వ్యక్తులవసరం అందులోనూ, పర్యటన విభాగాన్ని రూపొందించుకోవాలి. పర్యటన విభాగం (రాష్ట్రశాఖ); పర్యటన విభాగం (జిల్లాశాఖ) అన్న రెంటి వరకు ఏర్పడినా సరిపోతుంది. రాష్ట్ర పర్యటన విభాగంలో 10 మంది, జిల్లా విభాగరిలో జిల్లాకు ఇద్దరు ఉన్నా సరిపోతుంది. ఆర్.యస్.యస్.లో ఒక నిబంధన ఉంది. అందులో ప్రచారకునిగా పరిచేయదలచుకున్నవారు, పనిచేయాలనుకున్నకాలం పూర్తి సమయాన్నివ్వవలసిఉంటుంది. ఆ నిబంధన వల్ల అందుకు పూనుకునేవారు ముందుగానే మానసికంగా సిద్దమవడము, పనేమిటన్న స్పష్టత ఉండడము జరుగుతుంది గనుక ఉద్యమ ప్రణాళిక అంచనాల విషయంలోనూ స్పష్టత, నిర్దుష్టత ఉంటుంది. జిల్లా ప్రధాన బాధ్యులు కూడా పూర్తి సమయాన్నివ్వగలిగి ఉంటే ఇక అట్టి ఉద్యమాలు త్వరత్వరగా ఊపందుకుంటాయి.

| | | |
|---|---|---|
| - **జిల్లాకు ఇద్దరు ప్రధాన బాధ్యులు,** | | 125 మంది |
| **ఇద్దరు ప్రచారకులు** | **- 4X25 =100** | |
| - **రాష్ట్రానికి 10 మంది ప్రచారకులు** | | |
| **రాష్ట్ర ప్రధాన బాధ్యులు** | **- 10+15 =25** | |

ఈ సంఖ్యే అత్యంత కీలకమైనది. ఉద్యమనిర్మాణానికి మూల స్థంభాల భూమికను నిర్వహించగలదిన్నూ అవుతుంది. శతదా యత్నించైనా ఈ నిర్మాణం పూర్తి చేసుకోగలిగితే అట్టి ఉద్యమాలు స్థిరమైన నీతిని, గతినీ కూడా సంతరించుకుంటాయి. నిశితంగా పరిశీలించి చూస్తే చాలా ఉద్యమాలు, ఈ పీఠాకృతి నిర్మాణ పరంగా చాలా బలహీనంగా, లోపాలతో కూడి

ఉంటున్నాయి. సరైన ప్రణాళిక లేని యత్నాలు ఉద్యమాల పేరిట చెలామణి కావడమే ఎక్కువగా కనపడుతోంది. ఈ లోపం లేకుండా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సి ఉంది.

– 'కర్త", ఉద్దేశము, పరికరాలు, విధానము, పని – ఫలితము' అన్నది సార్వత్రిక నియమము. ఏ కార్యాన్ని సాధించాలన్నా, మొదటి ఐదు కారణ సామాగ్రి అవుతాయి. కారణ సామాగ్రి సమకూరకుండా కార్యం సిద్ధించదు అన్నది కార్యచరణ నియమం. ఈ కారణ సామాగ్రి గురించి ఒకింత విచారించుకుందాం.

1. కర్త: – స్వతంత్రం కర్త అన్నది సూత్రం. అంటే తన వశంలో తానుండి పనికి పూనుకునేవారు అని. ఏదైనా ఒక పనిని ఆరంభించేవాడు, ఆ పని ఎందుకు చేయాలో తెలిసి, అందుకు తనకుతానుగా ఇష్టపడినప్పుడూ అతనిని కర్త అనడానికి వీలవుతుంది. అలాకాక, ఆలోచన, అభిరుచి తనది కాకుండానే, ఇతర వ్యక్తుల వల్ల ఆ పనిలో పాలొంటున్నవారిని ఆ పనికి లేదా, ఆ పని చేయిస్తున్నవానికి ఉపకరణాలు అనాల్సిందే. కనుకనే, అధ్యయన, శిక్షణ తరగతుల ద్వారా కార్యకర్తల నిర్మాణం జరగాలి అని అంటున్నాము. తరచుగా కార్యకర్తలుగా మనకెదురుపడే అనుచరగణం గానీ, సేవికజనం గానీ, కూలీజనంగానీ కార్యకర్తలనడానికి సరిపోరు అట్టివారంతా పరికరాల రూపంలో భౌతికశక్తిగా పనిచేస్తారు. అప్పుడైనా రాశికి – సంఖ్యకు – తగిన స్థాయిలో ఉండదా శక్తి పరిమాణము. కొన్ని కొన్ని సార్లైతే, అవగాహన, శిక్షణ లేనందున అట్టి వ్యక్తులు అదుపు తప్పి పరిస్థితులు వికటించే ప్రమాదమూ ఉంది.

ఒక్కమాట ! గత నలభై ఏండ్లుగా ఉద్యమాలను శ్రద్ధగా, నిశితంగా పరిశీలిస్తూ వస్తున్న నా దృష్టంతా ఒకే ఒక్క అంశం దగ్గర కేంద్రీకృతమై ఉంది. ప్రతి ఉద్యమానికి కార్యకర్తల లోపం ఉంది. పైగా ఆ లోపాన్ని సరిగా గుర్తించని నాయకత్వమే ఎక్కువసార్లు, ఎక్కువ సమయం సారథ్య బాధ్యతలు నిర్వహిస్తోంది. ఇక కొద్దిమందైతే అధ్యయన శిక్షణ తరగతుల (కార్యకర్తల నిర్మాణపు) అవసరాన్ని గుర్తించీ, మందనుపోగేయడం, సభలు, సమావేశాలు నిర్వహించడమంత సులభమైంది కాదనే నిజాన్ని గమనించి ఆ పని నెత్తికెత్తుకోవద్దు అనుకుంటున్నారు. కథాచిత్ మొదలెట్టినా కొద్ది కాలంలోనే విరమించుకుంటున్నారు.

సమాజ పునర్నిర్మాణ కార్యమన్నది 1. సుశిక్షితులైన కార్యకర్తలు 2. అవగాహన, క్రియాశీలత కల పౌరులు అన్న రెండు సమూహాల తయారీపైనే ఆధారపడి ఉందని, సత్యాన్వేషణ మండలి ఆది నుండీ చెపుతూనే వస్తోంది. అందునా ఉద్యమ వేదికలు ముందుగా చేయాల్సింది ఉద్యమ నిర్మాణాన్నే. అది పైనున్న కార్యకర్తల నిర్మాణంతో ఆరంభం కావాలి. కార్యకర్తల నిర్మాణం జరిగేచోటు అధ్యయన శిక్షణకేంద్రమే – ఈ సందర్భంలో గుర్తుచేసుకోదగిన ఒక బుద్ధవచనం ఉంది. శ్రద్ధగా గమనించండి.

సమ్యక్ జ్ఞానము, సమ్యక్ సంకల్పము, సమ్యక్‌వాక్కు, సమ్యక్ కర్మ అన్న నాల్గింటిని కలిగి ఉండాలి. కార్యసాధకుడైనవాడు ఈ నాలుగూ కలిగి ఉన్నవాడు ఉన్నతస్థాయికి చెందిన కార్యకర్త కాగలుగుతారు. వ్యక్తులలో అధ్యయన, శిక్షణలన్నవి మాత్రమే పై నాలుగు సామర్థ్యాలను కలిగించి, పెంచి, పోషించగలుగుతాయి. అందుకనే ఐక్యవేదికలో, సాధారణ అధ్యయన శిక్షణాంశాలుగా 1. అవగాహన క్రింద : – ఉద్యమాశయాదర్శాలు, నియమ నిబంధనలు, దశలవారీ కార్యచరణ ప్రణాళిక, వనరుల సమీకరణ, కలివిడితనంతో పనిచేయాలన్న దృష్టిని 2. ప్రేరణ ద్వారా ఉద్దేశ స్పష్టతను, తపనను కలిగించడం ద్వారా సమ్యక్ సంకల్పాన్ని, 3. ప్రసంగ నైపుణ్యతలను నేర్పడంద్వారా సమ్యక్‌వాక్కును, 4. క్షేత్రస్థాయిలో పనులు చేయించడం ద్వారా సమ్యక్ కర్మను అలవరచాలన్న విధానాన్ని అమలు చేస్తున్నాము. సరైన ప్రతి ఉద్యమ సంస్థ ఆ అంశాలను, క్రమాన్ని అందిపుచ్చుకుని, తమ తమ ఉద్యమాశయాలకు అవసరమైన రీతిలో, అవసరమైన పరిమాణంలో రాశి, వాసి అన్న రెండు సరిపడినంతగా ఉండేలా ఉద్యమ నిర్మాణానికి, అకుంఠిత దీక్షతో యత్నించాల్సి ఉంటుంది. ఇక్కడో సూత్రం ఉంది. సూత్రం – సఫలతకు సూత్రం ఎంత పనికి అంత యత్నం అన్నదే ఇది నిజమో కాదో గమనించండి ముందు.

– ఎట్టి వ్యక్తులు – ఎట్టి వ్యవస్థ (రాజ్యాంగము – చట్టాలు)నో అట్టి సమాజమే ఉనికిలో ఉంటుంది. వ్యక్తి నిర్మాణం సమాజపు బాధ్యత. పాలన, నిర్వహణ విభాగం (ప్రభుత్వం) దానికి తన ప్రాథమిక విధిగా భావించి కర్తవ్య నిర్వహణకు పూనుకోవాలి. ఎట్టి సమాజాన్ని కోరుకుంటున్నామో అట్టి, అందుకు తగినట్టే వ్యక్తుల్ని, వ్యవస్థను రూపొందించుకోవాలి. ఇది నిర్వివాదాంశం. అందులో వ్యవస్థగా మన ప్రజాస్వామ్యాన్ని ఎంచుకుని, దానిని సాధించుకోవడానికి అవసరమైన సూత్రీకరణలను రాజ్యాంగ రూపంలో తెచ్చుకున్నాం. కొద్దిపాటి సవరణలు, ప్రణాళికలు చేసుకోవాలనే ఉన్నప్పటికీ, మన రాజ్యాంగ ప్రజాస్వామ్యబద్ధంగా మెరుగైన సమాజాన్ని సాధించుకోవడానికి అవసరమైన చాలా మంచి లక్షణాలను కలిగి ఉంది. కనుక సురాజ్య స్థాపనకు ఇక కావలసింది యోగ్యులైన పౌరుల నిర్మాణమే.

నా దృష్టికి అందినంతలో మనమెవరంగానీ, ఈ దశలో చేయదగినది రాజ్యాంగాన్ని అమలు పరచుకోడానికి తగిన రీతిలో ప్రవర్తించే విధంగా ప్రజలను సిద్ధం (సన్నద్ధం) చేయడమే. సురాజ్య ఉద్యమం ముందున్న బృహత్తర కార్యక్రమం ఇదే. ఇది మాత్రమేనన్నది నా దృఢాభిప్రాయం.

సమాజాన్ని, ఉన్న స్థితినుండే, అనుభవించు - అందుకు ఏదో ఒక మార్గం 'ఆర్జించు' అన్న వరవడి నుండి సరైన మార్పుతో కూడి, ఒకింత మెరుగైన స్థితికి చేర్చాలనే ఉద్దేశంతో ఆరంభించిన ఏ ఉద్యమాలైనా, మునుముందుగా, తన కార్యకర్తలను, ఉద్యమాశయాల కనుగుణ్యంగా తనను తాను మార్చుకుంటూ, మరింత మందిని సమకూర్చుకునేలా ప్రేరేపించి శిక్షణ ద్వారా తగిన అభ్యాసమూ చేయించాలి. ఎందుకంటే, సఫలతకు సూత్రం ఎంత పనికి అంత యత్నం, అన్నది దాని సరైన అర్థంలో ఆకృతి దాల్చడానికి ఇంతకంటే మార్గం లేదు.

ఎంతపనికి అంత యత్నం అన్నదానిలో, పనికి అవసరమైన రాశి, వాసి అన్న రెండు అంశాలు ఇమిడి ఉన్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే, ఆ పనికి అవసరమైన పరిమాణంలో 'నిపుణశ్రమ' అన్న దానిని సూచిస్తుంది. అట్టి నిపుణశ్రమ చేయగల వ్యక్తులు అధ్యయనాన్ని, శిక్షణను అందించడం ద్వారానే రూపొందుతారు.

ప్రజలను తట్టిలేపి, కార్యోన్ముఖులను చేయతలపెట్టిన ఏ ఉద్యమాలైన, తానెంచుకున్న పరిధిలో, స్థానిక ప్రజల దగ్గరకు వెళ్ళి వాళ్ళను కదిలించేవని, దీర్ఘకాలం, మాటిమాటికీ, పట్టువదలకుండా చేస్తూ రావాలి. ఉద్యమ కార్యకర్త, ప్రజలకు ఇతడు తమవాడేననిపించాలి. కేవలం సుద్దులు చెప్పేవారిగానో, వాగ్ధానాలు చేసేవారిగానో కనిపించే, అనిపించే వ్యక్తుల్ని పట్టించుకోవడం మానేశారు వాళ్ళు. కనుక ప్రజలతో మమేకం కాగలగటం, సమాజ పునర్నిర్మాణోద్యమ కార్యకర్తలకు, నాయకునికీ కూడా ప్రాథమిక లక్షణం కాగలగాలి. ఈ లక్షణంగాని అలవరుచుకోకుంటే జనం మనల్ని మానసికంగా ఎడంగానే ఉంచుతారు.

సహ ఉద్యమ మిత్రులారా! సురాజ్య ఉద్యమ నిర్మాణకర్తలారా! సాటి కార్యకర్తగా ఎంతో మరింతగా నా ఆలోచనలను పంచుకోవాలని ఉన్నా, స్థలభావం రీత్యా పత్రికాముఖంగా అది అనుకున్నంతగా వీలవదు. కనుక వీలునుబట్టి మళ్ళీ కలుద్దాం. అంతవరకు, సూత్రప్రాయమైన భావాలను మననం కొరకుగా మళ్ళా గుర్తుచేస్తాను.

1. సురాజ్య సాధన అన్నది 'మంచి ఒప్పందం (రాజ్యాంగ) ? మంచి ప్రజలు' సమకూరినపుడే వీలవుతుంది.

2. ఎ) అవగాహన బి) ధృడేచ్ఛ సి) కార్యకుశలత డి) ప్రసంగ నైపుణ్యత ఇ) సమయాన్నివ్వగలిగి ఉండడం అన్న పంచశీలాలున్న, వ్యక్తులే ఉత్తమ కార్యకర్త (నాయకుడు) కాగలుగుతాడు.

3. ఎ) సమయాన్ని పాటిస్తాను. బి) మాటకు కట్టుబడి ఉంటాను సి) చేస్తానన్నపని మనసుపెట్టి చేస్తాను అన్న మూడు ప్రతిజ్ఞలు వారు స్వచ్ఛందంగా స్వీకరించాలి.

4) ఉద్యమ నిర్మాతల పాత్రలో ఉన్న వాళ్ళు చేయాల్సింది; కార్యకర్తలను, స్థానిక శాఖలను, రూపొందించడమే. ఇక ఉద్యమ కార్యం వాళ్ళే చేస్తారు. అప్పుడు కూడా వాళ్ళు చేయాల్సింది మంచి సమాజం కోసం ప్రజల్ని సిద్ధపరచడమే.

5) ఉద్యమాశాయాలకు అనుగుణంగా తననితాను మలచుకుంటూ, తనలాంటి మరికొందరిని తయారుచేసుకునే పనిపై శ్రద్ధ పెట్టినవారే సమర్థులైన కార్యకర్తలనదగి ఉంటారు.

6) సామాన్య మానవునికీ, ఉద్యమకారునికీ మధ్యనున్న తేడా ఏమిటంటే, సామాన్యులకు ఇతరుల నుండి తనకేమైనా లబ్ధి చేకూరితే బాగుండును. అన్న భావనతో ఉంటారు. మిత్రులారా! నీ మనస్సేమంటూందో చూసుకో.

7) యువతగాని, గ్రంథాలయానికి, వ్యాయామశాలకు అలవాటుపడితే క్రమంగా కాలక్షేపానికి, దురలవాట్లకు దూరమవుతారు. కనుక గ్రామ గ్రామాన, ప్రతివార్డునందూ పట్టణం వ్యాయామశాల, పఠనాలయములను ఏర్పారచగలిగి పునర్నిర్మాణోద్యమం, కీలకమైన మలుపుకు తిరగడానికి అవసరమైన వాతావరణాన్ని సృష్టించినట్లే అవుతుంది. ఇదొక గొప్ప ప్రయోగం కాగలుగుతుంది. మన ఉద్యమమే, సురాజ్య పఠణాలయం, సురాజ్య వ్యాయామశాలలను, ఉద్యమంతో సంబంధం వారి నిర్వహణలో ఏర్పరచగలిగితే సురాజ్య ఉద్యమం గట్టిగా వేరూనుకుని నిలదొక్కుకున్నట్లే.

**ముగింపు**

1. అధ్యయన శిక్షణ తరగతులు పెద్ద ఎత్తును నిర్వహించడం
2. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో శిక్షణ పొంది, సమయాన్నివ్వగల కార్యకర్తల నిర్మాణం
3. సమష్టి నాయకత్వం, సహచర నాయకత్వం, స్థానిక నాయకత్వం అన్న వాటిపై గట్టి దృష్టి పెట్టడం
4. మూడు ప్రతిజ్ఞలు - పంచశీలాలు అమలు పరుస్తాను అన్న దృష్టి కలవాళ్ళే ఉద్యమ సారధులు కాగలగుతారు.
5. దేశాన్ని తనదిగా భావిస్తూ, అది ఉండలవసినట్లు లేదని తలపోస్తున్నవాళ్ళే మార్పుకై గట్టిగా కృషి చేస్తారు.
6. ఉద్యమ భారాన్ని మోసేవారు కొందరు, ఉద్యమానికి భారమయ్యేవారు మరికొందరు. ప్రతి ఉద్యమంలోనూ ఈ రెండు రకాలవారు ఏదో ఒక నిష్పత్తిలో చేరే ఉంటారు.
7. వెదుకు, గమనించు, సమీకరించు, సంఘటితపరుచు, పోరాడు - ఇదే సరైన క్రమం. ■


విద్య వ్యాపారం కాదు !
శ్రమయేవ జయతే
అది ఒక సామాజిక బాధ్యత !!
సాదినేని చౌదరయ్య కళాశాల
మద్దిరాల
City Office : Chowdaraiah Public School, N.R.T. Center, Chilakaluripet
Cell : 9704473767, 9703530527, 9490399612
CA-CPT and ICET - Coaching classes are Organised every year
గ్రామీణ యువతకు ఉన్నతవిద్య అందుబాటులోకి రావాలన్న శ్రీ చౌదరయ్యగారి సదాశయమే ఈ కళాశాల.
ఇరవైఏళ్లుగా ప్రవర్ధమానమవుతున్న ఈ కళాశాల విద్యార్థులెందరో దేశవిదేశాలలో ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడ్డారు.
సమగ్ర విద్యాభివృద్ధి దృష్టిలో ఉంచుకొని అనేక కోర్సులు ఈ కళాశాలలో అన్ని ఆధునిక వసతులతో నిర్వహిస్తున్నాము.
స్థాపితం : 1985
(Affiliation No : 130081)
ఫోన్ నెం : 08647-254270
శ్రీ సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్
ఎన్.ఆర్.టి.రోడ్డు, చిలకలూరి పేట
(నర్సరీ నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియం)
పట్టణములో CBSE (NCERT Syllabus) ఏకైక విద్యాసంస్థ
SRI SADINENI CHOWDARAIAH PUBLIC SCHOOL
చదువులమ్మ నెలకొన్న విజ్ఞాన రూపం ... విలువల వెలుగులు నిండిన ప్రకాశ స్వరూపం
ధనలక్ష్మి సంస్థల ప్రేమ స్వరూపం ... చౌదరయ్య తాతకలల సాకారరూపం
శ్రీ సాదినేని చౌదరయ్య పాఠశాల ప్రాంగణం
ఎన్నో ఉన్నత ప్రమాణాల, కలబోత అంటే చౌదరయ్య స్కూలే - విజ్ఞానము, సంస్కారం విరబోసిన తోట చౌదరయ్య స్కూలే
విద్యకు నెలవు అంటే చౌదరయ్య స్కూలే - భవితకు బంగారు బాట చౌదరయ్య స్కూలే
ధనలక్ష్మి హృదయ, లయల ప్రతిరూపం చౌదరయ్య స్కూలే


SPARROCON
associates
a complete solution for Heritage conservation
Plot # 413, Ground Floor,
Road No. 22, Jubleehills,
Hyderabad - 500 034.
Cell: 98486 11355
Tel: 040-32211355
E-mail: sparrocon@gmail.com
www.sparrocon.com
architecture • conservation • management • interiors
సురాజ్య ఉద్యమ శుభాకాంక్షలు... చిలకలూరిపేట
www.loksattachilakaluripet.org
సురాజ్య ఉద్యమం
Madasu Bhanu Prasad
Constituency Incharge, Chilakaluripet
Cell : 9441753329
bhanu.cpt@gmail.com


మీ వివాహాది శుభాకర్యములకు
తూర్పు వాకిలితో ముస్తాబై
రంగు రంగుల దీపకాంతులతో
విరాజిల్లుతూ మీ ముందుకు వచ్చింది.
కళ్యాణం....
కమనీయం....
జీవితం.
శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి కళ్యాణ మండపము
NH - 5, మారుతీ నగర్, బొప్పూడి డొంక, చిలకలూరిపేట
వాస్తుకు అనుగుణంగా అందంగా అలంకరించబడిన మండపం
ఆధునికతకు అద్దంపడుతూ చల్లదనం కలిగించే సెంట్రల్ ఎ/సి
కంటికి ఇంపైన లైటింగ్‌తో కళ్యాణ మండపము మరియు ఫర్నిచర్
మీల్స్ టేబుల్స్, కుర్చిలతో అలంకరింపబడిన విశాలమైన భోజన హాలు
ఎ/సి విశ్రాంతి గదులు మరియు వంట గది (సామానులతో)
బర్త్ డే మరియు ఓణిల ఫంక్షన్లకు మినీ ఫంక్షన్ హాల్ సౌకర్యం
24 గంటలు నీటి సౌకర్యం మరియు జనరేటర్ వసతి కలదు.
గుంటు జనార్ధన్
సెల్ : 98498 21586


Best Compliments
సదుపాయాలు:
1. శ్రీకాకుళంలో మొట్టమొదటి 50 పడకల తల్లి పిల్లల హాస్పిటల్
2. అత్యాధునిక ఎ.సి. ఆపరేషన్ థియేటర్
3. 2 అత్యాధునిక లేబర్ రూములు
4. నెబ్యులైజర్ సదుపాయము
5. పల్స్ ఆక్సీమీటర్
6. బబూల్ సిపేప్
7. నియో పప్
8. వెంటిలేటర్
9. ఫీటల్ డాప్లర్
10.అల్ట్రా సౌండ్ స్కానింగ్ సదుపాయం
11.ఇన్‌ఫ్యూజన్ పంప్స్
12. లాపారోస్కోపి
13. 24గం॥ డయాగ్నొస్టిక్ లేబరేటరీ, ఎక్స్-రే, మెడికల్ స్టోర్స్ సదుపాయం
పిల్లలకు ప్రత్యేక సేవలు:
నెలలు నిండని పిల్లలకు, బరువు తక్కువ పిల్లలకు ప్రత్యేక చికిత్స విభాగం (NICU)
పుట్టిన తరువాత వచ్చు కామెర్లకు ప్రత్యేక చికిత్స 1.ఫోటో థెరపి, 2. రక్తమార్పిడి (Blood Exchange Transfusion)
చిన్నపిల్లలో వచ్చు ఉబ్బసం (బాల ఉబ్బసం)కు ఆక్సిజన్ మరియు నెబ్యులైజర్ సదుపాయములు
వ్యాక్సిన్ క్లినిక్
Adolescent Clinic
స్త్రీలకు ప్రత్యేక సేవలు:
Infertility Clinic సంతానము లేని దంపతులకు ప్రత్యేక చికిత్స, కౌన్సిలింగ్, కృత్రిమ గర్భధారణ (IUI)
సంక్లిష్ట గర్భిణీ తనిఖీ మరియు చికిత్స (Treatment for high risk Pregnanc
నవీన పద్ధతులనుపయోగించి కాన్పులను సులభంగా చేయుట.
Family Planning Clinic గర్భనిరోధక పద్ధతులపై దంపతులకు ప్రత్యేక కౌన్సిలింగ్
మెనోపాజ్ దశ దాటిన స్త్రీలకు హార్మోన్ థెరపి
Cancer Screening Clinic కేన్సర్ వచ్చు లక్షణములను ముందుగా కనుకొని చికిత్స
క్రయో థెరపి
స్త్రీ సంబంధిత వ్యాధులకు కోత, కుట్లు లేకుండా లాపారోస్కోపి ద్వారా ఆపరేషన్లు చేయబడును
కాల్పోస్కోపి ద్వారా గర్భసంచి ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్
విజయహర్ష తల్లి పిల్లల హాస్పిటల్
వన్ వే ట్రాఫిక్ రోడ్, సరస్వతి మహల్ థియేటర్ దగ్గర, శ్రీకాకుళం,
ఫోన్ : 08942-220221, 9866627295
FACILITEIS & SERVICES
Neonatal Intensive Care
Paediatric Intensive Care
Adolescent Care
Infertility Services
Antenatal Care
Obstetric Care
Geriatric Care
Complete Care For Women & Children
Ventilator
C PAP / Bi PAP
Well Equipped OTS - 2
Well Equipped Labour Rooms - 2
Ultra Sound
Fetal Doppler
Laparoscopy
Calposcopy
IUI
24 hours Diagnostic Laboratory
X-Ray, Pharmacy


Centre for Distance Education
Acharya Nagarjuna University
Nagarjunanagar - 522 510, Guntur.A.P. website : www.anucde.com, www.anucde.ac.in
COURSES OFFERED
M.Sc.Courses
Botany
Zoology
Physics
Chemistry
Microbiology
Mathematics
Information Tech.
Computers
Psychology
Statistics
Food & Nutrition
Bio informatics
M.A. Courses
Telugu
English
Economics
History
Political Science
Sociology
Social Work
Journalism
Hindi
M.Com.
M.H.R.M.
Professional Courses
MCA
MBA (3yrs with dual spec.)
MBA(Marketing)
MBA(Finance)
MBA(HRM)
MBA(Banking&Insu. Mgt.)
MBA(Hospital Admn.)
Master of Bus. Economics
LL.M. (Labour Laws)
LL.M. (Constitutional Law & Administrative Law)
LL.M. (Torts & Crimes)
LL.M. (Corporate & Securities Law)
B.L.I.Sc.
PG Diploma Courses in
(Management, Bio-Technology, Bio-Informatics, IT, Hotel Mgt., Computer Applications, Journalism & Mass Comm.,)
UG Courses :
B.A. (Economics, History, Politics, Sociology, Public Administration, Special Telugu, Special English, Maths, Stat., Computer Applications combinations)
B.Com. (General, Computer Applications)
B.Sc. (M.P.C., B.Z.C., M.S.Cs., M.PCs., M.E.Cs., M.P.E., Information Technology, CD & FT)
B.B.M. B.H.M. Diploma in Food Production
Certificate Courses : HIV/AIDS counseling, Hotel & Hospital House Keeping
Phones:0863- 2293299, 2293356, 2346222, 207, 208; Cell Nos: 98482 85518, 94908 20973, 94908 20974; e-mail: info@anucde.ac.in

RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2013-15


# కళ్యాణి హాస్పిటల్

## శ్రీ తిరుమల మెడికేర్ & డి.ఆర్.సి. ప్రైవేట్ లిమిటెడ్

స్టేడియం రోడ్డు, హనుమకొండ, వరంగల్ - 506 001
ఫోన్ : 0870-2570265, 2577077 (హాస్పిటల్), 2577887 ( ఇల్లు)

డా॥ పి. అంజనీదేవి,MBBS.,
Mg.Dir.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైరు అయిన వారికి వారి, కుటుంబ సభ్యులకు రీ-ఇంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు.

NPDCL, APTRANSCO & BSNL ఉద్యోగులకు Cashsless Treatment ఇవ్వబడును.

Medi-Asst., I-Care, ICICI LOMBARD Insurance, ICICI Prudential Life Insurance TTK Health Card వున్నవారు మా హాస్పిటల్‌లో సేవలు పొందవచ్చును.
మోకాలు కీలు మార్పిడి ఆపరేషన్లు చేయబడను.



## ప్రత్యేక సదుపాయాలు

100 పడకల మెటర్నిటీ మరియు జనరల్ హాస్పిటల్ వివిధ స్పెషాలిటీలతో 24 గంటల వైద్య సదుపాయములు

లాప్రోస్కోపిక్ సర్జరీ అంబులెన్స్, ఫార్మసీ, కాజువాలిటీ అత్యంత అధునాతన ఆపరేషన్ థియేటర్స్, ఎ.సి. సదుపాయముతో సి- ఆమ్, హార్మోనిక్, స్కాల్‌పెల్, వెంటిలేటర్స్,

NICU విత్ ఇన్‌క్యుబేటర్
రేడియంట్ వార్మర్స్ ఫోటో థెరపి యూనిట్లు
(సింగిల్ & డబుల్ సర్‌పేస్)

పురుషులకు, స్త్రీలకు ఇన్‌ఫెర్టిలిటి క్లినిక్ మరియు కౌన్సిలింగ్
అల్ట్రాసౌండ్ స్కానింగ్, ఎక్సరే 300 ఎం.ఎ

డయాగ్నోస్టిక్ లేబరేటరీ - అన్ని రకముల బయోకెమికల్ & పాథలాజికల్ టెస్ట్‌లు

క్రయో - కాటరీ ఎక్విప్‌మెంట్

విశాలమైన జనరల్ వార్డులు

ఇండిపెండెంట్ సింగిల్ మరియు డీలక్స్ రూములు

# KALYANI HOSPITAL

Mahith X-Ray. Sai Nimish Sono Scan Virinch Laproscopy Centre

Stadium Road, Hanamkonda, Warangal - 506 001, ph:0870-2570265, 2577077 (Hospital)2577887 (Rasi)
www.kalyanihospital.in, email:info@kalyanihospital.in


To,

**Book-Post**
PRINTED MATTER

If not delivered please return to:

**Lok Satta Times**
8-2-674B/2/9, Plot No. 93
Happy valley, Road No. 13A
Banjara Hills, Hyderabad - 500 034

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad